



# సూర్య ఉత్తరాంధ్ర


నేటి దినపత్రిక

www.suryaa.com

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

గురువారం 4-9-2025 పేజీలు : 22








## ఇదేం సంస్కృతి..!




- ●వినాయక పందిళ్ళ నిర్వాహకుల అరాచకం..!
- ●భక్తులపై దాడి..
- ● పందిళ్ల వద్ద రౌడీయిజం
- ● భక్తులపై భౌతిక దాడులు
- ●నిర్వాహకులు పై చర్యలు శూన్యం
- ●పోలీసుల తీరుపై అసహనం
- ●సీపీ పనితీరు పై ప్రజలు అసంతృప్తి

2వ పేజీలో




## రికార్డ్ ట్యాంపరింగ్ పై భీమిలీ ఆర్డీవో మౌనం..!

- ➪కొత్తవలస భూముల్లో రికార్డులు తారుమారు
- ➪దళితల భూములు పై అధికారుల అవినీతి
- ➪కొత్తవలస భూముల్లో తీగ లాగితే కదిలినడొంక
- ➪ వలసవచ్చిన ఎంపీ రెడ్డి, బ్యూరోక్రాట్ రెడ్డి కలిసి చక్కబెట్టేశారు
- ➪గత పాలకుల తప్పులను మోస్తున్న నేటి పాలకులు
- ➪గ్రామంలో కోటీశ్వరుడి కూడా ఆక్రమణదారుని కోటాలో పరిహారం !



2వ పేజీలో

# రికార్డ్ ట్యాంపరింగ్ పై భీమిలీ ఆర్డీవో మౌనం..!

**విశాఖ సిటీ, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్:** నీకెంత నాకెంత అని నాడు నేడు నాయకులు,అధికారులు... నీరు మీరూ...పాలకులు,అధికారులు అవినీతి సొమ్ము చేసుకున్నట్లు ఉన్నారు.భీమునిపట్నం మండలం కొత్తవలస గ్రామంలో గత పాపాలను నేడు నాయకులు బైటకు రాకుండా అదిమిపట్టి ఉంచుతున్నారనే అరోపణలు వినిపిస్తున్నాయి. భీమునిపట్నం మండలం కొత్తవలస గ్రామంలో 2020 సంవత్సరంలో అప్పటి వైకాపా ప్రభుత్వం రైతుల నోట్లో మట్టికొట్టి లాండ్ పూలింగ్ తీసుకువచ్చింది. ఈ పూలింగ్ లో అప్పటిలో తన కనుసైగలతో ఉత్తరాంధ్ర ను సాంచిన రెడ్డి అదే సామజిక వర్గానికి చెందిన అయ్యే ఎస్ కలిసి పథకం ప్రకారం కోట్లు కొల్లగొట్టారు. ఇక్కడ జరిగిన అక్రమాలపై నేటి పాలకులకు, జిల్లా కలెక్టర్ కు పిర్యాదులు అందినా విచారణకు సాహచించడం లేదు. నాటి అవినీతితో నేటి నాయకులు,అదికార్లు జతకలిసినట్లు ప్రజలు అనుమానిస్తున్నారు. ప్రభుత్వానికి చెందవలసిన కోట్ల రూపాయలు భూమిని సొమ్ము చేసుకున్నారు. ఈతకాయ చూపించి తాటికాయ తీసుకున్నట్లు అమాయక రైతులు నుండి భూములు తీసుకున్నారు. కొంతమంది రైతులు వద్ద ఒరిజినల్ పట్టాలు లేవనే నెపంతో పరిహారం చెల్లించడానికి హద్దులు పెట్టారు. పట్టాలు జెరాక్షు కాపీలు ఉన్నాయని చూపించినా తమ వద్ద ఉన్న రికార్డు తో సరిపోల లేదని రైతులను బుకాయించారు. ఒక దశలో ఆర్డీవో అయితే కేసులు పెడతామని తాకిదు ఇచ్చారని రైతులు వాపోయారు. తిమింగళాలకు లబ్ధి చేకూర్చడానికి అధికారులు నియమ నిబంధనలు తుంగలోకి తొక్కారు. నాటి అధికారులు రైతుల పరిహార చెల్లింపుల్లో కన్నం వేశారు. నఖిలి రైతుల వద్ద రికార్డే అడగలేదు. కనీసం భూమి ఎక్కడుందో చూపించమని కూడా అడగకపోవడం విచిత్రం. 6గురు ఎస్సీ రైతులు పేరున ఉన్న పట్టా నెంబర్లతోనే మరో 6గురు నఖిల్లో ఒక్కొక్కరికి ఎకరాకు 900చ.గ.ల నష్ట పరిహారం చొప్పున ఐదేశి ఎకరాలకు పరిహారం చెల్లించారు. నిజమైన రైతులకు నేటికి 5సంవత్సరాలు గడుస్తున్నా పరిహారం చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారు.ఈ గ్రామంలో సేకరించిన భూముల్లో అక్కడ పేద రైతులు దశాబ్దాల తరబడి కాయ కష్టం చేసి బంజరు భూములను అభివృద్ధి పరిచారు. తల్లి పిల్లాద్రి కలిసి రెక్కలు ముక్కలయ్యేలాగా జీడి మొక్కలను నాటారు. ఆ మొక్కలను ప్రతీ రోజూ కంటికి రెప్పలా కాపాడి ఫలసాయ తోటలతో భూములను తీర్చి దిద్దారు. ప్రతీ సంవత్సరం ఫలసాయం అమ్ముకుని జీవనం సాగించిన వారికి ఐదు ఏళ్లుగా జీవనోపాధి కోల్పోయారు. పైగా పరిహారం కోసం కాళ్లు అరిగేలా జిల్లా కలెక్టర్, తహసీల్దార్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. ఆ గ్రామంలో అడుగు నేల లేనివాడు పరిహారంతో ఎగిరిపోయాడు. రికార్డ్స్ లో తమ పేర్లు లేవని ఏండ్ల తరబడి రెట్కతులను తిప్పుతూ పరిహారం పరిహాసంగా ఉంది. ఠాగూర్ సినిమాలో శవం కి వైద్యం చేసినట్లే తహసీల్దార్ కార్యాలయంలో కూడా టెంపార్డ్ రికార్డుతోనే కార్యకలాపాలు కొనసాగుతున్నాయని అమాయక రైతులకేమి తెలుసు. తమ పట్టాల రికార్డ్ మాయమయ్యి వాటి స్థానంలో టాంపార్డ్ రికార్డ్ వచ్చింది. పట్టాదారులైన తమకు పూర్తి పరిహారం ఇవ్వాలని కోరుతూ స్పందన-1 విశాఖపట్నం20205093329 తేది.09-05-2022న, స్పందన-2 ,3,4,5 ఇలా పిర్యాదులు ఇస్తూనే ఉన్నారు. అయినా న్యాయం జరగలేదని న్యాయం కోసం హైకోర్టులో 5108/2024 రిట్పిటిషన్ దాఖలు చేసి న్యాయంచేయాలని ఆదేశాలు తెచ్చుకున్నారు. అయినా ఫలితం లేదు. స్థానికేతరులకు,పట్టాలు లేనివారికి, తనకు భూమి యెక్కడ ఉందో తెలియని వ్యక్తులకు చెల్లించిన పరిహారం యే జేబులోకి వెళ్లిందో విజిలెన్స్, ఎసిబి విచారణ జరిపించి సంబధిత అధికారులు నాయకులపై చర్యలు తీసుకొని మెక్కినదాన్ని కక్కించాలని ప్రజలు కొరుతున్నారు.

## 5న విశాఖ లో ముఖ్యమంత్రి పర్యటన

**●నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్స్ లో హాజరుకానున్న సీఎం**

**●ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్,పోలీసు కమిషనర్**



**విశాఖపట్నం,సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్** :విశాఖలో ఈ నెల 5న నిర్వహిస్తున్ననేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ లు పరిశీలించారు.ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా జిల్లా యంత్రాంగం మొత్తం పనిచేస్తుంది. ట్రై లీగల్, ఏసీఐఏఎం, ఎన్.ఎల్.ఐ.యు. భోపాల్ సంయుక్త ఆధ్వర్యంలో రాడిషన్ బ్లూ రిసార్ట్ లో ఈ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా జరగనుంది. ముఖ్యమంత్రి ఆ రోజు శుక్రవారం ఉదయం తాడేపల్లి నుంచి నేరుగా రుషికొండ హెలీప్యాడ్ వద్దకు చేరుకోనున్నందున ఆ మేరకు బుధవారం సాయంత్రం రుషికొండ హెలీప్యాడ్ ను సందర్శించి అక్కడ పరిస్థితిని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ఇరువురూ సమీక్షించారు. అనంతరం రాడిషన్ బ్లూ రిసార్ట్ కు చేరుకొని అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. సీఎంతో పాటు సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ సూర్యకాంత్, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఇతర న్యాయకోవిదులు కాన్ఫరెన్స్ లో భాగస్వామ్యం కానున్న నేపథ్యంలో భద్రతాపరమైన ఏర్పాట్లపై సమీక్షించారు. సంబంధిత అధికారులకు, నిర్వాహకులకు తగిన విధంగా సూచనలు చేశారు. అయితే ముఖ్యమంత్రి పర్యటన అధికారికంగా ఖరారు కావాల్సి ఉంది.పర్యటనలో డీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి, పోలీసు అధికారులు లతామాధురి, శ్రీనివాసరావు, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, ఏసీపీ నర్శింహమూర్తి,పీఆర్ డీడీ కె. సదారావు, స్థానిక తహశీల్దార్ పాల్ కిరణ్, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.



## నేడు స్థాయి సంఘ సమావేశం

మేజర్ న్యూస్, సిటీ బ్యూరో: జీవీఎంసీ స్థాయి సంఘ సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు జరగనుంది. స్థాయి సంఘం చైర్మన్, మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన స్థాయి సంఘం సమావేశ మందిరంలో నిర్వహించనున్నారు. ఇందులో చర్చించి ఆమోదించడానికి 198 అంశాలతో అజెండాను సిద్ధం చేశారు. వీటిలో 2024లో చేపట్టిన పలు పనులకు బిల్లుల మంజూరు, పలు రకాల వాహనాలకు డ్రైవర్ల కొనసాగింపు, వాటర్ వర్క్సుకు సంబంధించి పనులు ఉన్నాయి. అలాగే జీవీఎంసీకి చెందిన పలు షాపింగ్ కాంప్లెక్స్‌లలో ఖాళీగా ఉన్న షాపులకు వేలం నిర్వహించేందుకు అజెండాలో చేర్చారు.

## ఇదేం సంస్కృతి..!

**●వినాయక పందిళ్ళ నిర్వాహకుల అరాచకం..! ●భక్తులపై దాడి..**

**● పందిళ్ల వద్ద రౌడీయిజం ● భక్తులపై భౌతిక దాడులు ● ఇష్టానుసారం అనుమతులతోనే ఈ పర్యావసనం ● నిర్వాహకులు పై చర్యలు శూన్యం**

**● పోలీసుల తీరుపై అసహనం ●సీపీ పనితీరు పై ప్రజలు అసంతృప్తి**

**●ఇంత జరుగుతున్న పట్టించుకునే దాఖలాలు లేవు**

**మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో**

విశాఖలో విచిత్రమైన సంస్కృతి నెలకుంది.దేముడు పేరుతో దోపిడీ,దందాలు ఇప్పుడు నిలయమైంది.ఉమ్మిడి విశాఖ లో వినాయక చవితి పందిళ్ళ నిర్వాహకుల అరాచకాలు ఎక్కువైపోతున్నాయి. దర్శనాలకు అలాగే ప్రసాదాలకు ప్రత్యేక నగదు కౌంటర్లు ఏర్పాటు చేయడంతో వివాదాలకు తెర లేపుతున్నారు.ఇటీవల విశాఖ బీచ్ లో అయోధ్య రామ మందిరం నమూనా ఆలయ నిర్వహకుల వ్యవహార శైలి ఎంత రాద్ధాంతం అయిందో అందరికీ తెలిసిందే.సీతారాముల కళ్యాణం పేరిట భక్తుల నుంచి పెద్ద ఎత్తున డబ్బులు గుంజేందుకు ఆ నిర్వాహకులు చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. పోలీసుల కేసులు నేపథ్యం అలాగే భక్తుల ఫిర్యాదులు వలన చివరకు పోలీసుల రంగ ప్రవేశం చేసి నమూనా ఆలయాన్ని మూసి వేయించారు.నమూనా ఆలయం పేరుతో దందా కొనసాగడంపై సర్వత్ర విమర్శలు వచ్చి పడ్డాయి.ఇప్పుడు వినాయక చవితి పండగ రావడంతో నగరముల ఆయా ప్రాంతాలలో కమర్షియల్ గా ఏర్పాటు చేసిన వినాయక పందిళ్లపై ఆరోపణలు వస్తున్నాయి.దైవ దర్శనానికి టిక్కెట్లు పెట్టకుండా ప్రసాదాలను ఉచితంగా పెంచాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ కూడా కొందరు నిర్వాహకులు అయితే అవేమీ పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.నిర్వాహకలు తీర్పు ప్రతి చోట భక్తులు తమ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గాజువాక లంక గ్రౌండ్ వస్త్ర వినాయకుడు మండపంలో అయితే నిర్వాహకులు దోపిడీకి అంతే లేకుండా పోతుంది.ఇక్కడ ప్రతి దానికి టికెట్లు పెట్టి ప్రజల నుంచి దూకుడు చేస్తున్నారు.ఎవరైనా గట్టిగా నిలదీసి అడిగితే వారితో వాగ్వాదానికి దిగుతున్నారు.ఘర్షణ పడుతున్నారు.భౌతిక దాడులు కూడా చేస్తున్నారు.బుధవారం ఈ టిక్కెట్ల విషయమై కొందరు భక్తులు గట్టిగా నిలదీసి అడిగేసరికి అక్కడ నిర్వాహకులు భక్తులపై దాడి చేశారు.అందులో ఒక మహిళా వాలంటీర్ ఒక భక్తుడు చేయని కరిచింది. ఇదేంటి అనే నిలదీసిన అతని భార్యను కూడా కాలితో తన్ని అవమానించారు.ఇదంతా గమనిస్తున్న కొందరు భక్తులు నిర్వాహకుల తీరును ఎండగడుతూ వాగ్వాదానికి దిగారు.దీంతో నిర్వాహకులు అలాగే అక్కడికి వచ్చిన భక్తులు మధ్య పెద్ద ఘర్షణ వాతావరణం నెలకొంది.ఇక్కడ జరుగుతున్న విషయాన్ని అంతా కొందరు యువకులు వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెట్టడం జరిగింది.వెంటనే స్పందించిన మీడియా ప్రతినిధులు కూడా అక్కడికి వెళ్లి అసలు ఏం జరిగిందనేది తెలుసుకోవడం ప్రారంభించారు.అటు భక్తులు ఇటు నిర్వాహకులు ఒక్కొక్కరు తమ వెర్షన్లు చెప్పడం ప్రారంభించారు. అయితే నిర్వాహకుల దాడిలో గాయపడ్డ భార్యాభర్తల మాత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు.వెంటనే పోలీసులు స్పందించి అక్కడికి చేరుకోవడం జరిగింది.అసలు అక్కడ ఏమి జరిగింది అనే దానిపై పోలీసులు విచారణ ప్రారంభించారు.టికెట్ కౌంటర్లు పెట్టి భక్తులను దోచుకోవడానికి నిర్వాహకులు చేస్తున్న అరాచకాలపై చాలామంది భక్తులు అక్కడకు వచ్చిన పోలీసులకు ఫిర్యాదు చేశారు.అప్పటికి అక్కడ జరిగిన ఘర్షణ సంబంధించి వీడియోలను పోలీసులకు చూపించారు.ఈ ఘటనపై పోలీసులు చాలా సీరియస్ అయ్యారు.నిర్వహకుల తీరు మారకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇదిలా ఉండగా విశాఖ ఆర్కే బీచ్ సిల్వర్ కోటింగ్ వినాయకుడి పేరుతో నిర్వహకులు భారీ దోపిడీకి పాల్పడుతున్నారు.ఇక్కడ దర్శనాలకు అలాగే వాహనాల పార్కింగ్ ఫీజు వసూలు చేస్తూ అడ్డగోలు దోపిడీ చేస్తున్నారు.ప్రజల భక్తిని అడ్డం పెట్టుకొని దందాకు తెగబడుతున్నారు.ఇలా ఎవరికి పడితే వారికి పోలీసులు అనుమతులు ఇవ్వడం వల్ల ఈ పరిస్థితులు వచ్చాయని పలువురు భక్తులు వాపోతున్నారు. మామూళ్లకు అలవాటు పడిన అధికారులు ఇలాంటి దందాలను ప్రోత్సహించడం సరికాదంటున్నారు.సిపి ఈ విషయంపై దృష్టి సారించి సరైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ప్రతి పాడిరైతు వారీగా విజన్ ప్లాన్ తయారు చేయాలి



**పాతపట్నం, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** ప్రతి పాడిరైతు వారీగా విజన్ ప్లాన్ తయారు చేయాలని టెక్కలి డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ సిహెచ్ నరసింహులు కోరారు. పాతపట్నం మరియు మెలియాపుట్టి మండలాల పశువైద్యాధికారులు మరియు సిబ్బందితో, సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సమీక్షలో ఆయన మాట్లాడుతూ మండల వారీగా మరియు రైతు సేవా కేంద్రం వారీగా మాత్రమే కాకుండా ప్రతి పాడి రైతు వారిగా విజన్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. బహువార్షిక పశుగ్రాసాలు సాగు ఉపాధి హామీ పథకం ద్వారా అనుసంధానం చేసి వీలైనన్ని ఎక్కువ మంది పాడి రైతులతో పశుగ్రాసం సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తైలేరియా వ్యాక్సినేషన్ పూర్తి చేయాలన్నారు .బ్లాంకెట్ సర్వే కూడా తొందరగా పూర్తి చేయాలని కోరారు. మినీ గోకులం అప్లికేషన్స్ ఎక్కువమంది పాడి రైతుల నుండి తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో నీటి తొట్టి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సెక్స్ సార్టెడ్ సేమన్ పట్ల అవగాహన పెంచి మేలు జాతి ఆడదూడలు పుట్టే విధంగా ప్రణాళికలు వేసుకోవాలన్నారు. పశుకిసాన్ క్రెడిట్ కార్డ్స్ అప్లికేషన్స్ కూడా పాడి రైతుల నుండి సేకరించాలని కోరారు. ప్రతి ఒక్క సిబ్బంది కూడా నిర్ణీత సమయాల్లో హాజరు వేయాలన్నారు .ప్రతి మండలంలో 15 రోజులకు ఒక ఆరోగ్య శిబిరం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు .లార్జ్ శాంపిల్ సర్వే నిర్దేశించిన గ్రామాల్లో పూర్తి చేయాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో బడ్డు మర్రిలో పశు వైద్య సేవలు అందించి సారవకోట మండలంకు మ్మరగుంటకు బదిలీపై వెళ్లిన లు కలాపు మోహన్రావు ను ఘనంగా సత్కరించారు.ఈ సమీక్షలో సహాయ సంచాలకులు మంచు కరుణాకర్ రావు తో పాటు పశువైద్యాధికారులు డాక్టర్ బి శ్రీవాణి( సి ది )డాక్టర్ పి అనిల్ (కోరసవాడ )డాక్టర్ కే మౌనిక (పెదలోగిడి )మరియు పాతపట్నం ,మెలియాపుట్టి మండలాల వివిధ హోదాల్లో ఉన్న పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## సామాజిక బాధ్యతగా పరిశుభ్రత పాటించాలి

**కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**టెక్కలి, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఇంటి పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు.టెక్కలి పట్టణంలో భైరవీధిలో పారిశుద్ధ్య నిర్వహణను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇళ్ళ ముందు మురుగు కాలువల్లో చెత్తాచెదారం పడి మురుగు నీరు వెళ్లకుండా ఉండడాన్ని గమనించారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు చెత్త సేకరణకు ఇంటింటికి వస్తున్నది, లేనిది ప్రజలను అడిగి ఆరా తీశారు. వీధి కూడలి వరకు వచ్చి పారిశుద్ధ్య కార్మికులు వెళ్లిపోతున్నారని, వచ్చే సమయం తెలియక చెత్త అందజేయలేకపోతున్నామని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.పారిశుద్ధ్య కార్మికులు ప్రజలకు తెలిసే విధంగా వీధి చివరి వరకు వెళ్ళి చెత్త సేకరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస రావు ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి కాలువల్లో చెత్తా పేరుకుపోవడం వలన నిలిచిన మురుగు నీటిలో లార్వా వృద్ధి చెంది దోమల కారణంగా విష జ్వరాలు, అనారోగ్యాల బారిన పడతారని ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతను పాటించకపోతే కలిగే అనర్థాలను కలెక్టర్ వివరించారు.అందరూ సామాజిక బాధ్యతతో పారిశుద్ధ్య కార్మికులకు చెత్తను అందించేలా చైతన్యం కలిగిఉండాలని కోరారు. వారం రోజుల్లో మళ్ళీ వీధిలో పర్యటిస్తానని వీధిలో పారిశుద్ధ్యం మెరుగుపడేలా స్పష్టంగా కనిపించాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఐదు అంతస్తుల భవన అనుమతులు ఉన్నవి,లేనిది పరిశీలించి చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. పట్టణంలోని ఆయా ప్రాంతాలను అప్పగించిన పారిశుధ్య కార్మికులు పారిశుద్ధ్య పనులు నిర్వహించేలా పర్యవేక్షించాలని పిఓపిఆర్డి ని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైనీ సహాయ కలెక్టర్ దొనక పృథ్వీ రాజ్, జిల్లా పంచాయతీ అధికారి భారతీ సౌజన్య, ఆర్డీవో ఎం.కృష్ణ మూర్తి, డీఎల్ డీ ఓ అలివేలు, ఈ ఓ పి ఆర్ డి గోపి బాల, డి ఎల్ పి వో ఐ .వి. రమణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస రావు, పారిశుధ్య కార్మికులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఆలయాలు హిందూ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలు

**: ఎమ్మెల్యే శంకర్**

**– నూతన పాలక మండలి సభ్యులతో ఘనంగా ప్రమాణస్వీకారం**



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** హిందూ దేవాలయాలు సనాతన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఉమా రుద్ర కోటేశ్వర స్వామి ఆలయంలో నూతనంగా ఏర్పాటైన పాలకమండలి సభ్యులతో మరియు దుర్గామాత ఆలయంలో పాలకమండలి సభ్యులతో ఆయన ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ముందుగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేవాలయాల పురాతన నిర్మాణాలను, సంస్కృతి ప్రాధాన్యతను కాపాడుకోవాలని భవిష్యత్ తరాలకు వీటికి అందించాలని సూచించారు. దేవాలయాల పరిరక్షణతో పాటు వాటి భూములను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. శతాబ్దాల చరిత్ర, ఆధ్యాత్మికతకు సాక్ష్యంగా నిలిచే పురాతన దేవాలయాలను సంరక్షించుకునే బాధ్యతను పాలకమండలి సభ్యులు తీసుకోవాలన్నారు. మన సంస్కృతిక వారసత్వానికి ఆనవాలుగా నిలిచే ఆలయాలను రక్షించుకునే బాధ్యత మనందరిని చెప్పారు. ఆలయ చైర్మన్ గా పాండ్రంకి దేవేంద్ర నాయుడు తో పాటు పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మునగవలస సుకన్య, ప్రధానార్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తి శర్మ, దుర్గామాత ఆలయ అర్చకులు,టిడిపి సీనియర్ నాయకులు పాండ్రంకి శంకర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నగర్‌లో నిలిచిన మురుగునీరు తొలగింపు..

**– సూర్య కథనానికి స్పందన..**




**నరసన్నపేట, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని లక్ష్మీ నగర్ ప్రాంతంలో వర్షపు నీరు మురుగనీరు నిలిచి తీవ్ర ఇబ్బందులు పడుతున్న వీధివాసుల ఇబ్బందులను ప్రజల కష్టాలను సూర్య దినపత్రికలో ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే. ఈ కథనానికి స్పందించిన నరసన్నపేట మేజర్ పంచాయతీ ఈవో ద్రాక్షాయిని, గ్రామపంచాయతీ సిబ్బందితో లక్ష్మీ నగర్ ప్రాంతంలో నిలిచిపోయిన మురుగునీరు వర్షపు నీరును తొలగించి పారిశుద్ధ పనులు నిర్వహింప చేశారు. వీధిలో బ్లీచింగ్ పౌడర్ జల్లి క్లోరినేషన్ చేశారు. తమ సమస్యపై ఎప్పటికైనా అధికారులు స్పందించినందుకు వీధివాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఫిర్యాదుకు స్పందించారు - యూరియా అందించారు..

**జలుమూరు, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** శ్రీముఖలింగంలో ఎరువులు అందుబాటులో లేవని చుట్టుపక్కల గ్రామాల రైతులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ఖరీఫ్ సీజన్లో ఎరువులు సకాలంలో దొరకకపోవడంతో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ కి ఫిర్యాదు శ్రీముఖలింగం రైతులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుకు స్పందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ 300 ఎకరాలకు సంబంధించి 261 బస్తాలు యూరియా ఇండెంట్ తక్షణమే పెట్టమని వ్యవసాయ శాఖ జేడీని ఆదేశించారని ఆ మేరకు బుధవారం శ్రీముఖి లింగం రైతు భరోసా కేంద్రానికి ప్రత్యేకంగా యూరియా దిగుమతి అయ్యిందని శ్రీముఖలింగం గ్రామస్తులు నాయుడు రాజశేఖర్, రైతు సంఘం సభ్యులు మొజ్జాడ రాము ,పైడి రమణ, కర్ణ వీరుడు,



సింహాచలం తెలియజేశారు. తమ ఫిర్యాదు పై స్పందించి యూరియాను అందజేసినందుకు జిల్లా జాయింట్ కలెక్టర్కు కృతజ్ఞతలు తెలియజేశారు.




## జిల్లా కలెక్టర్‌ను కలిసిన సమాచార శాఖ ఏడి పి.గోవిందరాజులు

**విజయనగరం, సెప్టెంబర్ 03 , మేజర్ న్యూస్ :** జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులుగా నియమితులైన పి.గోవిందరాజులు జిల్లా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.



## బాడంగి తహసీల్దార్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వరప్రసాద్



**బాడంగి, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్ :** బాడంగి మండల నూతన తహసీల్దార్ (ఎఫ్ఏసి)గా కె.వరప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ కార్యాలయం నుండి సోమవారం బదిలీ ఉత్తర్వులు వెలువడగా, ఆయన బాడంగి మండలంలో హాజరై విధుల్లో చేరారు. వరప్రసాద్ గతంలో దత్తిరాజేరు మండలంలో హెచ్‌డిటిగా పనిచేశారు. పరిపాలనలో విశేష అనుభవం కలిగిన ఆయన, ప్రజల సమస్యలను సమయానుసారం పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఇకముందు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండి, ప్రతి ఒక్కరి అభ్యర్థనలను సహనంతో విని పరిష్కరించడానికి కట్టుబడి ఉంటానని వరప్రసాద్ అన్నారు.ఈరోజు బాడంగి లో ఆయన తహసీల్దార్‌గా విధుల్లో చేరిన సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## సూర్య న్యూస్‌కి స్పందన





**లక్కవరపు కోట సెప్టెంబర్ 03 (మేజర్ న్యూస్) :** మండలంలోని ఎల్.కోట మేజర్ పంచాయతీ బీసీ కాలనీలో లైట్స్ వెలగడంలేదని అలాగే చెరకు కాటా వద్ద జనావాశాల మధ్య చేత్త డంప్ చేయడం పై కొన్ని రోజల క్రితం సూర్య న్యూస్‌లో వచ్చిన వార్తకు స్పందించి కార్యదర్శి జానకి స్వరూవ మంగళవారం సాయంత్రం నాటికీ ఎక్కడెక్కడ లైట్స్ వెలగడం లేదో చెక్ చేసి అక్కడ లైట్స్ వేయించడం తో పాటు చెరకు కాటా వద్ద వున్నా చెత్తను సిబ్బంది ద్వారా తొలగించడం జరిగింది దీనితో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు వర్షకాలం కనుక ఎక్కువ పాములు ఇతర జీవులు రోడ్ల పైకి వచ్చి తిరిగే ప్రమాదం ఉండడం వలన అన్ని చోట్ల లైట్స్ వెలగక పోవడం వలన చీకటి వలన బయట ఏదైనా పని మీద రాత్రి వేల రోడ్ల పై తిరగాలి అంటే భయం గా ఉండేది అని అలాగే చెత్త రోడ్డు కి దగ్గర డంప్ చేయడం వలన స్కూల్ పిల్లలు అటుగా వెళ్లే కాలనీ వాసులు దుర్వాసన కారణంగా ఇబ్బంది పడే వారం అని ఇప్పుడు సమస్య పరిస్కారం అయ్యిందని ఈ సందర్బంగా కాలనీ వాసులు పంచాయతీ కార్యదర్శికి సూర్య న్యూస్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టణంలో అన్నసమారాదన



**చీపురుపల్లి సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ :** వినాయక నవ రాత్రుల సందర్భంగా పట్టణంలో జి.అగ్రహారం, కస్పావీధి ఆంజనేయపురం తదితర వీధుల్లో బుధవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక లావేరు రోడ్‌లో కనక మహా లక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభించగా, కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రామచంద్రుడు రౌతు కాము నాయుడు, గద్దె అనురాగ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక రామాంజనేయ కాలనీ, శివరాం రోడ్ తదితర ప్రాంతాల్లో కూడా భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజుని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, సెప్టెంబర్ 03, మేజర్ న్యూస్ :** గోవా రాష్ట్ర గౌరవ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొట్టమొదట సారి విజయనగరం వచ్చిన శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు గారుని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) మంగళవారం సాయంత్రం వారి బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన స్వయంగా తీసిన ఫోటోలతో తయారుచేసిన పోస్టరు ప్రింటుని బహుకరించారు.

## గొలుసు దుకాణాలపై ఎక్సైజ్ శాఖ దాడులు

### - పశుపంలో అనధికారిక మద్యం పట్టివేత



**పూసపాటిరేగ, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్ :** భోగాపురం ఎక్సైజ్ శాఖ పరిధిలో అనధికారిక మద్యం దుకాణాలపై ఆ శాఖ సిఐ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తూనే ఉన్నారు. దాడుల్లో భాగంగా పూసపాటిరేగ మండలంలోని పుష్పం గ్రామంలో అనధికారిక మద్యం దుకాణాన్ని నిర్వహిస్తున్న ఓ మహిళ వద్ద నుంచి ఎనిమిది మద్యం సీసాలను 150 పరిమాణం గల మద్యాన్ని పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. అనధికారిక మద్యాన్ని నిర్వహిస్తున్న మహిళను అరెస్టు చేసి కోర్టు రిమాండ్ కు తరలిస్తున్నట్లు సీఐ రవికుమార్ పేర్కొన్నారు. ఎవరైనా గ్రామాల్లో అనధికారిక గొలుసు దుకాణాలను నిర్వహించిన, బహిరంగ ప్రదేశాలలో మద్యాన్ని సేవించిన అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనధికారిక మద్యం దుకాణాలను నిర్వహిస్తున్నట్లు ఎవరైనా రహస్యంగా ఎక్సైజ్ శాఖకు సమాచారం అందిస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఈ సందర్భంగా సిఐ రవికుమార్ తెలిపారు.

## మంచి నీటి ప్రదాత నేరళ్ల నారాయణరావు

### - పది లక్షల సొంత నిధులతో రెండు ఆర్వో ప్లాంటులు నిర్మాణం - మహాకవి గురజాడ వాక్కులే ఆయనకు స్ఫూర్తి



**మెరకముడిదాం సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ :** ఆయనో అభినవ దానకర్ణుడు. కష్టపడి సంపాదించడం ఆయన వృత్తి అయితే దానిలో కొంతైనా ప్రజా అవసరాలకు వెచ్చించి, దాన ధర్మాలు చేయడం ఆయన ప్రవృత్తి. కాలికింద ధూళిని కూడా వెనుక వచ్చిన వారు తీసేస్తారని వెనక్కు తిరిగి, తిరిగి చూసే మనుషులు ఉన్న ఈ రోజుల్లో ఏకంగా పది లక్షలు వెచ్చించి ఉచితంగా ప్రజారోగ్యానికి సంబంధించిన అవసరాలు తీర్చేందుకు సుద్ధమైన మంచినీటి జలాలను ఉచితంగా అందించి "శ్రీమంతుడు"లా ముందున్నాడు. ఆయనే "నేరళ్ళ నారాయణరావు". పదుగురికి సాయపడేందుకు పదవులే ఉండనక్కరలేదని, నలుగురికి చేయూత ఇచ్చేందుకు నాయకుడే కానక్కరలేదని బలంగా నమ్మే వ్యక్తి నేరళ్ళ. నారాయణరావు "సొంతలాభం కొంత మానుకు పొరుగువారికి తోడుపడవోయ్" మహాకవి గురజాడ వాక్కులే ఆయనకు నిత్య స్ఫూర్తి. అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అని నిత్యం తలపోసే మహోన్నత మనస్తత్వం. ఎదిగేకొద్దీ ఒదిగి ఉండాలన్న పెద్దల మాటను మనసా, వాచా, కర్మణా పాటించే వినయశీలి. గ్రామసేవే ప్రజా సేవ అని ఆచరణలో చూపే మహామనీషి. ఇప్పటికే ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేసిన నారాయణరావు, తాజాగా మరో ఉదాత్తమైన ప్రజోపయోగ సేవాకార్యక్రమం ద్వారా అందరి హృదయాల్లో "ఆత్మీయుడు"గా మారి చిరకాలం చెరగని ముద్రను వేసుకున్నారు. కొన్నేళ్ల క్రితం గాదెల మర్రివలస సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంలో స్వగ్రామం గాదెల మర్రివలసలో పూర్తిగా సొంత నిధులతో రామమందిరం నిర్మించి జేజేలు అందుకున్న నేరళ్ల నారాయణరావు... తాజాగా అదే గ్రామంలో తాను "మేనేజింగ్ డైరెక్టర్ గా ఉన్న విజయలక్ష్మి ప్రాజెక్ట్ " ద్వారా ఐదు లక్షల రూపాయల సొంత నిధులతో ఏర్పాటు చేసిన విజయలక్ష్మి ఆర్ ఓ వాటర్ ప్లాంటును మంగళవారం స్వహస్తాలతో ప్రారంభించి మరోసారి తనలోని సామాజిక స్ఫూర్తిని చాటుకున్నారు. ఆర్వో ప్లాంట్ ప్రారంభంతో సురక్షిత నీరు అందుతుందని, ఎప్పటికీ రుణపడి ఉంటామని భావోద్వేగంతో గాదెల మర్రివలస గ్రామస్థులు నేరళ్ళ కు కృతజ్ఞతలు తెలిపారు. వాటిని చిరునవ్వుతో స్వీకరించిన నారాయణరావు ఇందులో తన గొప్పతనమేమీ లేదని అని వినమ్రంగా స్వీకరించారు. కలుషితనీరు కారణంగా అనారోగ్య సమస్యలకు గురికాకూడదనేది తన సంకల్పమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అట్టాడ దేవదాస్, స్థానిక టీడీపీ నాయకులు చల్లా. శ్రీరామ్, ఆర్ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, దాది బాబు, శంకర్రావు, పాపినాయుడు, గొట్టిపల్లి సర్పంచ్ సుంకరి రమేష్, గొట్టిపల్లి టీడీపీ నాయకులు దామందల .సత్యనారాయణ, పంచాయతీ పెద్దలు, మహిళలు,




గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణరావును గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఇలా ఉండగా, మండలంలోని మరో పంచాయతీ గొట్టిపల్లి గ్రామంలో కూడా నారాయణరావు సుమారు ఐదు లక్షల రూపాయల సొంత నిధులతో వారం రోజుల్లో ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయనున్నారు. దీని పనులు దాదాపుగా పూర్తి కావచ్చాయి. త్వరలోనే ఈ ప్లాంటును కూడా ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీంతో, ఆ గ్రామస్థుల ఆనందానికి అవధుల్లేకుండా ఉంది. నేరెళ్ళ నారాయణరావుకు గొట్టిపల్లి సర్పంచ్ సుంకరి. రమేష్, గ్రామ ప్రజలు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు మంచిని పంచి పెడుతున్న నేరేళ్ల నారాయణ రావును అభినందించకుండా ఉండగలమా!




# దేముడు పేరుతో భక్తులకు శఠగోపం

- దేవుడునే టార్గెట్ చేస్తు నిర్వాహకుల వ్యాపారం
- అనకాపల్లి లో సరికొత్త దందా
- ప్రజల జేబులను కొల్లగొట్టేందుకు పెద్ద స్కెచ్
- ఫోటో తీసుకునేందుకు 80 రూపాయలు అర్చనకు 108 రూపాయలు
- వాహనాల పార్కింగ్ ఫీజు అదనం
- మీడియా ముసుగుతో వ్యాపారం
- అవినీతి మత్తులో జిల్లా యంత్రాంగం





(మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో)

సనాతన ధర్మాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కొందరు నిర్విరామంగా వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజలకు అంతా మంచి జరగాలని దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని తపనతో భక్తితో కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారు కొందరైతే ఆ భక్తిని తమకు వ్యాపారం గా మార్చుకునేందుకు కొందరు దేవుడు విగ్రహాన్ని నమ్ముకున్న ఘటన అనకాపల్లి లో చోటుచేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం వినాయక విగ్రహాలకు విద్యుత్ సరఫరా ఉచితంగా ఇస్తామని అంటూ వివిధ రకాల లైసెన్సులు కూడా ఉచితంగానే అందించిన భక్తి ముసుగులో దేవుని విగ్రహం పెట్టి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అంటూ ప్రచారాలు చేస్తూ వినాయక విగ్రహం చూసేందుకు వచ్చే వారి దగ్గర నుండి ఏ రకంగా డబ్బులు గుంజాలనే ఎత్తులకు పై ఎత్తు వేసి ప్రతిదానికి ఒక రేటు మా రూటే సపరేటు అంటూ బహిరంగంగానే వినాయక విగ్రహం సాక్షిగా విగ్రహం చూడడానికి వచ్చిన వాహనదారుల నుండి పార్కింగ్ ఫీజు,లోనికి గేట్లో ప్రవేశం కో రేటు, లోపల ఫోటోలు తీసుకోవాలంటే ఒకరేటు, పూజలు ,హెూమాలు చేయాలంటే ఒక రేటు అంటూ ప్రత్యేక కౌంటర్లనే ఏర్పాటు చేసి దేవుని విగ్రహమే తమ వ్యాపారము అనే రీతిన ఇక్కడ కొందరు వ్యవహరిస్తున్న తీరుపై ప్రజల వ్యతిరేకిస్తున్న , మీడియా ముసుగులో అక్రమాలు చేస్తూ ఉంటే వీటిని అడ్డుకోవలసిన సంబంధిత శాఖల అధికారులు మాత్రం తమకు తెలియదు తాము చూడలేదు తాముకు సంబంధం లేదు అంటూ తప్పించుకునే రీతిలో వ్యవహరించడంపై సర్వత్ర నిరసన లు వ్యక్తమవుతున్నాయి. గ్రేటర్ విశాఖపట్నం పరిధిలోనే ఉన్న గాజువాకలో విగ్రహం వద్ద ఎటువంటి అక్రమ వసూలు చేయవద్దని నగర పోలీస్ కమిషనర్, నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రత్యేకంగా బాహాటంగా మాట్లాడి అక్రమ వశు వుళ్ళు లేకుండా చూస్తామని అంటున్నారు. అదే అనకాపల్లిలో మాత్రం జీవీఎంసీ పరిధిలో ఉన్న అక్రమ వసూలుకు మాత్రం ఇక్కడ వారు మాత్రం మాట్లాడటం లేదు. వినాయక విగ్రహం పేరుతో అక్రమ వ్యాపారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకునేందుకు ఇక్కడ అధికారులకు తీరిక లేదు. ప్రజలు వినాయక విగ్రహం చూసి భక్తితో కానుకల సమర్పించుకోవాలని డిమాండ్ తో ప్రతి దానికి ఒక రేటు అంటూ అక్రమ వసూలు చేయడం నేరమని ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపడతారా లేదా అక్రమ వస్తువుళ్ళు చేసే వరకే సహకరిస్తారా అనే విషయం వేచి చూడాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వంలో కూటమి ప్రభుత్వం హిందూ ధర్మాన్ని రక్షించడానికి వినాయక విగ్రహాలకు అన్ని రకాల అనుమతులు ఉచితంగానే అందిస్తున్న భక్తితోనే కార్యక్రమాలు చేపడుతున్న ఆ భక్తిని నగదుగా మార్చుకునే వారిపై కఠినంగా వ్యవహరించాలని పలువురు భక్తులు ,హిందూ సంఘాల వారు కోరుతున్నారు.

## పాటిపల్లి సోలార్ ప్లాంట్‌కు కేటాయించిన స్థలం పరిశీలిస్తున్న అధికారులు



**మునగపాక, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** మండలంలో పాటి పెల్లి గ్రామ పంచాయితీ పరిధిలో సర్వేనెంబర్ 79 లో సుమారు పది ఎకరాల భూమి ని సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు గ్రామపంచాయతీ తీర్మానం మేరకు ఇంజనీరింగ్ ,రెవెన్యూ, ఏపీ ఈపీడీసీఎల్ అధికారు బృందం బుధవారం స్థల పరిశీలన చేసింది, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు మాట్లాడుతూ ఏర్పాటు చేయబోయే సోలార్ ప్లాంట్స్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తు వ్యవసాయ అవసరాలకు వినియోగించుకొనుటకు ఉపయోగిస్తారని తెలిపారు,దీనికిగాను ప్రత్యేకంగా సోలార్ విద్యుత్ సబ్ స్టేషన్, ఏర్పాటు చేసి, ఉత్పత్తి 4000 యూనిట్లు తయారయ్యే విధంగా మెగా ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారు ఈ కార్యక్రమంలో డి ఈ సురేష్, ఏఈ జగదీష్, వీఆర్వో వెంకటరమణ, కార్యదర్శి రాజా, లైన్మెన్ వెలగా కోటేశ్వరరావు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## జనవాణి కార్యక్రమానికి విశేష స్పందన



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం: ఎలమంచిలి ఎమ్మెల్యే విజయ్ కుమార్ క్యాంప్ ఆఫీసులో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అర్జీలను పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార మార్గం చూపిస్తామని విజయ్ కుమార్ అన్నారు. పెద్దపల్లి పాఠశాలలో ఉన్న విద్యార్థులకు పాఠశాల సముదాయం చాలకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, వారికి అదనపు గదులు నిర్మాణానికి స్థలం కేటాయించి, అవసరమైన నిధులు విడుదల చేయాలని జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీను,ఎమ్మెల్యే అర్జీ అందజేశారు. దీనిపై రెవెన్యూ, విద్యాశాఖ వారితో మాట్లాడి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే పూడిమడక గ్రామంలో వివోఏగా పనిచేస్తున్న కోదండమ్మ డ్వాక్రా మహిళలు నుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తుందని తెలుపుతూ జనవాణి కార్యక్రమంలో పూడిమడక గ్రామస్తులు నూకమ్మ, శ్రీను ఎమ్మెల్యే కు అర్జీని అందించారు.

## ఆక్రమణకు గురైన పంచాయతీ స్థలాలు స్వాధీనం చేసుకోవాలి



**పాయకరావుపేట, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఆక్రమణకు గురైన పంచాయతీ స్థలాలు స్వాధీనం చేసుకోవాలని దళిత నాయకులు ఇంజరుపు సూరిబాబు,తాటిపాక లోవరాజు పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి,ఈవోపీఆర్డి డేవిడ్ కు వినతి పత్రం అందించారు. పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని లేఅవుట్లు లో పంచాయతీకి కేటాయించిన స్థలాలు గుర్తించి,ఆక్రమణకు గురైన స్థలాల్లో ఆక్రమణలు తొలగించి పంచాయతీ స్వాధీనం చేసుకోవాలని, అలాగే ఆక్రమించుకున్న వ్యక్తుల పై తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## క్యాన్సర్ హాస్పిటలో బ్లడ్ డొనేషన్ చేసిన హెల్పింగ్ హ్యాండ్



**పరవాడ, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 85 వ వార్డు హెూమి బాబా క్యాన్సర్ హాస్పిటల్ లో అగనంపూడి ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్ సొసైటీ ఆధ్వర్యంలో ఒక రోగికి ఆపరేషన్ కోసం బి - నెగిటివ్ మూడు యూనిట్లు రక్తాన్ని బ్లడ్ బ్యాంకు అందించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపకులు గెద్దాడ రమేష్ అధ్యక్ష కార్యదర్శులు మండల దివాకర్, ఉదయ్ కుమార్, మణికంఠ మరియ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు విస్తరణలపై జీవీఎంసీ కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన





**విశాఖపట్నం,సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ :** ప్రజా అవసరాల మేరకు నగరంలో రోడ్ల విస్తరణ పనులు చేపట్టవలసి ఉందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన 2వ జోన్ ఎండాడ, 8వ జోన్ పరిధిలోని సుజాతనగర్, లక్ష్మీపురం, వేపగుంట తదితర ప్రాంతాలలో రోడ్డు విస్తరణ పై ప్రతిపాదించిన ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ప్రజా అవసరాల మేరకు నగరంలో పలుచోట్ల రోడ్ల విస్తరణ పనులు చేపట్టవలసి ఉందని తెలిపారు. అందులో భాగంగా 2వ జోన్ ఎండాడలోని పోలమాంబ అమ్మవారి దేవస్థానం నుండి బీచ్ రోడ్డు వరకు ప్రతిపాదించిన 80 అడుగుల రోడ్డు విస్తరణకు చేపట్టవలసిన రోడ్డును పరిశీలించామని కమిషనర్ తెలిపారు. తదుపరి 8వ జోన్ పరిధిలోని సుజాతనగర్ నుండి లక్ష్మీపురం వేపగుంట నుండి పినగాడి రోడ్డు విస్తరణ కొరకు ప్రతిపాదించిన ప్రాంతాలను విస్తరించనున్న రోడ్డు, ఆస్తుల మార్కింగ్ లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వార్డ్ ప్లానింగ్ కార్యదర్శులు రోడ్డు విస్తరణలో నిర్ధారించిన మార్కింగ్ ల పై ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని, విస్తరణ చేపట్టేటప్పుడు మార్కింగ్ ఆస్తులకు సంబంధించిన స్పష్టత ఉండేలా ఫోటోలు, వీడియోలు తీయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర రావు, జోనల్ కమిషనర్లు కనకమహాలక్ష్మి, హేమావతి, సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ రామ్మోహన్ రావు, కార్యనిర్వాహక ఇంజనీరు శాంతి కుమార్, దిలీప్, టిపిఓలు, టిపిఎస్ లు, టౌన్ సర్వేయర్ లు, ప్లానింగ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# 10 వవార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఆరిలోవ, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్ :జీవీఎంసీ,10 వ వార్డు ఇందిరానగర్, రాజీవ్ నగర్, వెటర్నరీ కాలనీ, లో రోడ్లు, డ్రైన్లు, కాలువలు మొదలగు పనులకు జీవీఎంసీ నిధులు సుమారు 74 లక్షల 37వేల రూపాయలు వ్యయంతో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబుతో కలిసి 10 వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు టిడిపి అధ్యక్షులు గాదుఅప్పలనాయుడు, జెనసేన ప్రెసిడెంట్ బండి రాజా రమేష్, క్లస్టర్ ఇంచార్జి మద్దిల రాజేష్, టిడిపి మహిళా సీనియర్ నాయకురాలు గుత్తుల తులసి పార్వతి, కుందూరు కొండమ్మ,, కిల్లం పల్లి రమణి, జీవీఎంసీ ఏఈ వెంకట్రావు, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పందలపాకలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు



ఆనందపురం, సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పందలపాకలో బుధవారం మెగా జనసురక్షా ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ బషీర్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత లోపం కారణంగానే సైబర్ నేరాలు విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బులు మోసగాళ్లకు దారి మళ్లకుండా జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. నిరుపయోగంగా ఉన్న బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వ పథకాల డబ్బులు జమకావని ఆయన హెచ్చరించారు. ప్రతి ఖాతాదారుడు సమయానికి రీ – కేవైసీ పూర్తి చేసుకోవాల్సి ఉందని, ఖాతాల్లో నామినీ నమోదు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఏదైనా డిజిటల్ మోసాలు జరిగితే వెంటనే సైబర్ సెక్యూరిటీ హెల్ప్‌లైన్ 1930 కు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం రీజినల్ మేనేజర్ సింహాచలం మాట్లాడుతూ, ప్రజలందరూ ప్రభుత్వ భీమా పథకాలైన పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, పీఎం సురక్షా బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన లలో సభ్యత్వం పొందాలని సూచించారు. పీఎంజేడీవై ఖాతాలను యాక్టివ్ చేయడం, కేవైసీ పూర్తి చేయడం, నామినీ నమోదు చేయడం వంటి అంశాలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు.డీఆర్డీఏ ప్రతినిధులు మాట్లాడుతూ "మన డబ్బులు – మన లెక్కలు" యాప్ ద్వారా SHG మహిళలు ఆర్థిక కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.కార్యక్రమంలో కెనరా బ్యాంక్ రీజినల్ హెడ్ ఎన్. మధుసూదన్ రెడ్డి, విశాఖ డీఆర్డీఏ పిడి లక్ష్మీపతి, ఏపీజీబీ రీజినల్ హెడ్ చిరంజీవి, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, ఆనందపురం యూనియన్ బ్యాంక్ మేనేజర్ తిరుపతిరావు, చందక సర్పంచ్ బంక శ్రీను, గ్రామ పెద్దలు, మహిళలు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# ఎన్ఎచ్ఆర్సీ దక్షిణాది రాష్ట్రాల మీడియా కార్యదర్శిగా కేశానపల్లి కిరణ్





విశాఖపట్నం,సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ : నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ఎచ్ఆర్సీ) దక్షిణాది రాష్ట్రాల మీడియా కార్యదర్శిగా 99టీవీ ఉత్తరాంధ్ర, రీజినల్ కో–ఆర్డినేటర్ కేశానపల్లి కిరణ్ కుమార్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆ సంఘం ఛైర్మన్ సంపత్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు అజయ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు శంకర్రావు ఆధ్వర్యంలో కిరణ్ ఆ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడు తూ సామాన్యులకు ఏ కష్టం వచ్చినా కౌన్సిల్ మీడియా కార్యదర్శిగా తనవంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. మానవ హక్కుల ఉల్లంఘనల ఫిర్యాదులపై బాధితులకు న్యాయం జరిగేందుకు ఎన్ఎచ్ఆర్సీ ఒక చక్కని వేదిక అని కొనియాడారు. తనకు ఈ బాధ్యతల్ని అప్పగించిన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సంపత్ కుమార్‌కు కిరణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# జోన్ 8లో రూ. 13.89 కోట్ల తో అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన



విశాఖపట్నం సెప్టెంబర్ 3: నగరాభివృద్దే ప్రథమ కర్తవ్యం గా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ నిధులతో 8వ జోన్ పరిధిలోని 93, 94, 97 వార్డుల పరిధిలో సుమారు రూ. 13.89 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, ఆయా వార్డు కార్పొరేటర్లు తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరాభివృద్దే ప్రథమ కర్తవ్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, జీవీఎంసీ పరిధిలోని ప్రతి వార్డును అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పని చేయడం జరుగుతుందన్నారు. 8వ జోన్ 93, 94, 97 వార్డుల పరిధిలోని కృష్ణ నగర్, దుర్గా నగర్ ప్రహ్లాదపురం, వేపగుంట, అప్పలనరసయ్య కాలనీ, ముచ్చుమాంబ కాలనీ, పురుషోత్తపురం, జోగులాంబ బస్టాండ్, చాణక్య నగర్, కిషోర్ లేఔట్ తదితర ప్రాంతాలలో సుమారు రూ. 13.89 కోట్ల వ్యయంతో సిసి రోడ్లు, కాలువలు, కల్వర్టులు, బి.టి రోడ్లు, స్మశాన వాటిక షెడ్లు, ప్లాట్ ఫామ్, రిటైనింగ్ వాల్, ఆర్ సి సి ఎస. డబ్ల్యూ కాలువలు నిర్మాణానికి పెందుర్తి శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేసామన్నారు. అలాగే మిగిలిన వార్డులను అంచలంచెలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని మేయర్ తెలిపారు .అనంతరం పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ పార్టీలకతీతంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, పెందుర్తి నియోజకవర్గం లో ఉన్న ప్రతి వార్డును అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధిస్తుందని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను శత శాతం ప్రభుత్వం నెరవేరుస్తుందని శాసనసభ్యులు తెలిపారు .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాపర్తి త్రివేణి ప్రసాద్, బల్ల శ్రీనివాసరావు, సేనాపతి వసంత, జోనల్ కమిషనర్ బి.హేమావతి, పర్యవేక్షక ఇంజనీరు, కార్యనిర్వాహక ఇంజనీరు, సహాయక ఇంజనీరు పలువురు వార్డు అడ్మిన్ కార్యదర్శులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# శిధిలావస్థలో బి.పి కల్లాల పాఠశాల



**ఆనందపురం సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్** ఆనందపురం మండలం బి.పి కల్లాలు లో బిక్కు బిక్కుమంటూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పాఠశాలలు శిథిలావస్థలో చేర్చడంతో స్లాబ్ పెచ్చులు ఎక్కడ మీద పడతాయి ఎవరిని విద్యార్థులు భయపడుతూ చదువు సాగనిస్తున్నారు విద్యార్థులకు కనీసం బాత్రూములు కూడా సక్రమంగా లేవని విద్యార్థి విద్యార్థినీలు వాపోచున్నారు కనీసం ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్త బిల్డింగ్ మంజూరు చేయవలసిందిగా ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు కోరుచున్నారు.




## శంబర పిఏసిఎస్ చైర్మన్‌గా వేమల స్వామినాయుడు

### - మంత్రి సంధ్యారాణికి కృతజ్ఞతలు సభ్యులు



**మక్కువ, సెప్టెంబర్ 3, (మేజర్ న్యూస్) :** సాలూరు నియోజకవర్గం పరిధిలోగల మక్కువ మండలం, శంబరలో గల పిఏసిఎస్ చైర్మన్ గా వేమల స్వామినాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మేరకు బుధవారం నాడు ఆయన చేత పిఏసిఎస్ కార్యదర్శి అక్యాన శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. శీబిల్లిపెద్దవలస గ్రామానికి చెందిన వేమల స్వామి నాయుడుకు చైర్మన్గా నియమించగా , డైరెక్టర్లుగా శంబర గ్రామానికి చెందిన గంజి శ్రీరాములు , మద్ది రాములను నియమించారు. తమ సేవలను గుర్తించి తమకు చైర్మన్ బాధ్యతలు అప్పగించిన మంత్రి సంధ్యారాణికి శీబిల్లిపెద్దవలస గ్రామానికి చెందిన వేమల స్వామినాయుడుతో పాటు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

### గ్రామ సమస్యలు, ప్రజా అభిప్రాయం మేరకు

# విలేజ్ యాక్షన్ ప్లాన్ పక్కాగా తయారు చేయాలి

### - ఐటీడీఏ పీఓ పవార్ స్వప్నిల్ జగన్నాద్



**సీతంపేట సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ :** ఆది కర్మయోగి జిల్లా ఓరియంటేషన్ ప్రోగ్రాంను ప్రాజెక్ట్ అధికారి శ్రీ పవర్ స్వప్నిల్ జగన్నాథ్ 13 మండలాల ఎంపీడీవోలతో, పంచాయతీ సెక్రెటరీ తో, జిల్లా రిసోర్స్ పర్సన్స్ తో ఐటిడిఏ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 8వ తేదీ నుంచి గ్రామస్థాయి ఆది కర్మయోగి కార్యక్రమ భాగంగా గ్రామస్థాయిలో యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. ఈ ఐదు రోజులు మండల అధికారులు స్థానిక అధికారులు అందరూ సమన్వయంతో గ్రామంలో ఉన్న సమస్యల్ని గ్రామంలో ఉన్న వనరుల్ని గ్రామంలో ఉన్న అందరి యొక్క అభిప్రాయం తీసుకుని యాక్షన్ ప్లాన్ తయారు చేయమని తెలియజేశారు ఏ సమస్య ఉన్న తక్షణమే ఐటిడిఏకు తెలియజేస్తే తక్షణ పరిష్కారం చేస్తామని చెప్పారు. 8వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఆది కర్మయోగి గ్రామస్థాయి యాక్షన్ ప్లాన్ లోనే అందరూ నిమగ్నమై ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏపీఓ చిన్న బాబు డిడి అన్నాదొర ఏ ఎం ఓ కోటి బాబు మెలియాపుట్టి ఎంపీడీవో మందస ఎంపీడీవో తదితరులు మాట్లాడారు డిపిఓ సతీష్ గ్రామస్థాయి యాక్షన్ ప్లాన్ ఎలా తయారు చేయాలో వివరించారు అలాగే ఎన్జీవో ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ సన్యాసిరావు, ఏ.ఓ సునీల్, సందీప్, పాల్గొన్నారు వీరితో పాటు ఎంపీడీవోలు, డి ఎం టీ లు,బిఎంటిలు, సీతంపేట పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



# థింక్ గ్లోబల్లీ... యాక్ట్ లోకల్లీ...

### - నిరుద్యోగ యువతకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఉద్బోధ





**పార్వతీపురం, సెప్టెంబర్ 03, మేజర్ న్యూస్ :** థింక్ గ్లోబల్లీ... యాక్ట్ లోకల్లీ..గా నిరుద్యోగ యువత ఆలోచించాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర సూచించారు. పార్వతీపురం సాయిరాం డిగ్రీ కళాశాలల్లో ఏపీ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా నిరుద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన తర్వాత నైపుణ్యం పెరుగుతుందని తద్వారా జీవిత గమ్యాన్ని చేరుకోగలుగుతారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఊర్లోనే ఉద్యోగం కంటే బయటకు వెళ్లి ఉద్యోగం చేయడం ద్వారా వ్యక్తిత్వ వికాసం చెందుతారని తెలిపారు. అమెరికా అభివృద్ధి చెందడానికి బయటి దేశస్థులే కారణమని ఉద్ఘాటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు యువతకు ఉపాధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని వెల్లడించారు అలిపిరి బాంబు దాడిలో 9 అడుగులు ఎత్తున వాహనం ఎగిరి పడినప్పటికీ అతి సాధారణంగా లేచి వచ్చేసారని ఆయన కారణజన్ముడు అనేదానికి అదే నిదర్శమని పేర్కొన్నారు. కొంతమంది గులకరాళ్లు, కోడికత్తితో డ్రామాలాడారంటూ పరోక్షంగా వైసిపి అధినేత జగన్ ను విమర్శించారు. ఈ జాబ్ మేళాలో నిరుద్యోగులు అందరూ నియామక పత్రాలతో ఇల్లకు సంతోషంగా వెళ్లాలని ఆకాంక్షించారు. తాను మొదట్లో కేవలం 4000 జీతంతోనే ఉద్యోగంలో చేరానని ఆ తర్వాత అంచలంచెలుగా ప్రైవేట్ కంపెనీలో ఉన్నత స్థానం సంపాదించినట్లు తెలిపారు. మధ్యప్రదేశ్లో అత్యంత కఠిన ప్రదేశాల్లో ఉద్యోగం చేసినట్లు వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే విజయ్ చంద్ర కంపెనీ ప్రతినిధులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, కాలేజ్ కరస్పాండెంట్, కళాశాల సిబ్బంది,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జిల్లాలో ఆర్ అండ్ బి శాఖ సిబ్బంది

# ఉన్నారా? లేదా?

### - ప్రశ్నించిన మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బోత్తాడ గౌరీ శంకర్రావు



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 3 (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లాలో ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఉన్నట్టా? లేనట్టా? అనిపించే పరిస్థితి నెలకొందని, రోడ్లపై ఏర్పాటు చేసిన ప్రమాద సూచికలు పూర్తిగా తుప్పలు పట్టి ఉన్నాయని, వీటిని తొలగించడం కోసం గత నాలుగు మండల సర్వసభ్య సమావేశాల్లో వరుసగా ప్రశ్నించామని అయినా నేటి వరకు ఏమాత్రం చర్యలు తీసుకోలేదనీ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు బోత్తాడ గౌరీ శంకర్రావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం గిరిజన ఏరియాలో రోడ్లకి ఇరువైపులా తుప్పలు కప్పుకున్న సూచికలు, జంగిల్ క్లియరెన్స్ చేయకపోవడం వలన పెద్ద ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొందన్నారు. వాహనాలపై వెళ్తున్న ప్రయాణికులకు అనుకోని ప్రమాదం జరిగితే అధికారుల దిగ్భ్రాంతి వ్యక్తీకరణలు, పరామర్శలు మాకు అవసరం లేదన్నారు. ప్రజలకు, ప్రజానీకులకు కావాల్సింది పని, మెరుగైన రోడ్లు అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్లపై ప్రయాణించాలంటే భయం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా జిల్లాలోని ప్రజాప్రతినిధులు, నాయకులు స్పందించి ఆర్ అండ్ బి శాఖ అధికారులతో చర్చించి రోడ్లకు ఇరువైపులా ఉన్న తుప్పలు, జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని గిరిజన ప్రజల తరఫున కోరుతున్నామన్నాడు.

# రహదారి మెరుగుకు చర్యలు

### - గోతులు పూడ్చి వేసేందుకు చర్యలు చేపట్టిన సర్పంచ్ అప్పలనాయుడు





**గరుగుబిల్లి, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొంకడి వరం గ్రామ రహదారి పూర్తిస్థాయిలో మరమ్మతులకు గురవడంతో పాటు గోతుల మయంగా తయారవడంతో గ్రామ పంచాయతీ సర్పంచ్ అల్లు అప్పలనాయుడు బుధవారం గోతులు పూడ్చి వేసేందుకు తగు చర్యలు చేపట్టారు. పార్వతీపురం పాలకొండ ప్రధాన రహదారి జంక్షన్ నుంచి కొంకడివరం గ్రామానికి వెళ్లే దాదాపు మూడు కిలోమీటర్ల రహదారి పూర్తి స్థాయిలో మరమ్మతులు గురైంది. రహదారి పరిధిలోని భారీ గోతులు కారణంగా ఏమాత్రం వర్షం కురిసిన వర్షం నీరు నిల్వ ఉండడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు.రహదారి మీదుగా ప్రయా ణించే వాహన చోదకులు ఇబ్బందు లకు గురవుతున్న దృష్ట్యా గ్రామ పంచాయతీ పరిధిలోని స్టోన్ క్రషర్ యాజమాన్యం సహకారంతో రాతి పౌడర్ ను గోతుల్లో వేసి పూడ్చి వేసేం దుకు చర్యలు చేపట్టారు.రహదారి పరిధిలో స్టోన్ క్రషర్ యాజమాన్యం సహకారంతో గోతులు పూడ్చి వేసేం దుకు చర్యలు చేపట్టడం జరిగిందని గ్రామ పంచాయతీ సర్పంచ్ అల్లు అప్పలనాయుడు తెలిపారు. ప్రస్తు తం రహదారి మీదుగా ప్రయాణించే వాహన చోదకులకు ఇబ్బందులు లేకుండా ఉండేలా తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.

## బౌరోతు శంకర్రావు మాస్టారుకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ బాలుర హైస్కూల్లో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయులు బౌరోతు శంకర్రావు మాస్టారుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును బుధవారం ప్రకటించింది. ఈ అవార్డు రావడం పట్ల ఉప ఉద్యాశాఖధికారి పర్రి కృష్ణ మూర్తి, ఎంఇఒ సోమేశ్వరరావు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

జన్మదిన శుభాకాంక్షలు



కోట్లాదిరూపాయల అభివృద్ధి పథకాలతో నర్సీపట్నం నియోజకవర్గాన్ని మహోన్నతంగా తీర్చిదిద్దిన మా ఆప్తులు, ప్రియతమ శాసనసభ్యులు, శాసనసభ స్పీకర్

గౌ॥శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారికి ఇవియే మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



లాలం బ్రదర్స్ రాజు

జయశ్రీ స్టాక్ & చికెన్ పాయింట్

సత్తిబాబు - 98661 41675 రాజు - 83286 99755
శ్రీను - 98497 11949 ఆఫీసు - 99482 74748

ఫైర్ స్టేషన్ ఎదురుగా, నర్సీపట్నం, అనకాపల్లి జిల్లా.


ఆంధ్రప్రదేశ్
శాసనసభాపతి
గౌ॥ శ్రీ చింతకాయల
అయ్యన్నపాత్రుడు గారి
జన్మదినోత్సవ
వేడుకల సందర్భంగా

సూర్య
www.suryaa.com

దిన పత్రిక ప్రత్యేక సంచిక
- పాఠకుల కోసం


జన్మదిన శుభాకాంక్షలు



ప్రియతమ నాయకులు
గౌ॥శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

దేవాడ బంగారు నాయుడు
శ్రీ భూషణ్ (ప్రై) ఐ.టి.ఐ
నర్సీపట్నం
అనకాపల్లి జిల్లా







ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్
గౌ॥శ్రీ చింతకాయల
అయ్యన్నపాత్రుడు గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు

డా॥ ప్రశాంతి, ఏరియా కో-ఆర్డినేటర్
డా॥ నేతల విజయ్‌కుమార్, నాతవరం



జన్మదిన శుభాకాంక్షలు





పచ్చదనమే ప్రాణంగా పరితపించే
ప్రియతమ నాయకులు
ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్
గౌ॥శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు

| | | | |
|---|---|---|---|
| యం. శామ్యూల్<br>డి.యఫ్.ఓ, అనకాపల్లి జిల్లా | కె.వి. రాజేశ్వరరావు<br>యఫ్.ఆర్.ఓ, నర్సీపట్నం | కె. శ్రీనివాసరావు<br>యఫ్.ఆర్.ఓ, కె.డి. పేట | పి. జ్యోతిర్మయి<br>యఫ్.ఆర్.ఓ, అనకాపల్లి |
| ఎ. అనిల్ కుమార్<br>యఫ్.ఆర్.ఓ, ఎలమంచిలి | పి.వి. రవివర్మ<br>యఫ్.ఆర్.ఓ, చోడవరం | కె. మోహనకృష్ణ<br>అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ | యన్. సంతోష్‌కుమార్<br>సీనియర్ అసిస్టెంట్ |



జన్మదిన శుభాకాంక్షలు



ప్రియతమ నాయకులు
గౌ॥శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారికి
శుభాకాంక్షలు

సంకు
S.S.N. మూర్తి
DLPO, నర్సీపట్నం








జన్మదిన శుభాకాంక్షలు

వేములపూడి గ్రామ పంచాయితీని
అభివృద్ధిపథంలో నడిపిస్తున్న
మా నాయకులు శ్రీ అయ్యన్నపాత్రుడు గారికి
జన్మదిన శుభాకాంక్షలు


గ్రామ పంచాయితీ, వేములపూడి
పాలకవర్గం, సెక్రటరీ మరియు సిబ్బంది


బోలెం ముత్యాల పాప


నక్కపల్లి నూకాలమ్మ
సర్పంచ్


బోలెం రాంప్రసాద్
ఉప సర్పంచ్





జన్మదిన శుభాకాంక్షలు

పర్యావరణమే ప్రాణప్రదంగా
ప్రేమించే ప్రకృతి నాయకులు
ప్రియతమ శాసనసభ్యులు
ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్
గౌ॥శ్రీ చింతకాయల
అయ్యన్నపాత్రుడు గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు

గుండు శివాజీ
అసిస్టెంట్ డైరెక్టర్, మైనింగ్

మరియు సిబ్బంది
గనుల శాఖ, నర్సీపట్నం



# వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9న రైతు నిరసన



**– వైసీపీ జిల్లా అధ్యక్షుడు చిన్న శ్రీను పిలుపు**

**విజయనగరం టౌన్, సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోనూ, ఈ జిల్లాలోనూ నెలకొన్న రైతు సమస్యలపై రెవెన్యూ డివిజన్ల స్థాయిలో సెప్టెంబర్ 9న రైతు నిరసన కార్యక్రమాన్ని పెద్ద స్థాయిలో నిర్వహించ తలపెట్టనున్నట్టు వైసీపీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస్ రావు( చిన్న శ్రీను) పేర్కొన్నారు. ఈ మేరకు రైతులకు, రైతు సంఘాల నేతలకు, వైసీపీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. బుధవారం తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతాంగం అనేక సాగు సమస్యలతో కొట్టుమిట్టాడుతోందని, ఐనా ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్టు కూడా లేదని ఎద్దేవా చేశారు. పైగా రైతుల ఆత్మ గౌరవాన్ని కించపరిచేలా ఈ ప్రాంతానికి చెందిన వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెం నాయుడు బాధ్యతా రాహిత్యంగా వ్యాఖ్యలు చేస్తున్నారంటూ చిన్న శ్రీను తప్పుబట్టారు. నాట్లు వేసిన రైతాంగానికి కనీసం యూరియాను కూడా సరఫరా చేయలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఎరువుల కొరత, అన్నదాత సుఖీభవ లోపాలు, గిట్టుబాటు ధరలు లేకపోవడం, నిర్వీర్యం అవుతున్న రైతు భరోసా కేంద్రాలు వంటి అనేక రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళేందుకు సెప్టెంబర్ 9 న వైసీపీ ఆధ్వర్యంలో రైతు నిరసన కార్యక్రమాన్ని తలపెట్టనున్నట్టు తెలిపారు. రైతులను, రైతు సమస్యలపై పోరాడే అన్ని వర్గాలను కలుపుకుని జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజన్లు విజయనగరం, చీపురుపల్లి, ఎస్ కోటతో పాటు బొబ్బిలి పరిధిలోని గజపతినగరం నియోజకవర్గం స్థాయిలో పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్టు చెప్పారు. తమ ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ రైతు సంక్షేమానికి పెద్ద పీట వేశామని ఉద్ఘాటించారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో ప్రకటించిన అన్నదాత సుఖీ భవ కింద రూ.20 వేలు నిధులు ఏడాది పాటు ఎగ్గొట్టేయడమే కాకుండా ఈ ఏడాది కూడా వేల మంది రైతులకు ఈ నిధులను ఎగ్గొట్టేసిందని ఆరోపించారు. మార్క్ ఫెడ్ ద్వారా వస్తున్న యూరియాను బ్లాక్ మార్కెట్ కు దారి మళ్లించి, తద్వారా రూ.500లకు పైగా ఒక్క యూరియా బస్తాను బ్లాక్ లో కొనుక్కొనేలా రైతులను దోపిడీకి గురి చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో ఆరు వేల మెట్రిక్ టన్నుల యూరియా కొరతను పెట్టుకుని యూరియా అందుబాటులో ఉందని తప్పుడు ప్రకటనలతో ఈ ప్రభుత్వం, ఈ ప్రజాప్రతినిధులు రైతులను దగా చేస్తున్నారని ధ్వజమెత్తారు. రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. వ్యవసాయ శాఖా మంత్రినుద్దేశించి మాట్లాడిన చిన్న శ్రీను..రైతు అంటే మీకు ఎందుకు అంత చులకన అంటూ మంత్రి అచ్చెన్నాయుడుని సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వం సక్రమంగా యూరియా అందిస్తే రైతులు ఎందుకు లైన్లలో నిలబడి పడిగాపులు కాయల్సి వస్తుందంటూ ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం రైతులను ఘోష పెట్టిస్తుందని దుయ్యబట్టారు. ఈ రైతు సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళేందుకు రైతులతో, రైతు పోరాట సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్రమం చేపట్టనునట్టు తెలిపారు. ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక మార్లు రైతుల పక్షాన నిలబడి పోరాటం చేశారని గుర్తు చేశారు. అలాగే ఈనెల 9న జరిగే రైతు నిరసనలోనూ జగన్ మోహన్ రెడ్డి పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

# ర్యాగింగుతో జీవితాలను నాశనం చేసుకోవద్దు : ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం, సెప్టెంబరు 3 (మేజర్ న్యూస్) :** జిల్లాలో వివిధ ఇంజనీరింగు, మెడికల్, పాలిటెక్నిక్ , ఇతర కళాశాలలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో కళాశాలల్లో ర్యాగింగు జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పోలీసు అధికారులను ఒక ప్రకటనలో ఆదేశించారు. ర్యాగింగు వలన కలిగే దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించి, అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బంది తమ పరిధిలోగల ఇంజనీరింగు, మెడికల్, పాలిటెక్నిక్ కళాశాలలను, ఇతర విద్యాలయాలను సందర్శించి, విద్యార్థులకు ర్యాగింగు దుష్ప్రభావాలను వివరించాలన్నారు. సీనియరు విద్యార్థులు తోటి విద్యార్థుల పట్ల శృతిమించి ప్రవర్తిస్తే, వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించాలన్నారు. ర్యాగింగుకు పాల్పడిన విద్యార్థులపై చట్టరీత్యా చర్యలు చేపట్టడంతో పాటు అర్ధంతరంగా వారి చదువు, కెరీర్ కూడా నాశనం అవుతుందన్న విషయాన్ని ప్రతీ విద్యార్థి గమనించాలన్నారు. నూతనంగా కళాశాలల్లో చేరిన విద్యార్థులతో పరిచయాలు ఆహ్లాదకరంగా ఉండాలన్నారు. అలాకాకుండా, ర్యాగింగు పేరుతో ఇతర విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

కళాశాల యాజమాన్యాలు కూడా ర్యాగింగు నియంత్రణకు చర్యలు చేపట్టాలని, విద్యార్థులు, అధ్యాపకులతో కమిటీలు ఏర్పాటు చేయాలని, ఏ చిన్న సమస్య తలెత్తినా, ప్రాథమిక స్థాయిలోనే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ర్యాగింగుకు పాల్పడినా, ఎవరైనా ప్రోత్సహించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, ఈ తరహా నేరాలకు పాల్పడితే 2సం.లు వరకు జైలు శిక్షతోపాటు, రూ.10వేలు వరకు జరిమానా విధించబడడంతోపాటు, తదుపరి విద్యాభ్యాసం కొనసాగించే అవకాశాలు కోల్పోతారన్న వాస్తవాన్ని విద్యార్థులు గుర్తించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సూచించారు.

## ఎల్.కోట బీసీ కాలనీలో భారీ అన్న సమారాధన



**లక్క వరపు సెప్టెంబర్ 03 (మేజర్ న్యూస్) :** మండలంలోని ఎల్.కోట బిసి కాలనీ బంగారమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం బారి అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు జామి సన్యాసి రావు మాస్టర్ మాట్లాడుతు ప్రతి ఏడాది ఇక్కడ వినాయక ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అని ఉత్సవాలలో కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించడం జరుగుతుందని వినాయక నిమజ్జనం గురువారం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొని జయ ప్రదం చేయాలిఅని విజ్ఞప్తి చేశారు ఈ ఉత్సవాల ఏర్పాటుకి సహాయం చేసిన గ్రామస్థులకు యువతకి మహిళలకు కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## ఏరియా ఆసుపత్రి శానిటేషన్ వర్కర్ల పిఎఫ్ డబ్బులు చెల్లించాలి

**– ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి ఆర్‌విఎస్ కుమార్**



**సీతంపేట సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ :** ఏరియా హాస్పిటల్ శానిటేషన్ వర్కర్లకు పెండింగ్ లో ఉన్నటువంటి పీ.ఎఫ్ డబ్బులు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వి ఎస్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు స్థానిక ఆసుపత్రి శానిటేషన్ వర్కర్స్ అండ్ సూపర్వైజర్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కాంట్రాక్టర్ పీఎఫ్ బకాయిలు పెట్టి ఉన్నాడని దానిపై పలుమార్లు ఆస్పత్రి సూపరింటెంట్ లు ద్వారా తెలియజేయడమైనది అన్నారు. అలాగే జీతాలు 16 వేల రూపాయలు చొప్పున చెల్లించాల్సి ఉన్నప్పటికీ దానిని పూర్తిస్థాయిలో చెల్లించకపోవడంతో టీవిటీ గ్రూపు యాజమాన్యం పై కేసులు వేయడం అయ్యిందన్నారు. త్వరలో రానున్న కొత్త కాంట్రాక్టర్ ద్వారా ఏదైతే ప్రభుత్వ నియమావలికి అనుగుణంగా జీతాలు చెల్లించాలని ప్రధాన డిమాండ్ గా తెలియజేస్తామన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సింహాద్రి దుర్గారావు, సి.పి.ఐ. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈ.వి.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### రీసర్వే జరగని గ్రామాల రైతుల భూ సమస్యల పరిష్కారానికై

## 9, 10 తేదీల్లో గ్రీవెన్స్ డే : తహసీల్దార్



**లక్కవరపు కోట, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్ :** మండలంలో ఇంత వరకు రీ సర్వే జరగని గ్రామాలలో భూమి అనుభవంలో ఉండి ఇంత వరకు వివిధ కారణాల వలన మ్యూటే సన్ చేసుకునే అవకాశం లేకుండా పోయిన రైతులు భూ యజమానులు తమ దగ్గర వున్నా ఆదారాలుతో ఈ నెల 9 10 తేదీలలో ఎల్ కోట తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్ డే కార్యక్రమం లో దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి తగిన పరిస్కారం చూపిస్తాము కనుక రైతులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలి అని ఈ గ్రీవెన్స్ డే గురించి అన్ని రెవిన్యూ గ్రామాలలో దండోరా వేయించాలి అని విఆర్వో లకు సచించినట్లు తెలిపారు. ఇదే చివరి అవకాశం కనుక రీ సర్వే జరగని గ్రామాల భూ యాజమానులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకుని మీ భూ సమస్య పరిష్కరించు కోవాలని అన్నారు.

## లోచర్లలో హనుమాన్ యూత్ వారి అన్న సమారాధన



**తెర్లా సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లోచర్ల గ్రామంలో గణపతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా బుధవారం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అన్న సమారాధనలో దాదాపు వెయ్యి మంది భక్తులకు అన్న సమారాధన చేసి వారి భక్తి భావం చాటుకున్నారు.. అలాగే వైఎస్ఆర్సిపి మండల నాయకులు మర్రాపు జగన్నాథం కార్యక్రమంలో భాగస్వామై యువతను ఉత్తేజపరిచి మరెన్నో ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించాలని పదిమందికి సాయపడే గుణాలను మాత్రం సంపాదించు కోవాలని ఆయన తమ ఆశాభావం వ్యక్తం చేశారు. హనుమాన్ యూత్ వారి నిర్వహించు అన్న సమారాధనకు అనేక గ్రామాల నుంచి భక్తులు అన్న సమారాధనలో పాల్గొని వారి ప్రదర్శించుకున్నారు. కార్యక్రమంలో వారితోపాటు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న శ్రీను స్ఫూర్తితో ముందుకు సాగాలి



**విజయనగరం టౌన్, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్ :** బుధవారం, బొబ్బిలి నియోజక వర్గం, బొబ్బిలిలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్. ఆర్.సి.పి.జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) పుట్టిన రోజు ఈ నెల 05 తేదీన జరగ నున్న వేడుకలు ముందుగానే చిన్న శ్రీను అభిమానులు చేసిన పలు కార్యక్రమాలలో వారి కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొన్నారు. బొబ్బిలి ఆర్.సి.ఎం.స్కూలులోని స్పెషల్ లీ ఛాలెంజ్డ్ పీపుల్ కి(డెఫ్&డంబ్)కి నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. తరువాత బొబ్బిలి గవర్నమెంట్ హాస్పిటల్‌లో గర్భిణీ స్త్రీలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం గొల్లపల్లి గ్రామంలో రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవతావాది విజయనగరం జెడ్పీ చైర్‌పర్సన్ పుట్టిన రోజు వేడుకలలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషమన్నారు. ముఖ్యంగా రక్తదానం చేయడం వలన కొందరి ప్రాణాలు నిలిపే అవకాశం ఉంటుందని అందువలన యువత ఈ విషయమై ముందుకు రావడం ప్రశంస నీయమన్నారు. చిన్న శ్రీను వంటి నాయకుడిని స్ఫూర్తితో తీసుకుని నేటి యువత ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, వై.యస్. ఆర్.సీ.పీ. నాయకులు, చిన్న శ్రీను అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### పలుపత్ర ద్రావణం-క్వాలిటీ ద్రవ జీవామృతం

## వాడితే అధిక పంట దిగుబడి



**బాడంగి, సెప్టెంబర్ 3, (మేజర్ న్యూస్) :** తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలంటే రైతులు సహజ వ్యవసాయ పద్ధతుల్లో భాగంగా పలుపత్ర ద్రావణం మరియు క్వాలిటీ ద్రవ జీవామృతంను పంట పొలాల్లో వినియోగించాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్. వన్.పి. సూర్యలక్ష్మి రైతులకు సూచించారు. మంగళవారం బొబ్బిలి మండలం గొల్లపల్లి యూనిట్ పరిధిలోని ఎం.బూర్జి వలస మధుర గ్రామమైన పనుకువలస గ్రామంలో ఆమె ఆధ్వర్యంలో 200 లీటర్ల పలుపత్ర ద్రావణం, 200 లీటర్ల క్వాలిటీ ద్రవ జీవామృతంను సామూహికంగా రైతులతో కలిసి తయారు చేశారు. ఈ సందర్భంగా ఐసిఆర్‌పి పువ్వులు కన్నం నాయుడు మాట్లాడుతూ పలుపత్ర ద్రావణం వలన పంటలకు తగినంత పోషకాలు లభిస్తాయి.క్వాలిటీ ద్రవ జీవామృతం వాడడం వల్ల నేలలో సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి భూసార శక్తి మెరుగవుతుంది. రసాయనాల అవసరం తగ్గిపోవడంతో రైతుల వ్యయభారం తగ్గుతుంది. పంటలు ఆరోగ్యకరంగా పెరిగి అధిక దిగుబడి వస్తుంది అని ఆమె తెలిపారు తయారీ ప్రక్రియలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, వాటిని సరైన రీతిలో వాడితే కలిగే లాభాలను రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు ఐసిఆర్‌పిలు, శ్రీరామ్, గొర్ల శ్రీరామ్, గ్రామ పెద్దలు మహిళ రైతులు తదితరులు పాల్గొన్నారు.

### గంగుబూడి హెల్త్ సెంటర్‌ని పరిశీలించిన పిహెచ్‌సీ డాక్టర్





**లక్క వరపు కోట, సెప్టెంబర్ (మేజర్ న్యూస్) :** మండలంలోని కళ్ళే పల్లి పిహెచ్‌సి పరిధిలో గల గంగుబూడి హెల్ప్ సెంటర్‌ని బుధవారం ఎల్.కోట పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్ పరిశీలించారు నిర్మాణంలో వున్నా ఈ కేంద్రంలో ఎవరో ఒక కుటుంబం కాపురం ఉంటుంవని పత్రికలో వచ్చిన వార్తకి స్పందించి అయన బుధవారం తనిఖీ చేసారు వారు హెల్త్ సెంటర్ లో కాకుండా ప్రక్కనే గల నిర్మాణం లో వున్నా ఆర్ బి కె కేంద్రం లోఒక పేద కుటుంబం నివాసం ఏర్పాటు చేసుకున్నారు అనిగుర్తించి నట్లు డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు వారు హెల్ప్ సెంటర్ లో వారికీ సంబందించిన కొన్ని సామానులు ఉంచారని, వాటిని కాళీ చేయించామని తెలిపారు. హెల్త్ వెల్నెస్ కేంద్రం నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు అని ఎలక్ట్రికల్ వర్క్, ప్లంబింగ్, ఫ్లోరింగ్, కార్పెంటరీ వర్క్ కంప్లీట్ అవ్వలేదు, బిల్డింగ్ హ్యాండోవర్ చెయ్యలేదని తెలిపారు.

# ప్రభుత్వ కస్టడీలో ఉన్న నీలగిరి కల్పవృక్షాల నరికివేత

### మొద్దు నిద్రలో రెవెన్యూ యంత్రాంగం





**పూసపాటిరేగ, సెప్టెంబరు 3, మేజర్ న్యూస్ :** రెవిన్యూ కస్టడీలో ఉన్న కల్పవృక్షాలు కళ్ళకితే కోతకు గురవుతున్న మండల రెవెన్యూ యంత్రాంగం మొద్దు నిద్రను వీడటం లేదు. మండలంలోని బతివలస రెవెన్యూ గ్రామంలో ఆ రహదారిని ఆనుకొని 2.34 ఎకరాల విస్తీర్ణంలో పొన్న ప్రభుత్వ భూమిలో బిల్లిమార్ల మండలం ఉమ్మి గ్రామానికి చెందిన వలిరెడ్డి శ్రీరాములు నాయుడు నీలగిరి మొక్కలను వేసి సాగు చేస్తుండగా ఆ భూమిని అన్యాక్రాంతం చేశారంటూ కొంతమంది రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వివాదాస్పదంగా మారింది. ఇది తుఫాన్ సమయంలో ఈ సమస్య మరింత జటిలంగా మారడంతో ఈ సమస్యను జిల్లా రెవెన్యూ అధికారులకు కొంతమంది ఈ అన్యాక్రాంత భూమిపై ఫిర్యాదు చేయడంతో అప్పటి జేసి అ ణ్యాత్రాంతమైన ఈ భూమిని పరిశీలించడం కూడా జరిగింది. సదరసాగు చేస్తున్న అసామి వద్ద స్పష్టమైన ఆధారాలు లేకపోవడంతో జేసీ కోర్టులో సరైన పత్రాలు సమర్పించక పోవడంతో నీలగిరి తోట తో ఉన్న ఈ భూమి రెవిన్యూ కస్టడీలోకి తీసుకుంది. రెవెన్యూ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఉన్న నీలగిరి తోటను ఎవరు చెట్లను నరికిన వారు శిక్షార్హులుగా పరిగణించి కఠిన చర్యలు కూడా ఉంటాయని తాసిల్దార్ పేరుతో బోర్డును ఏర్పాటు చేసినప్పటికీ రెవిన్యూ యంత్రాంగం కళ్ళుగప్పి వారంలో రెండుసార్లు నీలగిరి వృక్షాలను నరికి వేస్తున్నప్పటికీ రెవిన్యూ యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రహదారి పక్కన ఉన్న ఈ ప్రభుత్వ భూముల్లో ఉన్న వృక్షాలను ఆదివారం నరికి వేయగా కొంతమంది రెవెన్యూ యంత్రాంగానికి ఫిర్యాదు చేయడంతో ఫిర్యాదుదారుల ఒత్తిడి మేరకు వృక్షాల నరికివేతను నిలిపివేశారు. మరల తాజాగా బుధవారం కూడా వృక్షాలను నరికివేసి కల్ప రవాణాకు చర్యలు చేపట్టే తరుణంలో మరలా ఫిర్యాదులు రావడంతో తాసిల్దార్ రమణ వీఆర్వోను పంపి కలప నిలిపివేసే చర్యలు చేపట్టారు. రెవెన్యూ యంత్రాంగం కళ్ళ ఎదిటే రెవిన్యూ కస్టడీకి చెందిన భూమిలోనే లక్షలాది విలువచేసే నీలగిరి కల్పవృక్షాలు వేటుకు గురవుతున్న రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకటన్ను విలువచేసే కల్ప వృక్షాలను నరికి వేసిన అన్యాక్రాంతుల పై చర్యలు తీసుకోకపోవడంతో పాటు కల్ప దుంగలను స్వాధీనం చేసుకోవలసి ఉండగా తోటలోనే పడి ఉండడంతో ఆ దుంగలను రాత్రి సమయంలో తరలించుకుపోయే ప్రమాదం లేకపోలేదని పలువురు చెబుతున్నారు.



స్థానికంగా వీఆర్వో తో పాటు వీఆర్ఏ అధికార సిబ్బంది ఉన్నప్పటికీ వారు ఈ రెవెన్యూ గ్రామ పరిధిలో అందుబాటులో లేకపోవడం వల్లనే ఇలా జరుగుతుందా లేక వారికి తెలిసే ఈ తతంగమంతా రెవెన్యూ అధికార కనున్నల్లో జరుగుతున్నాయా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ విషయమై తాసిల్దార్ ఎన్ని రమణ ను సూర్యా ప్రతినిధి వివరణ కోరగా భూమి రెవిన్యూ ఆధీనంలో ఉన్నట్లు తనకు తెలియదని రోడ్డు ముందున్న డి ఫారం భూమిలో ఉన్న నీలగిరి తోటకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు అయినప్పటికీ ఆ భూమిలో కూడా ఫిర్యాదులు రావడంతో నీలగిరి తోట కొట్టకుండా చర్యలు తీసుకున్నట్లు తాసిల్దార్ స్పష్టం చేశారు.

## 5న ఘనంగా జిల్లా పరిషత్ ఛైర్మన్ చిన్న శ్రీను పుట్టినరోజు వేడుకలు



**చీపురుపల్లి సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఈ నెల 5న స్థానిక వైసీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు వైసీపీ జిల్లా కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడులు తెలిపారు. విలేకరులతో వారు మాట్లాడుతూ అభిమాన నాయకుడు చిన్నశ్రీను జన్మదిన వేడుకలు వైస్సార్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం కనక మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, బాపూజీ వృద్ధాశ్రమంలో వృద్దులకు, ప్రభుత్వహాస్పిటల్ లో రోగులకు పళ్ళు, రొట్టెలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. మండలంలో వున్న ప్రతి ఒక్క వైస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. సమావేశంలో వైస్సార్ పార్టీ నాయకులు బెల్లాన వంశీ, జనార్ధన, పతివాడ రాజారావు, త్రినాథరావు, కోరుకొండ దాలయ్య, గిరిడ రామదాసు, గవిడి సురేష్, ముళ్ళు పైడిరాజు, కర్రోతు ప్రసాద్, బుంగ సంతోష్, గణేష్ పాల్గొన్నారు.

### మున్సిపల్ సచివాలయం సిబ్బంది, అడ్మిన్‌లతో

## సమీక్ష సమావేశం నిర్వహించిన కమిషనర్



**బొబ్బిలి, సెప్టెంబర్ 03: మేజర్ న్యూస్ :** అన్ని సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు రెవెన్యూ ఆఫీసర్ వారితో ఇంటి పన్నులు, కులాయి పన్నులు మరియు ఖాళీ స్థలముల పన్నుల వసూళ్లపై మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం సచివాలయ సిబ్బంది మరియు రెవెన్యూ విభాగపు సిబ్బంది ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు కార్యాలయంలో హాజరై వారి సచివాలయ పరిధిలోగల డిమాండ్ కు అనుసరించి ఇంటి పన్నులు, ఖాళీ స్థలముల పన్నులు మరియు కులాయి పన్నులు వసూళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఖాళీ స్థలముల పన్నులు చెల్లించని యజమానుల స్థలాలలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సచివాలయ పరిధిలో గల ఖాళీ స్థలములను గుర్తించి వాటికి వెంటనే పన్నులు విధించాలని ఆదేశించారు. పన్నుల వసూళ్ల విషయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు రెవెన్యూ ఆఫీసర్ వారు ప్రతిరోజు పర్యవేక్షించి రిపోర్టును కమిషనర్ వారికి అందజేయాల్సిందిగా ఆదేశించారు.

## నేడు పెద్దూరులో భారీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం

**– ఉప సర్పంచ్ తెర్లి ఎల్లంనాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం – వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా అన్న ప్రసాద వితరణ – బీసీ కాలనీలో ఎల్లంనాయుడు ఆధ్వర్యంలో ఉత్సవాలు**



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్ :** వినాయక చవితి ఉత్సవాల్లో భాగముగా మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో గురువారం భారీ ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్య క్రమంను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈమేరకు పెద్దూరు గ్రామంలోని బీసీ కాలనీలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లం నాయుడు ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా గ్రామంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహించిన అనంతరం సాయం కాలం నిమజ్జనం కార్యక్రమమును చేపట్టనున్నామని ఎల్లంనాయుడు తెలిపారు. వినాయక చవితి ఉత్స వాలు సందర్భంగా నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరించాలని గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లంనాయుడు కోరారు.

# పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంఖు స్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ శరత్



**బొబ్బిలి, సెప్టెంబర్ 03: మేజర్ న్యూస్ :** బొబ్బిలి నియోజకవర్గ గౌరవ శాసన సభ్యులు బేబినాయన ఆదేశాలతో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ రాంబార్కి శరత్ బాబు పురపాలక సంఘ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. 21వ వార్డు నాయుడు కాలనీలో శ్రీ విద్యా జూనియర్ కాలేజీ యందు సిసి రోడ్డు నిర్మాణం చేయుటకు అంచనా వ్యయం 12.00 లక్షలతో శంఖుస్థాపన చేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో సదరు వార్డు ప్రజలు ప్రస్తుతం చేపడుతున్న రోడ్డుకు ఇంకా కొంత దూరంనకు రోడ్డు నిర్మాణం చేయవలసి ఉందని, కావున సదరు మిగిలి ఉన్న రోడ్డు నిర్మాణం కూడా చేయవలసినదిగా గౌరవ చైర్ పర్సన్ వారిని మౌఖికంగా కోరారు. అందులకు గాను చైర్‌పర్సన్ రాంబార్కి శరత్ బాబు తక్షణం స్పందించి సదరు రోడ్డు కొనసాగింపుకు ఎస్టిమేషన్ వేసి, కౌన్సిల్ ఆమోదం పొందిన వెంటనే సదరు పని ప్రారంభించి, పూర్తి చేయవలసినదిగా గౌరవ కమీషనరు కి మరియు ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించుట జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బిలి పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, శంఖుస్థాపన చేసిన పనులు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు మరియు సంబంధిత కాంట్రాక్టర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ కోటేశ్వర రావు, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్ చార్జ్‌లు, టి.డి.పి నాయకులు హాజరయ్యారు.

# బొబ్బిలి కోటలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, సెప్టెంబర్ 03, మేజర్ న్యూస్ :** బొబ్బిలి నియోజకవర్గ నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) తెలిపారు. ఈ మేరకు బుధవారం బొబ్బిలి కోటలో వారి సొంత ఖర్చులతో మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ జాబ్ మేళాలో సుమారు 500 మంది యువత పాల్గొనగా, 12 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. మన నియోజకవర్గానికి చెందిన 150 మంది యువతకు వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఎమ్మెల్యే బేబీనాయన చేతులమీదుగా కొందరు యువకులకు నియామకపత్రాలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వాహకులు మజ్జి రామినాయుడు మాట్లాడుతూ, ఎమ్మెల్యే బేబీనాయన సహకారంతో మరిన్ని జాబ్ మేళాలు ఏర్పాటు చేసి, బొబ్బిలి నియోజకవర్గ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని,ఇటువంటి వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండడం వలన యువతకు మంచి భవిష్యత్తు లభిస్తుందని అన్నారు.

# లడ్డు ప్రసాదం దక్కించుకున్న సారిక సునీత



**- సర్పంచ్ దివ్యలక్ష్మి ఆధ్వర్యంలో లడ్డు ప్రసాదం వేలం**

**- లడ్డు ప్రసాదం దక్కించుకున్న వెలగాడ సింహాచలం నాయుడు దంపతులు**

**- లడ్డుప్రసాదాన్ని అందజేసిన శివాలయం యూత్ సభ్యులు**

**గరుగుబిల్లి, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో నిర్వహించిన వినాయక చవితి మహోత్సవాలలో భాగముగా మంగళవారం ముందు రాత్రి లడ్డు ప్రసాదముకు నిర్వ హించిన వేలంపాటలో గ్రామ పంచా యతీ సర్పంచ్ శెట్టి దివ్యలక్ష్మీ,శెట్టి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు దక్కించుకు న్నారు. గ్రామంలో శివాలయం యూత్ ఆధ్వ ర్యంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.అయితే గణనాదుడిని ప్రతిష్టించే సమయంలో లడ్డు ప్రసాదమును భక్తులు సమర్పించారు.ఈమేరకు లడ్డు ప్రసాదముకు నిర్వహించిన వేలం పాటలో 25 కేజీల లడ్డు ప్రసాదమును సారిక సునీత 47,200 రూపాయలకు దక్కించుకున్నారు. అదే విధంగా ఆరు కేజీల లడ్డు ప్రసాదమును వెలగాడ సింహాచలం నాయుడు దంపతులు 18,000 వేల రూపాయలకు లడ్డు ప్రసాదమును దక్కించుకున్నారు.వేలం పాటలో అత్యధికంగా పాటను పాడి లడ్డు ప్రసాదమును కైవసం చేసుకున్న కుటుంబ సభ్యులను శివాలయం యూత్ కమిటీ సభ్యులు అభినందించారు.ఉల్లిభద్రలో నిర్వహిం చిన వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో శివాలయం యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర స్టాఫ్ రిపోర్టర్ రమేష్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే బోనేల విజయ్ చంద్ర





సీతానగరం సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్.... పార్వతిపురం మన్యం జిల్లా విశాలాంధ్ర స్టాఫ్ రిపోర్టర్ మంతిన రమేష్ ఇటీవల అనారోగ్య కారణంగా గత కొన్ని రోజులుగా విశాఖపట్నం ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్న విశయం స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న నియోజకవర్గ శాసనసభ్యులు బోనేల విజయ్ చంద్ర పెదబోగిలి ఇంటికి వెళ్లి పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని జాగ్రత్తగా ఉండాలి అని సూచిస్తూ ధైర్యం చెప్పడం జరిగింది. అలాగే అప్పయ్య పేట గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతాడ సత్యనారాయణ ఇంటికి కూడా వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులను ఆరా తీసి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు పెంట సత్యనారాయణ. రౌతు వేణుగోపాల నాయుడు. పార్టీ నాయకులు ఎస్ హరి గోపాల్ రావు. బి శ్రీనివాసరావు. ఉప సర్పంచ్ కె అరవింద్ కుమార్. మాజీ ఎంపీటీసీ ఎస్ శ్రీనివాసరావు. కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొట్టాపు వెంకట్ నాయుడు తో పాటు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావును అభినందించిన కూటమి నాయకులు

**ఎస్టి కమిషన్ డైరెక్టర్‌గా ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి చేయాలి**





**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 3 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండలం, గుణద గ్రామానికి చెందిన జనసేన కురుపాం నియోజకవర్గ సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు ను కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఎస్టి కమిషన్ డైరెక్టర్‌గా అవకాశం కల్పించడం ఎంతో ఆనందంగా ఉందని కోటి వినాయకుడు అన్నారు. ఈ మేరకు బుధవారం కూటమి నాయకులందరూ కలిసి గుణద గ్రామంలో మల్లేష్ స్వగృహంలో అభినందనలు తెలియజేశారు. ఎస్టి కమిషన్ సభ్యులకి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువ కప్పి చిరు సన్మానం నిర్వహించారు. ఎస్టి కమిషన్ సభ్యులుగా మీరు మంచి సేవలను మన గిరిజనులకు పూర్తిస్థాయిలో అందించాలని కూటమి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కురుపాం ఏఎంసి చైర్మన్ కడ్రక కళావతి, గుమ్మలక్ష్మీపురం టిడిపి కన్వీనర్ అడ్డాకుల నరేష్, ఏఎంసి వైస్ చైర్మన్ గార గౌరీ శంకర్, నియోజకవర్గ ఎస్టి సెల్ అధ్యక్షులు మండంగి భూషణ్ రావు, కొమరాడ జనసేన కన్వీనర్ తెంటు శ్రీకర్, గుమ్మలక్ష్మీపురం బిజెపి కన్వీనర్ కడ్రక అప్పలస్వామి, దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, నాయకులు సుదర్శన్ రావు, కొండలరావు, రామకృష్ణ, వెంకట్రావు, చలపతిరావు, నాగేశ్వరరావు, కార్తీక్, జయరాజ్, వేణు కుమార్, కృష్ణ, బుజ్జేశ్వరరావు, రామారావు, సుగ్రీవులు, జానకి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ కమిషన్ సభ్యుడిగా ఎంపికైన మల్లేష్‌కు అభినందనల వెల్లువ



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 3 (మేజర్ న్యూస్) :** కురుపాం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమితులైన సందర్భంగా బుధవారం ఆయన స్వగృహంలో అభినందనల వెల్లువ కురిసింది. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ వైస్‌చైర్మన్ రెడ్డి కరుణ, పార్వతీపురం నియోజకవర్గ నాయకుడు పిన్నింటి జయకృష్ణ ఆయనను సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గిరిజన సమాజానికి అండగా నిలుస్తూ, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్న మల్లేష్ కు ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమించడం గర్వకారణమని అన్నారు. అనంతరం మల్లేష్ మాట్లాడుతూ.. తనకు దక్కిన ఈ పదవిని, ఈ గౌరవాన్ని ప్రజలకు అంకితం చేస్తున్నానని, గిరిజన సమస్యల పరిష్కారం, అభ్యున్నతే నా ప్రథమ కర్తవ్యమని నాకు లభించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మండంగి భూషణరావు, సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, అరకు పార్లమెంట్ కార్యదర్శి కొనిస రాజా, ఎఎంసి వైస్ చైర్మన్ గార గౌరీశంకర్ రావు, కొమరాడ జెఎస్పి మండల అధ్యక్షుడు శ్రీకర్, బిజెపి కన్వీనర్ అప్పలస్వామి, పార్వతీపురం జనసేన నాయకులు దుగ్గసి రవి, టి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణ, ఉపాధికి దరఖాస్తులకు ఆహ్వానం

**సీతంపేట సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ :** వైటిసి సీతంపేట స్కిల్ కాలేజ్‌లో ఉచిత కంప్యూటర్,ఇంగ్లీష్ శిక్షణ మరియు ప్లేస్మెంట్ కొరకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నారుఐటీడీఏ సీతంపేట పరిధిలో వై టి సి స్కిల్ కాలేజ్‌లో నాలుగు నెలలు ఉచిత శిక్షణ ఎవ్వబడుతుంది. ఉచిత భోజనం మరియు వసతి సదుపాయం కూడా కలదు శిక్షణ తరువాత జాబ్ కూడా ఇవ్వపడ్తుంది. దీని కోసం ఇంటర్ మరియు డిగ్రీ ఆపై చదివిన స్టూడెంట్స్ అందరూ అర్హులే. ఇంటర్నెట్ కలిగిన యువతి, యువకులు సెప్టెంబర్ 12 లోపు వాళ్ళ యొక్క డాక్యుమెంట్స్ తీసుకొనికి సీతంపేట వైటిసి రాగలరని బుధవారం ఓ ప్రకటనలో ఐటీడీఏ అధికారులు తెలిపారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, విద్యార్హ తలు, బ్యాంకు పాస్ బుక్, ఆదాయ ధ్రువ పత్రం, నాలుగు పాస్ ఫోటోస్, ధ్రువ పత్రాలన్నీ జెరాక్స్ జత చేయాలన్నారు.

# పవనన్నా...నీబాటలో పయనమన్నా

- తోటపల్లిలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు
- విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేసిన జనసైనికులు
- గణేష్ సాయి, ఉదయ్ కుమార్ ప్రసాద్ తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమం



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను జనసేన పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నడుమ భారీ కేకును కట్ చేశారు.అదే విధంగా మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జనసేన పార్టీ నాయకులు గణేష్ సాయి, ఉదయ్ కుమార్, ప్రసాద్ తోపాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తోట మురళీ తదితరులు పుస్తకాలు పెన్నులను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో జనసేన పార్టీ నాయ కులు గణేష్ సాయి, ఉదయ్ కుమార్, ప్రసాద్ లు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పలు సామాజిక మరియు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. పార్టీ సిద్ధాంతాలను నమ్మి ప్రజా సంక్షేమం కోసం ఆలోచిం చే పవన్ కళ్యాణ్ ఆశయాలకు అను గుణంగా నడుచుకుంటామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో గర్భిణీలకు సామూహిక సీమంతాలు

- గర్భిణీలు, బాలింతలు, విధిగా పౌష్టికాహారం తీసుకోవాలి – పిఓ గొట్టాపు సుగుణకుమారి ఆధ్వర్యంలో కార్యక్రమం
- పెదగుడబ, గరుగుబిల్లి సెక్టార్ల సూపర్వైజర్ రౌతు లక్ష్మి, బంగారమ్మ...



**గరుగుబిల్లి, సెప్టెంబరు 3, మేజర్ న్యూస్ :** కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని మండలంలోని పెదగుడబ, గరుగుబిల్లి, సెక్టార్ల పరిధిలోని ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం గర్భిణీలకు సామూహిక సీమంతాలు కార్యక్రమ మును నిర్వహించారు.సామూహిక సీమంతాలు కార్యక్రమంలో కొమ రాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణ కుమారి, పెదగుడబ ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి, బంగారమ్మ, అంగన్వాడి వర్కర్లు తదితరులు గర్భిణీస్త్రీలకు గాజులు, జాకెట్టు ముక్కలు, పళ్ళు, స్వీట్లు, అందజేశారు.అనంతరం పిఓ సుగుణకుమారి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు సంబంధించి పోషకాహార లోపం మరియు రక్తహీనతతో బాధపడకుండా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాలతో కూడిన బలవర్ధకమైన పోషకాహారమును అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, బంగారమ్మ, అంగన్వాడి వర్కర్లు చింతాడ గౌరమ్మ, పల్ల కృష్ణవేణి, మహంతి పద్మావతి, మూడడ్ల స్వాతి, బొత్స గౌరమ్మ, డొంకాడ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

# గోకులం షెడ్డుల పెండింగ్ బిల్లుల కోసం రైతుల పాట్లు

- 5 సంవత్సరాలనుంచి బిల్లులు చెల్లించకుండా తిప్పించు కుంటున్నారు – ఆవేదన వ్యక్తం చేస్తున్న పిట్టలమెట్ట గ్రామ రైతులు
- ఉపాధి హామీ పథకం అధికారులపై తీవ్ర అసంతృప్తి – 5 సంవత్సరాల నుంచి ఉపాధి హామీ ఆఫీస్ చుట్టూ ప్రదక్షిణలు



**గరుగుబిల్లి, సెప్టెంబర్3, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగముగా ఐదు సంవత్సరాలు పైబడి నిర్మాణం చేపట్టిన గోకులం షెడ్డులకు సంబంధించిన బిల్లులు పూర్తిస్థాయిలో చెల్లించకపోవడంతో రైతులు కాళ్ళ అరిగేలా తిరుగుతు న్నారు.గడిచిన ఐదు సంవత్సరాల నుంచి పెండింగ్ బిల్లుల కోసం ఉపాధి హామీ పథకం కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నప్పటికీ తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నా రని మండలంలోని సంతోషపురం పంచాయతీ పరిధిలోని పిట్టలమెట్ట గ్రామానికి చెందిన రైతులు తెలి పారు.ఈమేరకు ఈవిషయమును బుధవారం పిట్టలమెట్ట గ్రామానికి చెందిన రైతులు మంత్రబుడ్డి అప్పల స్వామినాయుడు, అంబటి సత్యం, పుర్రిపోలయ్య, రంభ లక్ష్మం నాయుడు, మరడాన నారాయణ రావు తదితరులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లికి తెలియజేశారు.2018 – 19వ సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగముగా గోకులం షెడ్డులను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. గోకులం షెడ్డులు మంజూరు చేసిన అనంతరం అధికారులు నిర్దేశించిన సమయంలోగా పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు.అయితే చెడ్డలు నిర్మాణం జరుగుతున్న సమయంలో కొంతమేర బిల్లులు చెల్లించారని మిగిలిన బిల్లులకు సంబంధించి ఐదు సంవత్సరాలు పైపడుతున్నప్పటికీ నేటి వరకు చెల్లింపులు చేపట్టలేదని ఎంపీడీవో కి తెలియజేశారు. ఐదు సంవత్సరాల నుంచి బిల్లుల కోసం కాళ్లు అరిగేలా తమను తిప్పుతున్నారని ఇదిగో బిల్లులు చెల్లిస్తాం అదిగో బిల్లులు చెల్లిస్తాం అని అంటున్నారే తప్ప నేటి వరకు తమకు రావలసిన పెండింగ్ బిల్లులను చెల్లింపులు చేపట్టేందుకు ఉపాధి హామీ పథకం అధికారులు చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు పేర్కొ న్నారు.ఈవిషయంపై పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నామని పేర్కొన్నారు.

# "ఎంటియు 1426" అనే కొత్త వరి రకాన్ని విడుదల

- మండల వ్యవసాయ అధికారి ఎస్ అవినాష్



**సీతానగరం సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ :** ఆచార్య యెం.జె.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని పరిశోధన కేంద్రం నుండి "చిరుసంచి ఎంటియు1426" అనే కొత్త వరి రకాన్ని విడుదల చేయడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి అవినాష్ తెలిపారు ఈ మేర సాయన్న మాట్లాడుతూ ఈ రకం రైతుల ఆదాయాన్ని పెంచటంతో పాటు వ్యాధి నిరోధకత కలిగి, ఎక్కువ దిగుబడిని ఇవ్వగలదు. ఈ రకం వరి పంటను 110 రోజుల్లో కోతకు సిద్ధం చేసుకోవచ్చు. సగటున 10–12 పిలకలు ఒక హెక్టర్‌కు 6.5 నుండి 7.0 టన్నుల వరకు దిగుబడి ఇవ్వగలదు. విత్తన 1000గింజలు 13.2గ్రా తృణ ధాన్యం తెలుపు రంగులో, అన్నం కూడా తెలుపు రంగులో పంట లక్షణాలు ఉంటుందని. మిక్కిలి సన్న గింజనాణ్యత గల రకము. కాండం ధృడంగా వుండి చేనుపై పడిపోదు. గింజలు చేనుపై మొలకెత్తవు. గింజరాలిక బాగా తక్కువ. బియ్యం పారదర్శకంగా పొట్ట తెలుపు లేకుండా వుండి ఎక్కువ నిండు గింజల దిగుబడి నిచ్చును. అన్నం మృదువుగా ఉండి తిండికి అనుకూలంగా వంటి ప్రత్యేక లక్షణాలు ఉన్నాయని మండలంలోని రైతులు ఈ కొత్త రకాన్ని స్వీకరించి, అధిక దిగుబడులు పొందాలని . రైతు సోదరుల ఆదాయం పెంపొందించడమే మా లక్ష్యం. ప్రభుత్వ ఇటువంటి విత్తనాలు విడుదల చేస్తున్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు ఎంపీఈవోలు జగదీష్ వినయ్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి : డాక్టర్ పెద్దింటి రమ్య



**సీతానగరం,సెప్టెంబర్3 మేజర్ న్యూస్ :** గ్రామీణ స్థాయిలో అందజేస్తున్న వైద్య సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని పెదఅంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ పెద్దింటి రమ్య కోరారు ఈ మేరకు తన పీహెచ్ పరిధి నీలకంఠపురంలో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వచ్చిన వారికి ఆరోగ్య తనిఖీలతో పాటు రక్త పరీక్షలు నిర్వహించారు. అలాగే దీర్ఘకాలిక రోగులకు అవసరమైన సలహాలు సూచనతో పాటు మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తోపాటు ఈవో సూర్యనారాయణ. స్థానిక వైద్య సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ రంగం కార్మికుల జిల్లా సదస్సు జయప్రదం చేయండి



**సీతానగరం సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో భవన నిర్మాణ రంగంలో ఉన్న కార్మికులందరి సమస్యలు పరిష్కారం చేయాలని ఏపీ భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు గవర వెంకటరమణ,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయుకులు రాయిపల్లి రాము డిమాండ్ చేశారు ఈ మేరకు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ, నేటి వరకు పెండింగ్లో ఉన్న వివిధ రకాల క్లయిమ్‌లను కార్మికులకు అందించాలని వివిధ సందర్భాల్లో వసూలు చేసిన సెస్ నిధులను సంక్షేమ బోర్డు ద్వారా నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని, ఇదివరకు వెల్ఫేర్ బోర్డు నుండి తీసుకున్న నిధులు వెంటనే తిరిగి ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మిక పిల్లలకు స్కాలర్షిప్స్ ఇవ్వాలని, ఇతర రాష్ట్రాల్లో నిర్మాణరం కార్మికుల అమలు చేస్తున్న భద్రతను రాష్ట్రంలో కూడా అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధన కై ఈ నెల 8వ తేదీన పార్వతీపురంలో జరుగునున్న జిల్లా సదస్సు ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమంలో సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శనపతి కృష్ణ,తోలాపు రమేష్, సారిక గోపి, ఆర్.శంకర్రావు పాల్గొన్నారు.

# మొండెంఖల్లులో శ్రీశ్రీశ్రీ సిద్ధి వినాయక లడ్డు, కరెన్సీ నోట్లు వేలంపాట

- లడ్డు పాట సాకి అప్పన్న 20,500 – కరెన్సీ నోట్లు పాట ధీసరి గౌరీ కుమారి 51,200



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 3 (మేజర్ న్యూస్) :** మొండెంఖల్లు గ్రామంలో తోటపల్లి వీధి లో నిర్వహించిన శ్రీశ్రీ శ్రీ సిద్ధి వినాయక చవితి మహోత్సవంలో ఏడు రోజులు భక్తి శ్రద్ధలతో భక్తులు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మహిళలు కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు. ఆఖరి రోజు రాత్రి సిద్ధి వినాయక మండపంలో యువతకు స్త్రీలకు పలు రకాల గేమ్స్, ఆటలు ఆడించడం నిర్వాహకులు నిర్వహించారు. అనంతరం లడ్డు మరియు కరెన్సీ నోట్లు విరాళం పాటను నిర్వహించారు. లడ్డు పాటను 20వేల 500 రూపాయలు సాకి అప్పన్న కుటుంబ సభ్యులు దక్కించుకున్నారు. అలాగే వినాయక మండపంలో పెట్టిన కరెన్సీ నోట్లు 51,500 రూపాయలకి దిసరి గౌరీ కుమారి వేలంపాటలో సొంతం చేసుకున్నారు. ఈ మొత్తం డబ్బులు 73 వేల రూపాయలు వినాయకుడికి లడ్డు కరెన్సీ రూపంలో వినాయకుని కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఇంటికుప్పల గౌరీ శంకర్రావు, ఎంపీటీసీ గుడారి విద్యా రాణి, మహిళ మండలి సమైక్య ప్రెసిడెంట్ కుమ్మరి నీలమ్మ, ట్రైబల్ రైట్స్ ఫారం జిల్లా అధ్యక్షులు ఇంటి కుప్పల రామకృష్ణారావు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు సాకి ఉమా శంకర్, గుడారి రామారావు, ఇంటికుప్పల తిరుమల రావు,గుడారి శ్రీను,ఐ.ప్రసాదు, జి.ప్రసాద్, గుడారి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా నవరాత్రులకు ముహోర్తం రాట



**తగరపువలస సెప్టెంబర్2 మేజర్‌న్యూస్ :**స్థానిక తగ్గరపు వలస జంక్షన్ గ్రౌండ్‌లో దసరా ఉత్స వాలు నిర్వహించేందుకు నిర్ణయించారు.ఎర్నెంటీ వెంకటరావు ఆధ్వర్యంలో గ్రామపెద్దలు రంగురి రాంబాబు. ఆకారమని రామానాయుడు,కొప్పుల రమేష్ చిలక నరసింగరావు. అక్కరమని చిన్నబాబు. సి.పి.ఎం అప్పలనాయుడు. సి.పి. ఐ. మావూరి సన్యాసమ్మ,గారే సదానంద, ఏం. దేవుళ్ళు, రిటైర్డ్.ప్రధాన ఉపాధ్యాయనీ పార్వతీ, మణికంఠ నాగరాజు, వేంపాడ శ్రీనివాసరెడ్డి, కొప్పల కృష్ణ రావు, తమ్మిన సూరిబాబు, ముహూర్తం రాట కార్యక్రమములో పాల్గొనారు. ఏకాదశి కావడంతో. ముందుగా ముహూర్తంరాట కార్యక్రమము జన కోలహంతో నిర్వహించారు. తగ్గరపువలస గ్రామ సెంటర్లో విశాలమైన మైదానంలో ఉత్యవాలు ఘనం గా నిర్వహించేందుకు పెద్దలు నిర్ణయించారు. వెంకటరావు పిలుపు మేరకు మొత్తం అన్ని పార్టీలు నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఉత్సవాలు కు మద్దతు పలికారు. ఈ సందర్భంగా వెంకట రావు మాట్లాడుతూ అందరి సహాయంతో.తొమ్మిది రోజులు ఉత్యవాలు ఆధ్యాత్మిక పరంగా కార్యక్రమాలు చేపట్టి గ్రామ వైభవానికి దోహదపడుతుందని చెప్పారు. ప్రతి రోజు అమ్మవారికి పూజలు భజనలు నిర్వహించి తగరపువల్సల్ దైవ పరమైన వాతావరణం సృష్టిస్తామని వెంకటరావు చెప్పారు. విగ్రహం 12 అడుగులు ఏర్పాటు చేస్తున్నామని .బారి టెంట్ నిర్మిస్తామని చెప్పారు. మహిళలు.అమ్మవారి గీతలు ఆలపించి రా ట ఉత్యవం ఘనంగా నిర్వహించారు.

# విధుల పట్ల అంకితభావంతో పనిచేయండి



## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం,సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ :** గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ మూడు జోన్లో అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు.ప్రతి అధికారి తమ తమ విభాగాలపై అంకితభావంతో విధులు నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ అధికారులు విధుల పట్ల అంకిత భావంతో, నిర్లక్ష్యం వహించకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు. 3వ జోన్ పరిధిలో ఎన్ని అభివృద్ధి పనులు మంజూరయ్యా యని, పనులు ఏ ఏ స్థాయిలో ఉన్నాయని ఇంజనీరింగ్ అధికారులను ఆరా తీశారు. మంజూరైన పనులు నిర్ణీత సమయంలో సంబంధిత కాంట్రాక్టర్ చే ఆరంభించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహించకుండా సహాయక ఇంజనీర్లు పూర్తి బాధ్యత వహించాలని ఆదేశించారు.జోన్ పరిధిలో ఎన్ని అనధికార కట్టడాలు గుర్తించారని వాటిపై తీసుకున్న చర్యలపై ఆరా తీస్తూ అనధికార నిర్మాణాలు ఉంటే వాటికి ఆక్యుపెన్సి సర్టిఫికేట్ జారీ చేయరాదని, అలా కాకుండా ఆక్యుపెన్సి సర్టిఫికేట్ జారీ చేసే అధికారిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. జోన్ పరిధిలోని ఖాళీ స్థలాలపై ఆరా తీస్తూ వాటి పరిరక్షణకు కృషి చేయాలని, రోడ్డు విస్తరణ పనులు ఉంటే వాటిని వెంటనే మొదలుపెట్టేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ కె,శివప్రసాద్ ను ఆదేశించారు. ప్లాన్ మంజూరుకు సంబంధించిన దరఖాస్తును రెండు రోజుల కంటే ఎక్కువ కాలం తమ లాగిన్ లో ఉంచకుండా పై అధికారులకు పంపించాలని, అలాగే ఇప్పటికీ రెండు రోజుల కంటే ఎక్కువ రోజులు తమ లాగిన్ లో ఉంచుకున్న బిల్డింగ్ ఇన్స్పెక్టర్ సూరిబాబు, సాయిబాబు తో పాటు ప్లానింగ్ కార్యదర్శి విష్ణు కుమార్ కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జోనల్ కమిషనర్ ని ఆదేశించారు.ఆస్తి పన్ను, నీటి చార్జీలు, అద్దెలు, ఆశీలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆస్తి పన్నులు మొదలైనవి శత శాతం వసూలు చేయాలని రెవిన్యూ అధికారులను కమిషనర్ ఆదేశించారు. పన్నులు వసూలు చాలా మందకొడిగా కొనసాగుతున్నాయని, రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రెవిన్యూ అధికారులు నిత్యం వార్డులలో పర్యటిస్తూ కొత్తగా చేయవలసిన ఆస్తి అసెస్మెంట్ లు, నీటి చార్జీలు వేసేందుకు కార్యచరణ చేపట్టాలని ఆదేశించారు. వీధి విక్రయదారుల గుర్తింపు, నిత్యం అన్న క్యాంటీన్ల పరిశీలన చేపట్టాలని యు సి డి అధికారులను కమిషనర్ ఆదేశించారు. టిడ్కో గృహాల లబ్ధిదారులకు కేటాయించిన గృహాలలో ఎంతమంది నివశిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. మహిళా వికాసం, డిజిటల్ లక్ష్మి పథకాల కార్యక్రమం లో భాగంగా ఎస్.హెచ్.జి. లకు కల్పించిన పథకాలపై కమిషనర్ యు సి డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే రాత్రి బసల ఆశ్రయ కేంద్రాల నిర్వహణలో లోపాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రాత్రి పారిశుధ్య పనుల నిర్వహణలో లోపాలు లేకుండా చూడాలని కమిషనర్ ప్రజా ఆరోగ్య అధికారులకు ఆదేశించారు. జోనల్ పరిధిలో వ్యర్థాలు అధికంగా ఉండే ప్రదేశాలను గుర్తించి వ్యర్థాలు పడవేయకుండా ప్రజల్లో అవగాహన పెంపొందించి, ఇంటింటికి వచ్చే క్లాప్ వాహనానికి వ్యర్థాలు ప్రజలు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పశువులు, వీధి కుక్కలు, పందులు నియంత్రణకు ప్రత్యేక కార్యచరణ చేపట్టి వాటి నియంత్రణకు కృషి చేయాలని, వర్షాలు పడుతున్నందున వర్షపు నీరు నిలవ లేకుండా చూడాలని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వ్యాధులు వ్యాపించకుండా దోమల నియంత్రణకు ఫాగింగ్, స్ప్రేయింగ్ నిత్యం చేపట్టాలని ఆదేశిస్తూ ప్రస్తుతం జోనల్ పరిధిలో ఎన్ని ఫాగింగ్ మిషన్లు, ఎంతమంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని కమిషనర్ ఆరా తీశారు. సెంటర్ మీడియన్ లో పచ్చదనం నిర్వహణపై నిత్యం పర్యవేక్షణ ఉండాలని, మొక్కలకు నీరు పోయడంతో పాటు చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటే కార్యక్రమము నిత్యం చేపట్టాలని, మొక్కలకు ట్రిమ్మింగ్ నిర్వహించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. మొక్కల విభాగంలో ఎంతమంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని హార్టికల్చర్ అధికారి వాసుకిని ఆరా తీశారు.

# ఘనంగా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

## ● ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వంశీ కృష్ణ




**విశాఖపట్నం, సెప్టెంబర్2 మేజర్ న్యూస్ :** విశాఖ నైట్ ఫుడ్ కోర్టు నందు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ హాజరై ముందుగా కేక్ కట్ చేసి అనంతరం పేదలకు పళ్ళు వస్త్రాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవకు అంకితం అయిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రతి ఒకరి హృదయంలో చిరస్థాయిగా నిలిచిపోతారని అలాంటి మహోన్నత వ్యక్తి జన్మదిన వేడుకలు నగరంలోని నైట్ ఫుడ్ కోర్టులో నిర్వహించడం ఆనందకరమని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించి పేదలకు వస్త్రాలు పంపిణీ చేసిన నైట్ ఫుడ్ కోర్టు అధ్యక్షులు నర్సింగ్ కు, సిబ్బందికి ఆయన అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నైట్ ఫుడ్ కోర్ట్ సభ్యులు అరసాడ లక్ష్మి, అరసాడ భారతి, కే శ్రీనివాస్, చిన్న, మురళి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్‌లో ఆధునిక శస్త్ర చికిత్సలు విజయవంతం




ఆరిలోవ, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్ : మనదేశంలో జన్యు హృద్రోగ రోగుల సంఖ్య పెరుగుతోందని, దీన్ని సమర్ధ వంతంగా చికిత్స చేయడానికి తాము పూర్తి సన్నద్ధంగా ఉన్నామని మెడికవర్ ఆసుపత్రి హృద్రోగ సీనియర్ వైద్యులు డాక్టర్ కరుణాకర్ పాడి తెలిపారు. ముఖ్యంగా ఇది మేనరికపు వివాహాలు చేసుకునే దంపతులకు జన్మించే శిశువులకు పలు రకాల జన్యు లోపాల వల్ల హృద్రోగాలు వస్తున్నా యన్నారు. వీటిని చాలా ముందుగానే గుర్తించి అవసరమైన వారికి ఆధునిక శస్త్ర చికిత్సలు చేసి రక్షించు కోవచ్చున్నారు. ఈ విషయా లన్నింటినీ దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ బాల్ వ్యవస్థ కార్యక్రమం(ఆర్బిఎస్కె) పథకాన్ని ప్రారంభించిం దన్నారు. ఈ పథకం క్రింద జన్యు హృద్రోగాలకు ఉచితంగా చికిత్స దొరుకు తుందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశ్రీ పథకంలో కూడా వీటికి ఉచిత వైద్యం అందుబాటులో ఉందన్నారు. ఆసుపత్రికి చెందిన కార్డియో థోరాసిక్ సర్జన్, జన్యు హృద్యోగ ఇంటర్వెన్షన్ నిపుణుడు డాక్టర్ అశోక్ రాజు మాట్లాడుతూ ఇటీవల తాము ఒడిశా రాష్ట్ర గిరిజన ప్రాంతానికి చెందిన అయిదుగురు జన్యు హృద్రోగ పిల్లలకు శస్త్ర చికిత్స చేసి రక్షించా మన్నారు. ఈ మీడియా సమావేశంలో మెడికవర్ సెంటర్ హెడ్ డాక్టర్ అరుణ్ కుమార్, వైద్యులు డాక్టర్ సుజిత్ కుమార్ మహంతి, డాక్టర్ ఎం. విపుల్, డాక్టర్ సి. నాగ సుజిత్, డాక్టర్ వై.కృష్ణ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జీవీఎంసీ 1వ వార్డ్ వైస్సార్ ప్రధాన కార్యదర్శి వేంపాడ వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలు



తగరపువలస సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ : భీమిలి జోన్ జీవీఎంసీ 1వ వార్డ్ చిట్టివలస స్థానిక బంతాట మైదానంలో జీవీఎంసీ ఒకటో వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి రామునాయుడు గారి ఆధ్వర్యంలో జీవీఎంసీ 1వ వార్డ్ ప్రధాన కార్యదర్శి వేంపాడ వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించి, పూలమాలలతో, సాలు వాళ్ళతో ఘనంగా సత్కరించారు...ఈ సందర్భంగా వెంపాడ వెంకటరమణారెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి,జిల్లా అధికారి ప్రతినిధి బింగి హరికిరణ్ రెడ్డి, అంజూరీ అప్పారావు, అక్కరమాని చిన్నబాబు,పందిరి విజయకుమార్, దుంప సాయి రెడ్డి, చింతగుంట శివ, సీమల ప్రసన్న,జీరు శ్రీనివాస్ రెడ్డి, తమ్మిన నర్సింగ్, నీలాపు రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు గోద్రెజ్ బీరువాను డొనేట్ చేసిన అధ్యాపకురాలు స్వర్ణలత



**తగరపువలస సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బుధవారం కళాశాల అధ్యాపకురాలైన బి.స్వర్ణలత,కళాశాలలో రికార్డు తదితర ఫైల్స్ ను భద్రపరచడానికి ఒక గోద్రెజ్ బీరు వాను డొనేట్ చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. బి శ్రీవాణి కళాశాలలో పనిచేస్తూ అదే కళాశాలకు ఒక బీరువాను అందించి నందుకు గాను (డొనేట్ ) ఆమె సేవ గుణాన్ని కొనియాడారు. తగిన సమయంలో అవసరానికి గుర్తెరిగి బీరువాను డొనేట్ చేయడం చాలా సం తోషకరమని ప్రిన్సిపల్, అధ్యాపక అధ్యాపకేతరా బృందం మీరు పలువురికి స్ఫూర్తిగా నిలుస్తారు తెలిపారు. కళాశాల విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సీఎం పనిచేస్తున్నారు... ఎంపీ శ్రీ భరత్



●ఏపీఐఐసీ స్థలాలు త్వరలో మంజూరు...
●ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ● అభివృద్ధి పనులు శంకుస్థాపనలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

**గాజువాక, సెప్టెంబర్2 మేజర్ న్యూస్ :** జీవిఎంసి 87వ వార్డు వడ్లపూడి, సిద్దార్థ నగర్ లో ఆరు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు విశాఖ ఎంపీ శ్రీ భరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం పాల్గొని శంకుస్థాపన చేశారు. అనంతరం వడ్లపూడి సచివాలయం వద్ద ఏపీఐఐసి నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విశాఖ ఎంపీ శ్రీ భరత మాట్లాడుతూ నాడు స్టీల్ ప్లాంట్ ను కాపాడిన చంద్రబాబునాయుడు నేడు ముఖ్యమంత్రిగా ఉన్నారని నేడు కూడా విశాఖ ఉక్కు పరిరక్షణ ఆయనే చేస్తారని ఆయన కృషి వలనే 11,400 కోట్ల రూపాయలు మంజూరు అయిందని అన్నారు. అనంతరం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా పరిష్కారం కానీ ఏపిఐఐసి నిర్వాసితులకి భూ కేటాయింపులు త్వరలోనే పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని గ్రామాల్లోని గ్రామ పెద్దల సమక్షంలో గ్రామసభలు నిర్వహించి అసలైన నిర్వాసితులను గుర్తించి జాబితా ఇవ్వాలని సూచించారు. అనంతరం పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలని పార్టీ ఎప్పుడు గుర్తు ఉంచుకుంటుందని ఇటీవలే మృతి చెందిన టీడీపీ కార్యకర్త జాషువ ని ఉద్దేశించి మాట్లాడారు.అనంతరం స్థానిక కార్పొరేటర్ బోండా జగన్నాథం మాట్లాడుతూ వార్డు లో దీర్ఘకాలం గా ఉన్న గ్రౌండ్ సమస్య పరిష్కారం కి ఎంపి నిధులు మంజూరు చేయాలని మరిన్ని నిధులు ప్రభుత్వం నుండి వచ్చేలా కృషి చేయాలని ఎంపి, ఎమ్మెల్యే లని కోరారు. ఈ కార్యక్రమం లో టీడీపీ వార్డు అధ్యక్షులు సాగి విజయరామరాజు, క్లస్టర్ ఇంచార్జ్ సూరిశెట్టి పెంటారావు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రసాదుల శ్రీను, బిజెపి జిల్లా సెక్రెటరీ లక్కరాజు సోమరాజు, బెల్లంకొండ రాజన్ రాజు నల్లారి సూర్యనారాయణ, డివి అప్పారావు, పావడ రమణమూర్తి, జాన్ రమేష్, కదుపుట్ల శ్రీను, బొడ్డేటి దేముల్లు,పోతల కృష్ణ, మాటూరి రాము, కర్రి కృష్ణ, కోరుకొండ కళ్యాణ్ చక్రవర్తి, వడ్లపూడి గ్రామ పెద్దలు కన్నమ రెడ్డి కరణం కర్రీ సిద్ధార్థ నగర్ దాలయ్య, మూర్తి, సుందర్ సునీల్, పాల్, సిద్ధార్థ నగర్ అసోసియేషన్ సభ్యులు, బలిరెడ్డి నాగేశ్వరరావు. మూర్తి . వాటర్ సప్లై ఏఈ కేదార్నాథ్... ఈ ఎంఆర్ఎఫ్ అప్పారావు. ఏ ఈ తులసి మహాలక్ష్మి,సచివాలయం సిబ్బంది,87వ వార్డ్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంతలు పూడ్చివేత



పద్మనాభం,సెప్టెంబర్ 03,మేజర్ న్యూస్ : పద్మనాభం మండలం సింహాచలం నుండి విజయనగరంకి వెళ్లే మార్గంలో శేరిఖండం వద్ద ప్రధాన రహదారి అభివృద్ధి పనులు సగంలో నిలిచిపోవడంతో గత ఆరు నెలలుగా పూర్తిగా గుంతల మయం అయిపోయింది. గత కొద్ది రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల గుంతల మయమైన రోడ్డు కాస్త వర్షపు నీరు చేరి చెరువులా తయారయింది. ఆర్ అండ్ బి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన స్పందించకపోవడం, కనీసం గుంతలు కూడా పూడ్చక పోవడం ఈ రోడ్డు మరింత పెద్దపెద్ద గుంతలు ఏర్పడడం జరిగింది. ఈ రోడ్డు మార్గం గుండా ప్రయాణించే వాహన చోధకులు తీవ్ర ఇబ్బందితో గురవడం చూసిన స్థానిక తహశీల్దార్ కాకర ఆనందరావు చలించిపోయి స్థానిక రెవెన్యూ సిబ్బందికి శేరికాండం వద్ద గుంతల మయమైన రోడ్డును గ్రావెల్ తో పోద్చాలని ఆదేశించారు. వెంటనే స్థానిక విఆర్ఓ వీర్రాజు ఆధ్వర్యంలో గుంతలను పూడ్చడం జరిగింది. సిరికాండం రోడ్డును చూసి స్పందించిన తహశీల్దార్ కాకర ఆనందరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# శబరిమల అయ్యప్పస్వామిపై రాజకీయాలు తగదు




-ఏ బి ఏ పి అధ్యక్ష కార్యదర్శి అయ్యప్పదాస్ గాడు తాతినాయుడు

**భీమిలి రూరల్ సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మిక అయ్యప్పస్వామి సేవా సంఘాలను భాగస్వామ్యం చేయాలి.కేరళ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు సరికాదు.గ్లోబల్ అయ్యప్ప స్వాముల సంఘమాన్ని 75వ వార్షికోత్సవాలను స్వాగతిస్తున్నాం. ఏబీఏపీ జాతీయ అధ్యక్ష,కార్యదర్శి అయ్యప్పదాస్గాడ తాతినాయుడు. భీమునిపట్నం రూరల్ మండలం లక్ష్మీపురం శ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠం శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయం కార్యకలాపాలు నిర్వహణలో వేడుకల ఏర్పాట్లులో రాజకీయ జోక్యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, శబరిమల అయ్యప్పస్వామిపై భక్తుల విశ్వాసాన్ని రాజకీయాలతో ముడి పెట్టవద్దని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ (ఏబిఏపి) జాతీయ అధ్యక్షులు అయ్యప్పదాస్ జాతీయ కార్యదర్శి గాడు తాతినాయుడు పేర్కొన్నారు. 2018 సుప్రీంకోర్టు తీర్పు తర్వాత, శబరిమల దేవాలయం సంబంధిత కార్యకలాపాలన్నీ అనవసరమైన రాజకీయ జోక్యంతో కొనసాగుతున్నాయనిఈ చర్య ప్రపంచవ్యాప్తంగా ఉన్న అయ్యప్పస్వామి సమాజాన్ని,భక్తులను నిజంగా ఆందోళనకు గురిచేస్తోంది అని ఆవేదన వ్యక్తం చేశారు.కేరళ ప్రభుత్వం, ట్రావెన్కోర్ దేవస్వమ్ బోర్డు గ్లోబల్ అయ్యప్ప స్వాముల సంగమం నిర్వహించాలని, నిర్వహించడాన్ని స్వాగతిస్తున్నామని ఈ నిర్ణయం అయ్యప్పస్వామి భక్త సమాజాన్ని అందరినీ ఒకచోట చేర్చగలదు అని ఫిర్యాదులను వినడానికి మరియు అనేక ఆంకాంక్షలను నెరవేర్చడానికి ఒక వేదికగా మారుతుందని విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. ట్రావెన్కోర్ దేవస్వంబోర్డు 75వ వార్షికోత్సవ వేడుకలు విజయవంతం అవ్వడానికి ఏబీఏపీ సహకరిస్తుందని పేర్కొన్నారు.శబరిమల అయ్యప్పస్వామి దేవాలయం అభివృద్ధికి భక్తుల సౌకర్యాల కల్పనకు అయ్యప్పస్వామి సేవా సంస్థలు, హిందూ ధార్మిక సంస్థలు, ఆధ్యాత్మిక సంస్థలుతో చర్చించాల్సి ఉండాల్సింది అన్నారు. కేరళ ప్రభుత్వం,ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు ఏకపక్ష నిర్ణయాలు తీసుకోరాదు అన్నారు.అటువంటి ఆలోచన వచ్చినప్పుడు అన్ని ధార్మిక సంస్థలతో చర్చించాల్సి ఉంది. ఇప్పుడు ఏ సంస్థ మరియు అయ్యప్పస్వాముల సేవా సంస్థ భాగస్వాములు (వాటాదారులు) ప్రమేయం లేకుండా సుమారు 1000 మంది సభ్యులతో కూడిన నిర్వాహక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ అనియత చర్య ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది అయ్యప్పస్వామి భక్తులను నిజంగా ఆందోళనకు గురిచేస్తోంది. ఏదేమైనా,ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు 75వ వార్షికోత్సవ వేడుకలకు ఏబిఏపీ శుభాకాంక్షలు తెలియజేస్తోంది అట్లాగే ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు నుండి సానుకూల ఫలితం ఉంటుందని ఆశిస్తున్నట్లు అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ జాతీయ అధ్యక్షులు అయ్యప్పదాస్ జాతీయ కార్యదర్శి గాడు తాతినాయుడు ఒక ప్రకటన లో తెలిపారు.

# రాంపాల్ సింగ్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎన్నికైన రెడ్డిపల్లి అప్పలరాజు



తగరపువలస సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ : అఖిల భారత ప్రాథమిక ఉపాధ్యాయ సమాఖ్య మాజీ అధ్యక్షులు స్వర్గీయ రాంపాల్ సింగ్ పేరు మీద నెలకొల్పిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు విశాఖ జిల్లా నుంచి రెడ్డిపల్లి అప్పలరాజు మరియు ఎస్.రాజేంద్రప్రసాదులు ఎన్నికైనట్లు ఉత్తరప్రదేశ్ బాంధలోని స్వర్గీయ రాంపాల్ సింగ్ ఉత్తమ ఉపాధ్యాయ సెలక్షన్ కమిటీ ఫౌండేషన్ ప్రకటించిందని ఈ విషయాన్ని ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ ప్రేమ్ కుమార్ సింగ్ గారు తనకు మెయిల్ ద్వారా తెలియచేశారని సదరు ఉపాధ్యాయులకు కూడా ఈరోజు మెయిల్ ద్వారా సమాచారం అందించారని సెప్టెంబరు 22వ తేదీన ఉత్తరప్రదేశ్ లేని బాంధలో మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం వరకు దేశవ్యాప్తంగా ఎన్నికైనటువంటి ఉపాధ్యాయులకు సత్కార కార్యక్రమము ఉంటుందని ఈ సత్కార కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైనటువంటి వారికి మెమొంటో సర్టిఫికెట్ మరియు ఆర్థికపరమైన బహుమతి కూడా ఇవ్వబడుతుందని కావున ఎవరెవరైతే అవార్డుకి ఎన్నికయ్యారు వారు సెప్టెంబర్ 22వ తారీకు కి బాంధ లోని శ్రీరాంపాల్ సింగ్ మెమోరియల్ ఫౌండేషన్ కార్యాలయానికి చేరుకోవాలని వారు మెయిల్ ద్వారా తెలియజేస్తున్నారని శ్రీరాంపాల్ సింగ్ అఖిల భారత ప్రాథమిక ఉపాధ్యాయ సంఘానికి సుమారు 25 సంవత్సరాలు జాతీయ అధ్యక్షునిగా,సార్క్ దేశాల ఉపాధ్యాయ సంఘానికి ప్రధాన కార్యదర్శిగా, సౌత్ ఏషియా పసిఫిక్ దేశాల ఉపాధ్యాయ సంఘానికి కార్యదర్శిగా, అంతర్జాతీయ ఉపాధ్యాయ సమాఖ్యకు బోర్డు మెంబర్గా పనిచేసి దేశవ్యాప్తం గానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారని అంతటి మహానుభావుడు పేరున ఈ సంవత్సరమే ప్రకటించిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోనున్న విశాఖపట్నం జిల్లాకు చెందిన రెడ్డిపల్లి అప్పలరాజు, ఎస్.రాజేంద్రప్రసాద్ లకు ఆప్తా సంఘం తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని వారు తెలియజేశారు. డా.బి. ఆర్. అంబేద్కర్ జి.వి.యం.సి ఉన్నత పాఠశాల చిట్టివలస, భీమునిపట్నం నకు చెందిన రెడ్డిపల్లి అప్పలరాజు తన "సాయి సంహిత" ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఎంతోమందిని ఆదుకున్నారని విద్యా, వైద్య ఆరోగ్యపరంగా ఎన్నో సేవలు అందించారని తాను బోధించిన పాఠశాలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచడంతో పాటు వారి వ్యక్తిత్వ వికాసానికి కృషి చేసినందుకు గాను ఈ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఇచ్చారని రెడ్డిపల్లి అప్పలరాజు తెలియజేశారు. పలువురు ఉపాధ్యాయులు ఇతనిని అభినందించారు.

# ఎంఈఓ టూగా గెన్ను

**దుంబ్రిగుడ, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్:** మండలంలోని మండల విద్యాశాఖ అధికారి టూ గా జి.గెన్ను బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఎం ఈ ఓ టూకు స్థానిక మండల అభివృద్ధి శాఖ అధికారి ప్రేమ్ సాగర్ ప్రభుత్వం నుంచి వచ్చినఉత్తర్వులను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ 2 గెన్ను ను ఆయా పాఠశాల ఉపాధ్యాయులు బొకేలు అందించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో ఎటువంటి సమస్యలు వచ్చిన సమస్యలు పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని, విద్యాను మరింత మెరుగుపరిచేందుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయులు సహాయ సహకారాలు




అందించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో శెట్టి, అప్పలరాజు, ధర్మ శ్రీనివాస్, లక్ష్మణ్, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులపై సోషల్ ఆడిట్ తనిఖీలు

**సారవకోట, సెప్టెంబర్ 3, మేజర్న్యూస్:** సారవకోట మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు ఖర్చులు గురించి 17వ విడత గా గత ఏడాది ఏప్రిల్ 2024 సంవత్సరం నుండి ఈ ఏడాది మార్చి 31 2025 సంవత్సరం వరకు చేసిన పనులకు నిధులకు సంబంధించి సోషల్ ఆడిట్ బృందం చిన్న కిట్టాలపాడు కోతఢ్ఢ పనస పెద్దలంబ గ్రామాలలో బుధవారం పంచాయతీ సర్పంచ్ కార్యదర్శి ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ బృందం గ్రామసభ నిర్వహించారు చిన్న కిట్టాలపాడు పంచాయతీకి సంబంధించి ఒక కోటి 87 లక్షల 3,893 రూపాయలు ఖర్చు లు జరిగాయని ఇందులో చిన్న కిట్టాలపాడు ప్రధాన రహదారి నుండి సవరడింగి గ్రామం వరకు బీటీ రోడ్డు కుగాను 65 లక్షలు మంజూరు కాగా 39 లక్షలు రూపాయల వరకు సుమారు ఖర్చు అయిందని 25 వేల రూపాయల వరకు క్వాలిటీ కంట్రోల్ ఇంజనీరింగ్ విభాగం శాఖ విశాఖపట్నం వారు రికవరీకి ఆదేశించినట్లు అలాగే ఎంజిఎన్ఆర్ఇజిఎస్ వారుకొలతల్లో తేడాలు 16000 ప్రభుత్వానికి నష్టం కలిగిందని మస్తర్లలో మిస్టేక్స్ 2560 రూపాయలు వరకు తేడాలున్నట్లు గుర్తించారు పెద్దలంబ గ్రామపంచాయతీలో ఒక కోటి 57 లక్షల 251 రూపాయలు వరకు ఈ నిధులు వినియోగించారని ఇక్కడ అవకతవకలు జరిగినట్లు గుర్తించారు కోతఢ్ఢ పనస గ్రామపంచాయతీలో 55



లక్షల 25 వేల784 రూపాయలు నిధులు ఖర్చు చేసినట్లు వెల్లడించారు ఈ గ్రామ సభ ఎస్ ఆర్ పి బి సూర్యనారాయణ సమక్షంలో డిఆర్పీలు ఎల్లారావు అప్పలనాయుడు బి ప్రసాద్ లు గ్రామసభలో చదివి వెల్లడించారు పిఎసిఎస్ అధ్యక్షులు సారవకోట సురవరపు తిరుపతిరావు సర్పంచులు బాడాన కృష్ణారావు ఈ సాయి షణ్ముఖరావు జన్ని సంధ్యారాణి తండ్రి చిన్నఆదినారాయణ గ్రామ పెద్దలు టిడిపి నాయకులుసనపల మొగలింగం పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# రైతుల కష్టాలు కూటమి ప్రభుత్వానికి పట్టదా

**ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్**



**ఆమదాలవలస, సెప్టెంబర్ 3, మేజర్న్యూస్:** రైతులు సమస్యలు కోటమి ప్రభుత్వానికి పట్టడం లేదని, అందువలనే రైతులు ఎరువుల కోసం నానా కష్టాలు పడుతున్నారని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ ఆరోపించారు. ఆమదాలవలస పార్టీ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో 50 శాతం వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారని, మన జిల్లాకి వంశధార, నాగావళి వంటి మంచి నదులున్న, ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నిధులను ఇవ్వక రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. 50 సంవత్సరాల క్రితం మొదలుపెట్టిన వంశధార ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తి కావట్లేదని ఒక 50 కోట్లు పెడితే ప్రాజెక్ట్ పూర్తి అవుతుంది కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం పట్టించుకోవట్లేదన్నారు. జిల్లాలో అందరూ చిన్న సన్నకారు రైతులైన ఒక్క ప్రాజెక్ట్ కూడా నిర్మించని పరిస్థితిలో ఉందని, సంవత్సరం మొత్తం వర్షాల కోసం ఎదురు చూసి నాట్లు వేసి ఎదురుచూస్తున్న సమయంలో ఒక కట్ట యూరియా కూడా ఇవ్వని ప్రభుత్వం ఏమి ప్రభుత్వమని, రైతాంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించారని, రైతులు ఎటువంటి ఇబ్బంది పడకూడదని రైతు భరోసా కేంద్రాలు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేశారన్నారు. వారికి అన్ని రకాలుగా ఆర్థిక సహాయం చేశారు. పంటలు పోతే రైతులు నష్టపోకుండా ప్రతి ఒక్క ఎకరాకి కూడా ఇన్సూరెన్స్ కల్పించి వారి ఎకౌంట్కి డబ్బులు వచ్చేవని తెలిపారు. వ్యవసాయాన్ని మన జగన్ పండగలాగా జరిపారు కానీ చంద్రబాబు నాయుడు దండగంటున్నారని ప్రజలు ఇది గమనించాలని కోరారు. ఎక్కడైనా వాహనంతో యూరియా దిగుతుంది అని టిడిపి నాయకులకు తెలియగానే వాళ్లు వెళ్లి అవి తీసుకొని వాళ్ళ ఇళ్ళల్లో గోడౌన్లో పెట్టుకొని బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారని, టిడిపి నాయకులు యూరియా దొంగల్లా తయారయ్యారని ప్రజలు ఇది గమనించగలరని తెలిపారు. ఒక కట్ట యూరియా దొరక్క రైతులు పోలీసులతో దెబ్బలు తిని రైతు భరోసా కేంద్రాలలో, సచివాలయ కేంద్రాలలో ఎదురుచూస్తున్నారని దిగుబడి లేకపోతే వారి కుటుంబాలు రోడ్డున పడతాయని వాపోయారు. టిడిపి నాయకులు ఎరువుల దగ్గర రాజకీయం చేస్తున్నారని వారికి ఓటు వేసిన వారికే యూరియా ఇస్తామని అంటున్నారని, రైతుల ఉసురు మంచిది కాదని రవికుమార్ అన్నారు. ఈ సమస్యలను తీసుకువెళ్లడానికి బయలుదేరితే పోలీసులు మాపైన తప్పుడు కేసులు పెడతామని అరెస్టులు చేస్తామని బెదిరించారని, రైతులకు అండగా వారి హక్కుల కోసం, ఎరువుల కోసం, పెట్టుబడుల సాయం కోసం వైసిపి పార్టీ నాయకులం పోరాడుతామని అది మా బాధ్యతని తెలిపారు.రైతులకు ఇప్పుడు అత్యవసర అవసరమైన ఎరువులు తక్షణమే అందించాలని లేకపోతే ఈ కూటమి ప్రభుత్వం మెడలొంచైనా రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు.

# ఎరువులు కొరతపై అధికారులను నిలదీసిన సభ్యులు



**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ఎరువులు కొరతతో రైతులు సతమతమవుతున్నారని సభ్యులు అధికారులను ప్రశ్నించారు. వరి నాట్లు జరిగి ఆఖరి సీజన్ పోస్తున్న 25 కేజీలు యూరియా ఎంతవరకు సరిపోద్దని సభ్యులు బుడ్డా మోహన్ రెడ్డి, మార్పు నాగభూషణరావు, చింతాడ చిన్నారావు, ఎన్ని మన్మధరావు, సురాడ రాజారావు, మార్పు అశోక్ చక్రవర్తి, బచ్చుల సుధాకర్ అధికారులను నిలదీశారు. ఎరువుల కొరత లేదని ఓ పక్క జిల్లా కలెక్టర్, వ్యవసాయ మంత్రి ప్రకటనలు ఇస్తున్నారని, అందుకు విరుద్ధంగా సంతబొమ్మాళి మండలంలో జరుగుతుందని వారు అన్నారు. ప్రైవేట్ డీలర్లు మండలంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించి, బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారని వారు ఆరోపించారు. టిడిపి నాయకులు వద్దకు ఎరువులు పంపిస్తే, సామాన్య రైతులకు ఎలా అందుతాయని ఎంపీడీవో ను ప్రశ్నించారు. సచివాలయాల ద్వారా పంపిణీ జరిగితే సకాలంలో అందరికీ అందుతాయని వారు అన్నారు. ఇటువంటి సీజన్లో ఏవో గైర్హాజరావడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. మూడు నెలలకు ఒకసారి జరుగుతున్న సర్వసభ్య సమావేశానికి కొంతమంది అధికారులు పూర్తిగా రావడం పై సభ్యులు ప్రశ్నించారు. ఈ విషయమై కలెక్టర్కు తీర్మానం చేసి తీర్మానం ప్రతి పంపించాలని ఎంపీపీ మెరుగు రాజేశ్వరి ఎంపీడీవోను ఆదేశించారు. బోరుభద్రలో రహదారి వెడల్పులో భాగంగా, సంబంధిత అధికారులు కొన్ని షాపులు, కొంతమంది ఇల్లు కూలగొట్టారని నెలలు గడుస్తున్న, పూర్తి కాకపోవడంతో డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోయి, ఈగలు విపరీతంగా పెరిగాయని సభ్యులు చింతాడ చిన్నారావు అధికారులకు తెలియజేశారు. విద్యుత్ స్తంభాలు ఉన్నందున సకాలంలో పూర్తవడంలేదని జేఈ అంజిత్ కుమార్ సమాధానం చెప్పారు. విద్యుత్ స్తంభాలు తొలగించేందుకు తగిన డీడీలు చెల్లిస్తేనే తొలగించడం అవుతుందని విద్యుత్ శాఖ ఏఈ సమాధానం ఇచ్చారు. పాలతలగాం, శ్రీకృష్ణాపురం గ్రామాల్లో లో వోల్టేజి ఉందని ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని సర్పంచ్ ప్రతినిధి నక్కిట్ల నరేష్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. వైద్యాధికారులు గైర్హాజర్ పై సభ్యులు మండిపడ్డారు.

## పార్లమెంటరీ పద్ధతిలో పాఠశాలలో ఎన్నికలు

**సారవకోట, సెప్టెంబర్ 3, మేజర్న్యూస్:** సారవకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ పీపుల్ లీడర్ ఎస్ పి ఎల్ ఎన్నుకొనుటకు పార్లమెంటరీ ఎలక్షన్ పద్ధతి మాదిరిగానే బుధవారం హెచ్ ఎం ఆర్ రామకృష్ణారావు ఎన్నికలు నిర్వహించారు ఈ ఎన్నికలలో ముగ్గురు విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు అయ్యప్ప రాజ్ కుమార్ దేవాది హేమ సుందర్ రావ్ లాలిశెట్టి వంశీ రావు పోటీల్లో పాల్గొనగా మొత్తం 239 మంది ఓటర్లకు గాను 120 మంది ఓటర్ల మెజార్టీతో దేవాది హేమ సుందర్ రావ్ గెలుపొందినట్లు హెచ్ ఎం తెలిపారు ఎంఈఓ ఎంవి రమణ ఈ ఎన్నికలలో పాల్గొని ప్రజాస్వామ్య బద్దంగా ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలి వాటి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు భరోసా

**ఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 3, మేజర్న్యూస్:** ముఖ్యమంత్రి సహా యనిధి నిరు పేదలకు భరోసా కల్పిస్తుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఏడురోడ్ల కూడలి జంక్షన్లో బుధవారం టీడీపీ సీనియర్ కార్యకర్త రమణమూర్తి సతీమణి పుష్పలతకు సీఎం సహాయనిధి ఎల్ వో సి నీ ఎమ్మెల్యే అందజేశారు. పుష్పలత తన కొన్నాళ్లుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతోంది. 41 ఏళ్లుగా టీడీపీ కార్యకర్తగా ఉన్న రమణమూర్తి ఎమ్మెల్యేను కలసి తన సమస్యను విన్నవించుకోగా, ఎమ్మెల్యే ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చినట్టు తెలిపారు. ఆయన తక్షణమే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ను మంజూరు చేయడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని, అటువంటి పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొలుసూరుపల్లి రామకృష్ణ మఠంలో ఏకాదశి సత్సంగం



**టెక్కలి, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్:** మండలం లో తొలుసూరుపల్లి గ్రామంలో ఉన్న రామకృష్ణ మఠం వద్ద అధ్యక్షులు నూక కనకారావు ఆధ్వర్యంలో ఏకాదశి సత్సంగం కార్యక్రమం నిర్వహించారు. ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క రామకృష్ణ మఠం కార్యదర్శులు ,అధ్యక్షులు అందరూ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిగిలిపల్లి పురుషోత్తం ఠాగూర్, బగాది రామకృష్ణ, సంపత్ రావు విశ్వనాథం, పోతయ్య, భద్రాచలం శివానంద్, పడాల హరి, జీవన్ బెహరా, నొక్కులు జగ్గారావు, ప్రకాష్ రావు, రామకృష్ణ భక్తులు పాల్గొన్నారు.

## మిడిల్లో కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన

**చేసిన ఎంపిటిసి రావి నాగలక్ష్మి శోభన్ బాబు**



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలంలోమల్లవరం పంచాయితీ నరేంద్రపురం కాలనీలో మండల పరిషత్ నిధులతో కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన ఎంపీటీసీ రావి నాగలక్ష్మి శోభన్ బాబు మరియు సర్పంచ్ పిన్నమ్మ రాజు వాసు చేతుల మీదుగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మునగపాక వైస్ ఎంపీపీ బోజ శ్రీనివాసరావు మరియు చందక శివ రావికాసుబాబు చందక బాబ్జి ధూళిచిలుక నాయుడు రావి వెంకటి బద్ది నూకేష్ సందక శేషగిరిరావు దూల వెంకటే కర్రీ అప్పలరాజుభీమిని అప్పలరాజు సుంకర తాత రావు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో ప్రత్యేకమైన బ్యాటర్ షాప్‌ను ప్రారంభించిన ఐడి ఫ్రెష్

**– టియర్ 2 & 3 మార్కెట్లకు తాజా, ప్రిజర్వేటివ్ పదార్థాలు లేని బ్యాటర్**




**విశాఖపట్నం, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** భారతదేశంలో అత్యంత ఆదరణ పొందిన తాజా ఆహార బ్రాండ్ ఐడి ఫ్రెష్ ఫుడ్స్ (iD Fresh Food), విశాఖలో మొదటిసారిగా బ్యాటర్ (దోశ, ఇడ్లీ, వడా పిండి) షాప్‌ను ప్రారంభించి, ఇక్కడి ప్రజలు ఇష్టపడే ఇడ్లీలు, దోసెలను ఆస్వాదించే విధానాన్ని పూర్తిగా మార్చడానికి సిద్ధమైంది. ఈ వ్యూహాత్మక చర్య ద్వారా టియర్ 2,. 3 మార్కెట్లలో వినియోగదారులకు తాజాదనం, శుభ్రత, సౌకర్యాల కలయికలను అందించడం లక్ష్యం. ఇప్పటి వరకు, విశాఖలోని స్థానిక బ్యాటర్ మార్కెట్‌ను గుర్తింపు, నాణ్యత లేని చిన్న దుకాణాలు, తాత్కాలిక సెంటర్లు, రోడ్డు పక్కన రిక్షాలు ఆక్రమించాయి. రోజుకు రెండుసార్లు బ్యాటర్ అమ్మే ఈ వ్యాపారాలు ప్రజాదరణ పొందినా, నాణ్యతలో ఎక్కువ అసమానతలు ఉంటాయి, సోడా లేదా ప్రిజర్వేటివ్స్ పదార్థాలు (తాజాదనం కోసం ఉపయోగించే సంరక్షణ పదార్థాలు) కలిపి ఉంటాయి, అలాగే పరిశుభ్రతా ప్రమాణాలు పాటించని పరిస్థితుల్లో అవి తయారు అవుతాయి. “విశాఖలో బ్రేక్‌ఫాస్ట్ కల్చర్ బాగా ఉంది. కానీ వినియోగదారుల నాణ్యత అంచనాలు, అందుబాటులో ఉన్న మార్కెట్ మధ్య తేడా ఉంది” అని ఐడి ఫ్రెష్ ఫుడ్ ఇండియా సీఈఓ రాజత్ దివాకర్ తెలిపారు. “మా బ్యాటర్ షాప్ వినియోగదారుల్లో విశ్వాసం పెంచడానికి, ఆసక్తి కలిగించడానికి, ఆరోగ్యకరమైన మరియు రుచికరమైన ప్రత్యామ్నాయం అందించడానికి రూపొందించబడిందిమరియు ప్రిజర్వేటివ్స్ పదార్థాలు లేకుండా సహజమైన తాజా ఆహారం అందించాలన్న మా నిబద్ధతకు కట్టుబడి ఉంది.” ఐడి బ్యాటర్ షాప్ పూర్తిగా భిన్నమైనది ,బ్రాండ్ వాగ్దానం ప్రకారం “తాజా, పరిశుభ్రమైన, ప్రిజర్వేటివ్ పదార్థాలు లేని” బ్యాటర్‌ను నేరుగా ఆయా ప్రాంతాలకే తీసుకువెళ్తుంది. వినియోగదారులు ఇప్పుడు అత్యున్నత నాణ్యమైన పదార్థాలతో తయారు చేసి, ప్రతిరోజూ డెలివరీ చేసే తాజా బ్యాటర్‌ను పొందవచ్చు. అత్యాధునిక సదుపాయాల్లో మానవ స్పర్శ లేకుండా తయారు చేసి ప్యాక్ చేయబడుతుంది. అధిక రద్దీ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేసి, పోటీ ధరలతో వినియోగదారులను ఆకట్టుకొని, మళ్లీ కొనుగోలు చేయడానికి ప్రోత్సహిస్తుంది.

## డ్రైనేజీ సమస్యతో ఎర్రవరంలో గ్రామస్తుల ఆవేదన.!



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** ఎర్రవరం గ్రామంలో డ్రైనేజీ సమస్య తీవ్రమైన పరిస్థితులను సృష్టించింది. గ్రామంలోని జగన్న కాలనీలో పంచాయతీ రోడ్డు లేక, సరైన డ్రైనేజీ వ్యవస్థలేని కారణంగా గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు ప్రాంతం పూర్తిగా బురద, మురికినీటితో నిండిపోయి, ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడింది.మురికినీటి దుర్వాసన మరియు దోమల పెరుగుదల వలన డెంగ్యూ, మలేరియా, చికున్గున్యా వంటి వ్యాధులు వేగంగా వ్యాపిస్తున్నాయి. గ్రామంలోని చిన్న పిల్లలు మరియు వృద్ధులు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు.గ్రామస్థులు “వర్షం కురిసిన తర్వాత మా కాలనీలో నడవడం కూడా కష్టమవుతుంది. మొత్తం బురదతో నిండి ఉంటాయి. చిన్న పిల్లలు నిరంతరం జ్వరంతో బాధపడుతున్నారు” అని తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు.

**అధికారుల నిర్లక్ష్యం:**

పంచాయతీ అధికారులు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ సమస్య మరింత తీవ్రమైంది.

గ్రామస్థులు తక్షణంగా డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయడం, రోడ్డుల పునరుద్ధరణ చేయడం మరియు ఆరోగ్య శాఖ ద్వారా నివారణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వర్షాకాలం ముందు ఈ సమస్యకు పరిష్కారం లభించకపోతే, పరిస్థితి మరింత గంభీరమవుతుందని గ్రామస్థులు హెచ్చరించారు. ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకునేలా అభ్యర్థించారు.

## మ్యాజిక్ డ్రైన్ నిర్మాణ పనులు ప్రారంభం



**రావికమతం, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో మొట్టమొదటిగా మండలంలో ధర్మవరం గ్రామంలో మ్యాజిక్ డ్రైన్ నిర్మాణ పనులు బుధవారం ఎండిఓ ఎన్. సీతారామస్వామి ప్రారంభించారు. 5, లక్షల 11వేల ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామంలో వెయ్యి మీటర్ల డ్రైన్ లు నిర్మిస్తున్నారు. గత కొంతకాలంగా ఆనవాయితీగా వస్తున్న సీసీ డ్రైన్ ల స్థానంలో మ్యాజిక్ డ్రైవ్ నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించిందని ఎండిఓ తెలిపారు. ఈ మేరకు అందరు పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి పథకం సిబ్బందికి మ్యాజిక్ డ్రైన్ లు నిర్మాణానికి ఆస్కారం ఉన్న గ్రామాలలో ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించామన్నారు. ఈ మేరకు ధర్మవరం ఊరు మొత్తం మ్యాజిక్ డ్రైన్ నిర్మాణానికి నిబంధనలు అనుకొనిస్తాయని గుర్తించి. పనులు ప్రారంభించామని చెప్పారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ చిన్నారావు, గ్రామీణ నీటిపారుదల అసిస్టెంట్ ఇంజనీర్ భగవంతరావు, పంచాయతీ కార్యదర్శులు పాతాళ సత్యా రావు సర్పంచ్ గత్తం రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మిడ్ డే మీల్స్ నాణ్యతను పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి



**పాయకరావుపేట, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** మండలం లోని గోపాలపట్నం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని మిడ్ డే మీల్స్ నాణ్యతను మండల విద్యాశాఖ అధికారి రమేష్ బాబు బుధవారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం పి.వి.ఎన్ సత్యనారాయణ,ఎన్. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు తొలగిస్తున్నారంటూ వైకాపా చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టండి



**చింతపల్లి, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** వికలాంగులు, దివ్యాంగులకు అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను తొలగించారంటూ వైకాపా శ్రేణులు చేస్తున్న దుష్ప్రచా రాన్ని త్రిప్పి కొట్టాలని తెదేపా మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు, పిఎసిఎస్ చైర్మన్ గెమ్మెల అబ్బాయి నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నకేశవ నాయుడు లు అన్నారు. ఆ పార్టీ నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి ఆంద్రాబు లక్ష్మణ్, ఐ టి డి పి అధ్యక్షుడు వి మహేంద్ర, జి సోమేశ్వరరావులతో కలసి బుధవారం వారు మాట్లాడు తూ ఇచ్చిన హామీలను శత శాతం నెరవేర్చినట్లు చెప్పు కుంటున్న వైకాపా ప్రభుత్వం తమ మేనిఫెస్టో లో ఇచ్చిన అనేక హామీలను విస్మరించిం దన్నా రు. సాధారణ పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచేందుకు ఆ ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టింద న్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపాయలు పెంచి ముందు మూడు నెలల నుంచి 4000 రూపాయలుగా ఎన్టీఆర్ భరోసా పేరిట పెన్షన్ ఇస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం చేయలేని పనిని కూటమి పాలనలో తెలుగుదేశం ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ లను పెంచి అందరికీ ఒకటవ తారీఖునే అందిస్తుందన్నారు. గడచిన ఐదేళ్లు వైకాపా నాయ కులు అర్హత లేకుండా తమ వర్గీయులకు వికలాంగ, దివ్యాంగ పెన్షన్లు పెట్టించు కున్నారని, అర్హత లేని వారు వాటిని కోల్పోవలసి వస్తున్నందున వైకాపా నాయ కులు దుష్ప్రచారానికి దిగు తున్నారని దుయ్యబట్టారు. వికలాంగులు, దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తున్నారంటూ ఆగస్టు నెలలో వైకాపా శ్రేణులు అసత్య ప్రచారాలకు తెర లేపారన్నారు. సదరం ధ్రువీ కరణ పత్రాలలో 40 శాతం ఉన్న వారందరికీ పెన్షన్ అందిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వైకాపా నాయకులు వారి అనుయాయు లతో పెన్షన్ దారులలో ఆందోళన వెకెత్తించారని ఆరోపించారు. అయినప్పటికీ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించాలన్న ఏకైక లక్ష్యంతో తెదేపా ప్రభుత్వం సెప్టెంబర్ నెలలో అర్హులందరికీ పెన్షన్ అందజేయడం జరిగింద న్నారు. దుష్ప్రచారాలతో ఉనికి చాటు కోవాలని వైకాపా చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమని స్తున్నారని, సార్వత్రిక ఎన్నికలలో కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వని ప్రజలు వైకాపాకు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో మరో మారు భంగపాటు తప్ప దన్నారు.

# మూఢ నమ్మకమే..వృద్ధునికి మరణశాసనం..!

### దాసుడుచెప్పుడు మాటలకు..రాజ్యమేలుతున్న అమానుషం – వృద్ధుడి ను అనుమానించి అర్ధరాత్రి హత్య – ఉలిక్కి పడిన పరిసర ప్రాంత ప్రజలు



**పలాస, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** సాంకేతిక పరిజ్ఞానంతో దూసుకుపోతున్న నేటి యుగంలో మూఢనమ్మకమే ఒక వృద్ధునికి మరణ శాసనం గా మారింది.ఓ దాసుడు చెప్పుడు మాటలకు అమానుషం రాజ్యమేలుతోంది..తదనుగుణంగా ఆ వృద్ధుడిని అనుమానించి అర్ధరాత్రి హత్యకు దారి తీసింది.దీంతో పలాస కాశీబుగ్గ జంట పట్టణాలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు ఉలిక్కిపడ్డారు.పలాస మండలం బంటుకొత్తూరు పంచాయతీ కేసుపురం గ్రామం లో మంగళవారం రాత్రి జరిగిన ఈ మృత్యు శాసనం శ్రీకాకుళం జిల్లాలో సంచలనాన్ని సృష్టించింది. సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పుంతలు తొక్కుతున్న తరుణం, నేటి సమాజంలో దాసుడు అనే పేరు రాజ్యమేలుతోంది అంటే ప్రజల మూఢ విశ్వాసాలు ఏవిధంగా ఉంటాయో ఈ సంఘటన ఎత్తిచూపుతోంది.వివరాల్లోకి వెళ్తే.... పలాస మండలం కేసుపురం గ్రామానికి చెందిన ఒక యువకుడు కొద్ది రోజులుగా మానసిక అనారోగ్యానికి గురై వింతగా ప్రవర్తిస్తుండటంతో కుటుంబ సభ్యులు సంతబొమ్మాళి మండలం లోని ఓ దాసుడు వద్దకు తీసుకెళ్లారు.ఇది అనారోగ్యం కాదని, చిల్లంగి పెట్టినట్లు గా ఉందని,ఆ చిల్లంగోడు మీ ఊర్లోనే ఉన్నాడని సెలవిచ్చాడు.దాసుడు చెప్పిన మాటలు విన్న కుటుంబ సభ్యులు ఆవేశంతో రగిలిపోయారు.అప్పటికే చాలా రోజులుగా గ్రామంలో ఎవరు అనారోగ్యం పాలైన,అనారోగ్యం తో మృతిచెందినా, మృతుడు ఉంగ రాములు (85)పై గ్రామం లో కొద్దిమంది అనుమానిస్తున్నారు అని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.అదే అనుమానం తో అనారోగ్యానికి గురైన వ్యక్తి కి రాములే చిల్లంగి పెట్టుంటాడని భావించిన ఆ కుటుంబానికి చెందిన ఇద్దరు మహిళలతోపాటు నలుగురు వ్యక్తులు ఇంట్లో నిద్ర పోతున్న రాములు పై అర్ధరాత్రి దాడి కి పాల్పడ్డారని మృతిని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.ఇంట్లో నుండి రాములు ను బయటకు ఈడ్చుకొని వచ్చి వీధి మధ్యలో పడేసి బండరాయితో ముఖం పై బలంగా కొట్టి అతి కిరతకంగా హత్య చేసారని మృతుని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.ఈ ఘటన సమాచారం తెలుసుకున్న కాశీబుగ్గ డి.ఎస్.పి వి వెంకట అప్పారావు,సర్కిల్ ఇన్స్పెక్టర్, పోలీస్ సిబ్బంది తో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు.

# పొందర కార్పొరేషన్ చైర్మన్‌గా దామోదర నరసింహులు పదవీ ప్రమాణ స్వీకారోత్సవం..



**నరసన్నపేట, ఆగస్టు 3, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర కూరాకుల, పొందర సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ దామోదర నరసింహులు పదవీ ప్రమాణ స్వీకారం విజయవాడ గొల్లపూడి బీసీ భవనంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని నరసింహులుకు పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువతో సన్మానించి, అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ రోనంకి కృష్ణం నాయుడు, బిజెపి శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతు పాపారావు, నరసన్నపేట నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా వినాయక నిమజ్జనం



**సారవకోట, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** కుమ్మరి గుంట గ్రామంలో వినాయక చవితి నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా వినాయక నిమజ్జనం బుధవారం అంగరంగ వైభవంగా మేళా తాళ మంగళ వాయిద్యాలు డీజే సౌండ్ సిస్టం లైటింగ్ లతోఆటపాటలతో గ్రామ యూత్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈ నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు మధ్యాహ్నం భారీ సంతర్పణ స్వామివారి తీర్థప్రసాదాలు నిర్వహించగా వేల సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు చివరి రోజున లడ్డు వేలం పాట కార్యక్రమం నిర్వహిస్తారు ఈ లడ్డు వేలం పాటకు యావన్మంది హాజరుకావాలని యూత్ కమిటీ సభ్యులు కోరారు

# చేపల మార్కెట్ పరిశుభ్రతకు సహకరించండి ..



**నరసన్నపేట, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ చేపల మార్కెట్లో ఇటీవల గ్రామపంచాయతీ నిధులతో నిర్మించిన చేపల మార్కెట్ పరిసరాల అభివృద్ధి పనులను మేజర్ పంచాయతీ సర్పంచ్ శంకర్,ఉప సర్పంచ్ కృష్ణ బాబు, ఈవో ద్రాక్షాయిని, వార్డు సభ్యులు బోయిన సతీష్, గనగల శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. చేపల మార్కెట్ పరిసరాలలో అపరిశుభ్రతకు త్రోవ లేకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు చేపల వ్యాపారులు అందరూ కృషి చేయాలని, వ్యర్థాలను బుట్టలలో నిల్వచేసి గ్రామపంచాయతీ చెత్త సేకరించే వాహనాలకు అందివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు లక్ష్మణరావుకు ఘన సన్మానం...




**నరసన్నపేట, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** సెప్టెంబర్ 5వ తేదీ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్యవరం ఉన్నత పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కింజరాపు లక్ష్మణరావును ఎస్సార్ షాపింగ్ మాల్ ప్రతినిధులు దుస్సాలువుతో ఘనంగా ముందస్తు సన్మానం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులను, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సన్మానించే కార్యక్రమం నిర్వహిస్తున్నామని షాపింగ్ మాల్ ప్రతినిధులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఒకలా రత్నమాల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పురుషోత్తం నాయుడు నిరంతర సేవాతత్పరుడు.. గులోనా




శ్రీకాకుళం, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్: ఉద్యమాల ఊట బావిలో ఈత నేర్చిన నేత చౌదరి పురుషోత్తం నాయుడని, రచయిత స్వామి వివేకానంద జాతీయ అవార్డు గ్రహీత గురుగుబెల్లి లోకనాథం పేర్కొన్నారు. రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ జెఏసి ఛైర్మన్ చౌదరి పురుషోత్తం నాయుడు అరవై మూడవ జన్మదిన వేడుకల్లో గులోనా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ,నాయుడు కుటుంబ నేపథ్యం తనను ఉద్యమాల బాటవైపు నడిపిందని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అనేక ఉద్యోగ సమస్యలు పరిష్కరించిన ఘనత పురుషోత్తం నాయుడుదేనని, ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని లోకనాథం తెలిపారు. ఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు హనుమంతు సాయిరాం అధ్యక్షతన జరిగిన సభలో కళింగాంధ్ర నుండి పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొని ప్రసంగించారు అనంతరం నాయుడుకు ఘనంగా సన్మానించారు..

# బిజెపి బలోపేతానికి కృషి



**మెలియాపుట్టి, సెప్టెంబర్ 03, మేజర్‌న్యూస్:** గ్రామస్థాయిలో బిజెపి బలోపేతానికి కృషి చేస్తున్నట్లు శ్రీకాకుళం జిల్లా బిజెపి అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. బుధవారం మెలియాపుట్టి మండలంలోని జాడుపల్లి గ్రామం లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారముతో ఆంధ్ర ప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఆయనతోపాటు జిల్లా ఉపాధ్యక్షులు తాడేల భూపతి రావు, పడాల షణ్ముఖరావు, శశిభూషణరావు, భాస్కరరావు , గవరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రిని పరామర్శించిన నరేంద్ర యాదవ్



**కంచిలి/ఇచ్చాపురం, సెప్టంబర్ 3, మేజర్‌న్యూస్:** కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి వై ఎస్ ఆర్ సీపీ ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు గారి తండ్రి మృతికి కాకినాడలో వారి స్వగృహం లో కన్నా బాబు గారిని కలిసి తన ప్రగాఢ సంతాపం తెలియజేసి కీ”శే “కురసాల సత్యనారాయణ గారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన, వై ఎస్ ఆర్ సీపీ రాష్ట్ర బీసీ విభాగం కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్ గారు, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్, రెడ్డి కంచిలి మండల పార్టీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయ, సోంపేట జడ్పీటీసీ ప్రతినిధి తడక జోగారావు, ఇచ్చాపురం నియోజకవర్గం యువజన అధ్యక్షులు నర్తు ప్రేమ్ కుమార్ యాదవ్, సర్పంచ్ కొనపల సురేష్, లడ్డుకేశవ్ పాత్రో, శ్రీను సాయి, భాస్కర్ తదితరులు ఉన్నారు

# ఎట్టకేలకు కూలిన కల్వర్టు పునరుద్ధరణ పనులు ప్రారంభం



**రావికమతం, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** ఎట్టకేలకు కూలిన కల్వర్టు పునరుద్ధరణ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. రావిక మతం నుంచి మరుపాక వెళ్లే రహదారిలో దాసరయ్యపాలెం వద్ద గ్రానైట్ లోడుతో రాకపోకలు సాగించే భారీ వాహనాల వలన 5 నెలల క్రితం ఇక్కడి కల్వర్టు కూలిపోయింది. ఈ కారణంగా మరుపాక వెళ్లే ఆర్టీసీ బస్సులు నిలిచిపోయి విద్యార్థులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ విషయాన్ని గ్రామానికి చెందిన ఎంపిటిసి సూర్యనారాయణ, సీనియర్ టిడిపి నాయకులు మాజీ ఎంపిటిసిజెగ్రీపోతుల రాంబాబు తదితరులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు ఈ విషయాన్ని ఎమ్మెల్యే రాజు ఆర్ అండ్ బి అధికారులు దృష్టికి తీసుకెళ్లి పునరుద్ధరణకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు ఎం బి ఆర్ నాన్ ప్లాన్ గ్రాంట్ లో భాగంగా ఆరు లక్షల రూపాయలు నిధులు మంజూరు కావడంతో పనులు ప్రారంభించారు.

# జాలంపల్లిలో ఎంపీపీ స్కూల్ సందర్శించిన ఎంఈఓ బి దేముడమ్మ




**వి మాడుగుల, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** మండలం లో గల జాలంపల్లి పంచాయతీ జాలంపల్లి లో ఎంపీపీ స్కూల్లో ఎంఈఓ బి దేముడమ్మ అకస్మాత్తుగాతనిఖీ చేశారు టీచింగ్ హ్యాండ్ బోర్డ్స్ ను ఎఫ్ ఏ 2 అసైన్మెంట్ బుక్స్ ను వర్క్ బుక్స్ మోడల్లెసన్ అబ్జర్వేషన్ అకాడమిక్ స్టాండర్డ్స్ ను ఎస్సార్ కెవిఎం బుక్స్ కిడ్స్ ను విజిట్ చేస్తారు ఏ విధంగా యూస్ చేయాలో టీచర్స్ కు ఇన్స్ట్రక్షన్ ఇచ్చారు అనంతరం పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేశారు పేరెంట్స్ తో ఎం డి ఎం కోసం చర్చించారు కొంతమంది పేరెంట్స్ ఫుడ్ విషయంలో బాగోలేదని వేరే వ్యక్తి వచ్చి వంట తయారు చేస్తుందని ఎంఈఓ గారి దృష్టికి తీసుకురాగా వెంటనే వంట తయారీ చేసే వ్యక్తిని పిలిపించి వంటకు ఎవరినైతే నియమించారో వాళ్లే వంట చేయాలని వేరే వ్యక్తి ఉండకూడదని ఆమె అన్నారు వంట విషయంలో పద్ధతి మార్చుకోకపోతే సహించేదిలేదని ఆమె టీచర్స్ మీద ఆగ్రహం వ్యక్తం చేశారు వంటపద్ధతి మార్చుకొని బాగా వంట చేయాలని హెచ్చరించారు మళ్లీ ఈ విషయం నా దృష్టికి రాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారా మల్లేశ్వరి చిన్ని స్కూల్ కమిటీ చైర్మన్ పల్లా సత్తిబాబు స్కూల్ హెచ్ఎం రెడ్డి పాలవెల్లి టీచర్స్ గోవిందు లక్ష్మి ఆనంద్ కుమార్ సిఆర్పి సురేష్ ఎం డి ఎం యూనియన్ నాయకులు జి వరలక్ష్మిస్కూల్ కమిటీ పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**నర్సీపట్నం, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కమిటీని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు బుధవారం కౌన్సిలర్ చింతకాయల రాజేష్ , దేవాదాయ శాఖ జిల్లా ఇన్స్పెక్టర్ ఉమాదేవి, ఈవో సాంబశివరావు సమక్షంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజేష్ గారు వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం కండవాలు కప్పి కమిటీ సభ్యులను పరిచయం చేశారు. తరువాత ఈవో సాంబశివరావు కమిటీ సభ్యులందరితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చింతకాయల రాజేష్ మాట్లాడుతూ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు నూతన ఆలయ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కాలంలో ఐదు లక్షల రూపాయల లోపు ఉన్న ఆలయాలను కూడా దేవాదాయ శాఖలోకి చేర్చడంతో ఆలయ అభివృద్ధిని వైకాపా ప్రభుత్వం అడ్డుకుందని విమర్శించారు. నర్సీపట్నం ఐదు రోడ్ల జంక్షన్ బాల వినాయకుడు ఆలయం, మరిడమ్మ ఆలయం, షిర్డీ సాయిబాబా ఆలయాలను దేవాదాయ శాఖలో కలిపేసారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వాటిని తిరిగి దేవాదాయ శాఖ నుండి రద్దు చేయడం జరిగిందని వివరించారు. ఆలయ కమిటీలలో అన్ని వర్గాల వారిని భాగస్వామ్యులుగా



చేసి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాధ్యతతో స్వామి వారి ఉత్సవాలు, పండుగలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని సూచించారు. ఆలయ కమిటీ ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత చైర్మన్ బ్రహ్మలింగస్వామి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రుత్తల కృష్ణ, రావణపల్లి ఆవ్ చైర్మన్ రాజేశ్వరరావు, నూకాంబిక ఆలయ చైర్మన్ కొరుప్రోలు శ్రీనివాసరావు, కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు, డబ్బీరు శ్రీకాంత్, జనసేన పార్టీ పంచడ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణానికి వ్యతిరేఖ వి ఎం ఆర్ డి ఏ కి వినత పత్రం



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం, చీమలాపల్లి గ్రామంలోని రోడ్డు విస్తీర్ణ రైతులతో సమావేశం నిర్వహించారు రైతులు వి.ఎం.ఆర్.డి.ఏ మాస్టర్ ప్లాన్ రోడ్డు విస్తరణకు వ్యతిరేకంగా కూడా డిప్యూటీ డైరెక్టర్ చైతన్య కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది స్థానికులు తమ జిరాయితీ భూముల మధ్య 80 అడుగుల వెడల్పు గల రోడ్డు నిర్మాణానికి రాళ్లను పాతిస్తారని తెలిపారు. గ్రామస్తులు వి.ఆర్.ఒ. మరియు సర్వే సిబ్బందిని ప్రశ్నించినపుడు, "పనులకు అడ్డుకాకండి, అవసరమైతే అధికారులు వచ్చి మాట్లాడతారు" అని చెప్పారు. అయితే, భూమి హక్కుదారులకు ముందస్తు సమాచారం లేకుండా రాళ్లను పాతినందుకు రైతులు నాశనం అవుతారు అన్నారు మజ్జి రమణ పయ్యిల సన్యాసిరావు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తేగాడలో వినాయక అన్న సమారాధన కార్యక్రమానికి సహాయం

## ప్రతీ సంవత్సరం ధన సహాయం చేస్తూ వస్తున్న ముత్యాల వెంకటేశ్వరావు కుటుంబం



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** వినాయకుని నవరాత్రి వేడుకలలో అన్నసమారాధన అంటే భక్తులు, కుటుంబ సభ్యులు, స్థానికులు అందరూ కలిసి భోజనం చేయడం అని ముత్యాల గార్మెంట్స్ అధినేత ముత్యాల వెంకటేశ్వరావు తనయుడు ముత్యాల రాజేష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం, స్థానిక నరసింగరావుపేటలోని ఎంవిఆర్ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో కసింకోట మండలం తేగాడ లో వినాయక అన్న సమారాధన కార్యక్రమానికి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలను ఆయన చేతుల మీదుగా అందజేశారు. అలాగే నర్సింగరావుపేటలో గల వరసిద్ధి వినాయక సంఘం వారు గురువారం నిర్వహించబోయే అన్న సమారాధన కార్యక్రమానికి తన వంతు సహాయంగా 5,వేల రూపాయలను ధన సహాయంగా అందించారు. ఈ సందర్భంగా ముత్యాల రాజేష్ మాట్లాడుతూ, హిందూ పంచాంగం ప్రకారం వినాయక చవితిని గణేశుని జన్మదినంగా జరుపుకుంటారన్నారు . జ్ఞానం, సంపద కోసం ప్రతీ ఒక్కరూ గణేశుడిని పూజిస్తారన్నారు . దీనిలోని భాగంగానే కసింకోట మండలం త్యాగాడ,నరసింగరావు పేట ప్రాంతానికి చెందిన గణపతి భక్తులకు ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్నసమారాధన కు తమ వంతు ధన సహాయం చేసామన్నారు. ఈ మేరకు ముత్యాల రాజేష్ కుటుంబానికి యూత్ సేవా సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలపై లైంగిక వేధింపులు అరికడదాం

### న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** పిల్లలకు చిన్న వయసులోనే న్యాయపరమైన అవగాహన కల్పించడం సమాజ భవిష్యత్తు కోసం ఎంతో అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం శ్రీకాకుళం గర్ల్స్ హై స్కూల్‌లో బాలికలకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ, “గుడ్ టచ్ %-% బ్యాడ్ టచ్” గురించి పిల్లలకు స్పష్టమైన అవగాహన అవసరమని, ఈ విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లలపై లైంగిక వేధింపులు అరికట్టేందుకు చట్టాలు ఎంత కఠినంగా ఉన్నాయో వివరించారు. అలాగే బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలు, చట్టరీత్యా వచ్చే శిక్షల గురించి విద్యార్థులకు వివరిస్తూ, సమాజంలో ఈ చెడు సంప్రదాయాన్ని అరికట్టడానికి బాల బాలికల నిరాకరణ అత్యంత కీలకమని చెప్పారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలు తెలుసుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జి. ఇందిరా ప్రసాద్, పి. సుజాత (ప్రిన్సిపల్), ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మా చెరువు మట్టిని తరలించుకుంటూ కాపాడే వారే లేరా..?

### - యువకులు ఆవేదన



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** బుధవారం యర్రవరం పంచాయితీ సర్వే నెంబరు 147లో గల సుమారు 14 ఎకరాల్లో ఉన్నటువంటి అచ్చెన్న చెరువులో మట్టిని కొందరు అక్రమార్కులు తరలించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేసారు. బారీ లారీలతో చెరువు మట్టిని అమ్మేసుకోవడానికి గ్రామంలో కొందరు నాయకులు అక్రమార్కులతో కుమ్మక్కైనట్లు గ్రామస్తులంటున్నారు. అధికార బలంతో పంచాయితీకి సంబందించిన సహజ వనరుణలను గ్రామానికి చెందిన కొందరు’ నాయకులు అక్రమార్కులకు దోచిపెడుతున్నారని కొందరు అదే గ్రామానికి చెందిన వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక పరిశ్రమలకు అవసరమైన మట్టి. గ్రావల్ను అక్రమార్కులు అమ్ముకుని దర్జాగా కుభేరులైపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు మట్టిని అనధికారంగా తరలిస్తున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అధికారులు మాత్రం నెమ్మకి మీరెట్టు చూసి చూడనట్టు ఉంటున్నారు తప్ప దీనిపై చర్యలు తీసుకోపోవడం తాసిల్దార్ జి సత్యనారాయణ ను వివరణ అడగగా ఎర్రవరం చెరువులోతరలిస్తున్న మట్టికి ఇటువంటి పర్మిషన్ ఇవ్వలేదని వెంటనే తాసిల్దార్ ఎర్రవరం విఆర్ఓ కి ఫోన్ చేసి తెలియపరిచారు. అయినా ఆగలేదు అధికారులకు ఏంటి మట్టి మాఫియా తో సంబంధాలు ఏమిటి అని ఎర్రవరం యువకులు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా దీనిపై సంబంధించిన అధికారులు చర్యలు తీసుకుపోతే ఎమ్మార్వో ఆఫీస్ ను ముట్టడిస్తామని ఆవేదనగా హెచ్చరించారు.

## అన్నదానం ‘మహాదానం’



**మెలియాపుట్టి, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవాల్లో భాగంగా మెలియాపుట్టి మండలంలోని వసుంధర గ్రామంలో వినాయక మండపం వద్ద బుధవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ అధ్యక్షులు. సలాన మోహనరావు మాట్లాడుతూ... అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని అన్నారు. గ్రామాలలో ఇలాంటి ఉత్సవాలు నిర్వహించడంతో గ్రామంలో ప్రజలు ఐక్యమత్యంతో ఉండడంతో పాటు ఆధ్యాత్మిక భావనతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు, సేవా దృక్పథం అలవడుతుందని అన్నారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రతి ఒక్కరూ లోక రక్షణ కోసం పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని అన్నారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాద వితరణ కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నంబాల వెంకటరావు, సలాన వినోద్ కుమార్, బైరసింగి దినకర్, తామాడ భాస్కరరావు, వెంకట్, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం వద్ద ఆకట్టుకున్న దీపారాధన..



**నరసన్నపేట, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని శివనగర్ కాలనీ గణేశ మండపం వద్ద నిర్వహించిన దీపారాధన పలువురుని ఆకట్టుకుంది. శివనగర్ కాలనీ మహిళలచే శివలింగ ఆకృతిలో ఏర్పాటుచేసిన దీపాలు చూపరులను అమితముగా ఆకట్టుకున్నాయి. శివనగర్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాలలో ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలను ఉత్సవ కమిటీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.

## మహేంద్ర తనయ నదికి వరద ఉధృతి



**పాతపట్నం, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** పాతపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.రామారావు కాపు గోపాలపురం గ్రామం మహేంద్ర తనయ నది పై గల కాజ్ వే వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలెవరూ అవతల వైపు నుంచి కాజువే పై నుండి రాకుండా హెచ్చరిక బోర్డులు, స్టాప్ బోర్డు ఏర్పాటు చేశామని, నీటి ప్రవాహం ఎక్కువ ఉన్నందున ప్రజలు గమనించి పోలీస్ వారికి సహకరించాలి అని కోరారు..

## నకిలీ మద్యం లభ్యం.. ఇద్దరు అరెస్టు.



**పాతపట్నం, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** పాతపట్నం ఎక్సయిస్ పరిధిలో సారవ కోట మండలం ఆవలంగి గ్రామం మోనింగి వీధి లో ఒక ఇంటి లో రైడ్, చేయగా, 296నకిలీ మద్యం బాటిల్స్, 205లీటర్లు నకిలీ మద్యం, ఖాళీ బాటిల్స్, మూతలు, స్టిక్కరింగమిషన్, లభ్యమైనట్లు సీఐ కె, క్రిష్ణరావు తెలిపారు, ఆవలింగి మద్యం షాప్ పై దాడి చేయగా 172మద్యం బాటిల్స్ నకిలీ గా గుర్తించి గుట్టు లాగగా అసలు విషయం రాబట్టి ఎక్సయిస్ ఎస్, ఐ, సిబ్బంది, ఎన్ఫోర్స్మెంట్ సీఐ, శ్రీనివాస్ రావు, జ, సుజాత, సీఐ క్రిష్ణరావు, రైడ్ నిర్వహించడం జరిగింది అని తెలిపారు. అయితే ఇద్దరు ముద్దాయిలు పారి పొగ, ఇద్దరు వ్యక్తులు ను అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

## భూమికి జీవం- ఘనజీవామృతం



**పాతపట్నం, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండలం గురాడి గ్రామంలో భూమికి జీవం జీవామృతం అంటున్న ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ దుర్గాప్రసాద్ స్థానిక మండలం గురాడి గ్రామంలో మాణిక్ రావు అనే రైతుతో రెండు ఎకరాలు లో డ్రాగన్ ఫ్రూట్ ప్లాట్ గత గత ఆరు నెలల క్రితం గ్రౌండ్ చేయుట జరిగింది ఆ ప్లాట్ లో జీవామృతం ఇదివరకు ప్రతీ 15 రోజులకు ఒకసారి ఆరు దఫాలుగా అందించుట జరిగింది ఈరోజు 600 లీటర్ల జీవామృతం తయారు చేయడం జరిగింది రైతు ఈ జీవామృతం చాల బాగ పనిచేస్తుంది అని ఆనందం వ్యక్తం చేసారు అందులో భాగంగా గంగువాడ గ్రామంలో పడాల రంజిత్ అనే రైతుతో 1.00 ఎకరంలో బ్లాక్ రైస్ లైన్ షోఇంగ్ చేయించుట జరిగింది ఈ సోయింగ్ లో మినుములు పెసలు ఉలవలు కట్టిజనం నువ్వులు తోటకూర ముల్లంగి విత్తనాలు అన్నియు కలిపి 10 కేజీలను జల్లించుట జరిగింది దీనివలన ఉపయోగం ఏమిటి అంటే కలుపుని నివారించవచ్చు పంట కావలసిన బయోమాస్ ను అందించును ఈ విత్తనాలు వేసిన 15 నుంచి 20 రోజులు వ్యవధిలో నిండగా నీరు కట్టి మధ్యలో కోనవేడర్ను తిప్పుట ద్వారా ఈ 10 కేజీల విత్తనాల మొక్కలు మొత్తం కూడా భూమిలో తొక్కుట ద్వారా పంట కావలసిన బయోమాస్ అందును అదేవిధంగా వారికి ఇరువైపులా వేలు తెగుట ద్వారా పిలక శాతం పెరిగి ఒక పిలక నుంచి 70 పిలకల వరకు వచ్చును.

సూర్య
గురువారం 04 సెప్టెంబర్ 2025

# జీవో నెం-51ను రద్దుచేసి డిప్యూటీ సీఎం పర్యటించాలి

## జనసేన అధ్యక్షుడికి షరతులు విధించిన ఆదివాసులు



**అరకులోయ, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** అటవీ సంపద, వ్యవసాయ భూములు, వన్యప్రాణులు,జల వనరులకు అపార నష్టం తెచ్చిపెడుతున్న హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణాలకు వ్యతిరేకంగా పోరుబాట పట్టిన ఆదివాసులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల.పవన్ కళ్యాణ్ ఏజెన్సీ పర్యటనపై షరతులు విధించారు.అరకులోయ మండలంలోని మాదగడ గ్రామంలో గిరిజనులు జరుపుకుంటున్న బలి పండుగలో పాల్గొనేందుకు ఉత్సాహం చూపుతున్న డిప్యూటీ సీఎం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతుల జీవో నెంబర్ 51 ను రద్దుచేసి గిరిజన ప్రాంతంలో పర్యటించాలని ఆదివాసులు కండిషన్ పెట్టారు. అరకులోయ మండలంలోని మాదగడ గ్రామంలో అడుగుపెట్టే ముందు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాలకు కూటమి ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 51 ను రద్దు చేసినట్టు ప్రకటించాలని షరతులు విధించారు. మండలంలోని బస్కీ, దేవరాపల్లి పరిసర ప్రాంతాల్లో హైడ్రోపవర్ ప్రాజెక్టుల నిర్మాణాలకు ముందు నవయుగ,అదాని కంపెనీలు నిర్మించిన దిమ్మలను గిరిజనులు బుధవారం ధ్వంసం చేశారు.ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామాల గిరిజనులు ఏకమై నినాదాలు చేస్తూ ఊరేగింపుగా వెళ్లి దిమ్మలను పగలగొట్టారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్,ఆ సంఘం మండల శాఖ నాయకుడు కిండంగి. రామారావు,బస్కీ గ్రామ పంచాయితీ సర్పంచ్ పాడి. రమేష్,మాజీ ఎంపీటీసీ దశరథ్,మాజీ సర్పంచ్ కామరాజు విలేకరులతో మాట్లాడుతూ జీవో నెంబర్ 51ను రద్దు చేసినట్టు ప్రకటించకుండా డిప్యూటీ సీఎం గిరిజన ప్రాంతంలో ఈనెల 5వ తేదీ శుక్రవారం పర్యటించడం సమంజసం కాదన్నారు.అటవీ హక్కు చట్టాన్ని ఉల్లంఘించి గిరిజన గ్రామాల పరిసరాల్లో హైడ్రోపవర్ ప్రాజెక్టుల నిర్మాణానికి నవయుగ,అదాని కంపెనీలు పూనుకోవడం అన్యాయమని పేర్కొంటూ జీవోలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసులు ఆందోళనలు చేపడుతుంటే డిప్యూటీ సీఎం ఈ ప్రాంతంలో ఎలా పర్యటిస్తారని వారు ప్రశ్నించారు.గిరిజన ప్రాంతాన్ని సర్వనాశనం చేసే ఈ ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ కూటమి ప్రభుత్వం స్పందించడం లేదని, గిరిజనులంతా బాధల్లో ఉంటే డిప్యూటీ సీఎం బలి పండుగ పేరిట ఏజెన్సీలో అడుగు పెట్టేందుకు విచ్చేస్తుండడం తగదన్నారు.ఆనవాయితి ప్రకారంగా బలి పండుగను తప్పనిసరి పరిస్థితుల్లో జరుపుకోవాల్సి వచ్చిందని, ప్రస్తుతం మాత్రం ఆదివాసులంతా హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణాలను నిలువరించే పనిలో ఉన్నట్టు బాలదేవ్,రామారావు,రమేష్, కామరాజు,దశరథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం సభ్యులు, పీసా కమిటీ కార్యాన్నిర్వాహకులు కొండలరావు,అప్పారావు, బాబురావు,రవి,బుజ్జిబాబు, సింహాద్రి,కొదమ్,గాసి,హరి, చందర్,బలరాం తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని దర్శించుకున్న కర్రి సాయికృష్ణ



**మునగపాక, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** మండలంలోని గవర్ల అనకాపల్లి, వాడ్రాపల్లి , మునగపాక గ్రామంలోని పాటి దిబ్బ మరియు పంచాయతీ వీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ సందర్శించి, వినాయక స్వామి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ గారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆరోగ్యం, ఆయుష్షు మరియు రాష్ట్ర అభివృద్ధి కోసం వినాయక స్వామిని ప్రార్థించారు, కార్యక్రమంలో నాయకులు మల్ల వరహా నర్సింగరావు, దాడి మూసిలి నాయుడు , దాడి శ్రీను, దాడి గంగాజీ, దాడి జగన్నాధరావు, మల్ల శేఖు తో పాటు కూటమి నాయకులు, యువత మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఒడ్డిమెట్ట గిరి ప్రదక్షిణ కార్యక్రమం



**పాయకరావుపేట, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** వినాయక చవితి నవరాత్రులు పురస్కరించుకొని ఒడ్డిమెట్ట శ్రీ లక్ష్మీ గణపతి స్వామి ఆలయం కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది.పెద్దలు తోట నగేష్,వీసం రామకృష్ణ,గెడ్డం బుజ్జి,చించలపు పద్దు,జగతా శ్రీనివాస్,యాళ్ళ వరహాల బాబు,ఉప సర్పంచ్ జగతా శ్రీను,రవిరాజు,చిక్కాల శ్రీనివాసరావు తదితరులు గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి గిరి ప్రదక్షిణలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొత్తకోట త్రినేత్ర ఆగ్రో ఏజెన్సీలో ఎరువుల అమ్మకాలు నిలిపివేత



విజిలెన్స్ ఎస్ఐ రవికుమార్

రావికమతం సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్: మండలంలో కొత్తకోట త్రినేత్ర ఆగ్రో ఏజెన్సీస్ లో 21 రోజులు ఎరువులు అమ్మ రాదని విజిలెన్స్ ఎస్సై డి. రవికుమార్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబుతో కలిసి ఆయన మండలంలో వివిధ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా త్రినేత్ర ఆగ్రో ఏజెన్సీలో రికార్డులు సక్రమంగా లేనందున అమ్మకాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎరువులు అధిక ధరలకు అమ్మడం, బ్లాక్ మార్కెట్ కు తరలించడం, కల్తీ చేయడంపై ఉక్కు పాదం మోపాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ మేరకు ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు దీనిలో భాగంగా కే సంతపాలెం, కే. కోటపాడు, రేవిడి గ్రామాలలో అవకతవకలకు పాల్పడుతున్న 5 దుకాణాలు పై ఇటీవల కేసులు నమోదు చేసేమని ఆయన తెలిపారు. ఎరువులు అధిక ధరలకు అమ్మడం, కల్తీ చేయడం, ఒకే వ్యక్తికి అధిక సంఖ్యలో ఎరువులు అమ్మడం, బిల్లు లేకుండా అమ్మకాలు జరపడం నేరమన్నారు వీటికి పాల్పడిన వారి లైసెన్సులు కూడా రద్దు చేసే అవకాశం ఉందన్నారు.

# అన్న సమారాధనకు బియ్యం బస్తాలు వితరణ చేసిన ముత్యాల రాజేష్




**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** వినాయకుని నవరాత్రి వేడుకలలో అన్నసమారాధన అంటే భక్తులు, కుటుంబ సభ్యులు, స్థానికులు అందరూ కలిసి భోజనం చేయడం అని ముత్యాల గార్మెంట్స్ అధినేత ముత్యాల వెంకటేశ్వరావు తనయుడు ముత్యాల రాజేష్ అన్నారు. బుధవారం స్థానిక నరసింగరావుపేటలోని కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా ఆ ప్రాంతానికి చెందిన సిద్ధి వినాయక సంఘం సభ్యులు నిర్వహించబోయే అన్న సమారాధన కార్యక్రమానికి తన వంతు సహాయంగా బియ్యం బస్తాలు అందించారు. ఈ సందర్భంగా ముత్యాల రాజేష్ మాట్లాడుతూ నరసింగరావు పేట ప్రాంతానికి చెందిన గణపతి భక్తులకు ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్నసమారాధన కు తమ వంతు సహాయం చేసామన్నారు. బియ్యం బస్తాలు అందజేసిన ముత్యాల రాజేష్ కుటుంబానికి యూత్ సేవా సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వభవనం కూల్చివేత దారుణం

## మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**పాతపట్నం, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండలంలోని మేజర్ పంచాయతీ నందు గల గ్రామ పంచాయతీ వద్ద ఇటీవల టీడీపీ నాయకులు పంచాయతీ భవనంను కూల్చివేత అన్యాయమని, ఎటువంటి అనుమతులు లేకుండా ప్రజలు ప్రయోజనాలు కోసం ఏర్పాటు చేసిన ఇటువంటి ప్రభుత్వం భవనములను కూల్చివేయడం దారుణమని ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పాతపట్నం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రెడ్డి శాంతి అన్నారు.

## వాలంటరీ వ్యవస్థకు మళ్ళీ పూర్వవైభవం రావాలి

### జిల్లా వాలంటరీ విభాగం సమావేశంలో పాల్గొన్న కె.కె రాజు




**విశాఖపట్నం, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా కార్యాలయంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ పట్నం జిల్లా వాలంటరీ విభాగం అధ్యక్షుడు శ్రీ పీలా ప్రేమ కిరణ్ ఆధ్వర్యంలో విశాఖ జిల్లా వాలంటరీ విభాగం సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాలంటరీ విభాగం అధ్యక్షుడు నాగార్జున యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకి వాలంటరీ విభాగం ఒక వెన్నుముక వంటిదని అటువంటి విభాగం సంస్థగతంగా బలోపేతం కావాలని అన్నారు పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈసమావేశంలో పులగం శ్రీనివాస రెడ్డి, పచాపలపల్లి రాము,బద శ్రీనివాస్,మొల్లి వెంకట రమణ,మామిడి శ్రీను , సునీల తదితరాలు పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరాల అవసరాలు, సదుపాయాలకు దిక్సూచి " ఆది కర్మయోగి "

### అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజన్ 2047 నాటికి ప్రణాళిక రూపకల్పన – ఎంపీడీవో సీతామహాలక్ష్మి



**చింతపల్లి, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న ఆది కర్మయోగి కార్యక్రమం భవిష్యత్తు తరాల అవసరాలకు దిక్సూచి అని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి సిహెచ్ సీతా మహాలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు నేటి అవసరాలు, సదుపాయాలు, భవిష్యత్తు తరాల అవసరాలు సదు పాయాల కల్పనకై విజన్ 2047 పేరిట రూపొందించిన ప్రణాళికను అనుసరించి ప్రతి పంచాయతీలో అదే క్రమంలో ప్రతి గ్రామంలో ఆది కర్మయోగి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా బుధవారం చౌడు పల్లి, లోతుగెడ్డ, అన్నవరం, కొమ్మంగి తదితర పంచాయ తీలలో ఆయా పంచాయతీల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యం లో ఆది కర్మయోగి కార్యక్రమం నిర్వహించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆయా పంచాయతీలలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ భవనాలు, అవసరాలు, భవిష్యత్తులో (2047 నాటికి) ఆనాటి జనాభాకు తగినట్లుగా ప్రజలకు ఏ ఏ అవసరాలు, ఏమేమి సదుపాయాలు కావాలి అనేదానిపై అన్ని శాఖల అధికారులు, ఉద్యోగు లతో సమన్వయం చేసుకొని ఆయా గ్రామాలలో ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు ప్రణాళిక బద్ధంగా గ్రామంలో ట్రాన్స్ వాక్ నిర్వహించడం జరిగిందన్నారు. ఆది కర్మ యోగి కార్యక్రమంలో ప్రతి గ్రామాన్ని నాలుగు రోజులు పాటు క్షుణ్ణంగా సర్వే నిర్వ హించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమాలలో ఆయా పంచాయతీల ప్రత్యేక అధికారులు వెలుగు ఏపిఎం శ్రీనివాస్, సర్పంచ్ లు గెమ్మెల లలిత, చింతర్ల సునీల్, పాంగి సన్యాసిరావు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, పీసా కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు, గ్రామ పెద్దలు, పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు ఆర్ విజయ శాంతి, సింహాద్రి నాయుడు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్పీకర్ అయ్యన్నపాత్రుడు పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరాలు

### నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రి, బొడ్డేపల్లి మార్కెట్ యార్డులో రక్తదాన శిబిరాలు : కౌన్సిలర్ చింతకాయల రాజేష్

**నర్సీపట్నం, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పుట్టినరోజు సందర్భంగా రేపు గురువారం సెప్టెంబర్ 4వ తేదీన నర్సీపట్నం లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ నేపథ్యంలో బుధవారం కౌన్సిలర్ చింతకాయల రాజేష్ నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెప్టెంబర్ 4న గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. రక్తదానం ప్రాణదానం అని పేర్కొంటూ, ఈ శిబిరం ద్వారా వందలాది ప్రాణాలను కాపాడగలమని అన్నారు. ఉదయం 8 గంటల నుండి శిబిరం ప్రారంభమవుతుందని తెలిపారు. రద్దీ కారణంగా ఈసారి రక్తదాన శిబిరాన్ని రెండు చోట్ల నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. నర్సీపట్నం ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రి వద్ద గొలుగొండ మండలం, నాతవరం మండలం, నర్సీపట్నం మండలం, నర్సీపట్నం టౌన్ వారికిబీ అలాగే బొడ్డేపల్లి మార్కెట్ యార్డులో



మాకవరపాలెం మండలం, బొడ్డేపల్లి, బలిఘట్టం, లక్ష్మీపురం, ధర్మసాగరం, చెట్టుపల్లి గ్రామాలు మరియు సమీప కాలేజీల వారికి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధిక సంఖ్యలో ప్రజలు, యువకులు రక్తదానం కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# డిప్యూటీ సీఎం పర్యటనకు ఏర్పాట్లు

### బలి ఉత్సవంలో పాల్గొనున్న పవన్ కళ్యాణ్



**అరకులోయ, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల.పవన్ కళ్యాణ్ అరకులోయకు ఈనెల 5వ తేదీ శుక్రవారం విచ్చేస్తున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. అరకులోయ మండలంలోని మాడగడ గ్రామంలో గిరిజనులు సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్న బలి ఉత్సవంలో పాల్గొనేందుకు డిప్యూటీ సీఎం రానున్నందున అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన అధికారికంగా ఖరారు కావడంతో అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్,పాడేరు ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి డాక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ,పాడేరు సబ్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఐఏఎస్ అధికారులు మాడగడ గ్రామంలో బుధవారం పర్యటించి మండల స్థాయి అధికారులతో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. డిప్యూటీ సీఎం పర్యటన తేదీ ఖరారు కావడంతో జిల్లా,డివిజన్ స్థాయిల ఉన్నతాధికారులు పర్యటన వివరాలు అధికారికంగా విడుదల చేశారు. ఈనెల 5వ తేదీ శుక్రవారం ఉదయం 7 గంటల 45 నిమిషాలకు గన్నవరం నుంచి డిప్యూటీ సీఎం ఫ్లైట్లో విశాఖకు బయలుదేరుతారు. విశాఖపట్నం ఎయిర్ పోర్టు నుంచి 8గంటల 50 నిమిషాలకు బయలుదేరి రోడ్డు మార్గంలో మాడగడ గ్రామానికి 11 గంటల 30 నిమిషాలకు చేరుకుంటారు. ఆదివాసులు12 రోజులపాటు గిరిజన సంస్కృతి,సంప్రదాయాలు, ఆచార,వ్యవహారాలకు కట్టుబడి జరుపుకుంటున్న బలి ఉత్సాహంలో చివరి రోజున డిప్యూటీ సీఎం కొణిదెల.పవన్ కళ్యాణ్ హాజరుకానున్నారు. గత నెల 25వ తేదీన మాడగడ గ్రామంలో ఈ ఉత్సవం ప్రారంభమైంది. ఇటీవల కాలంలో డిప్యూటీ సీఎం హోదాలో కొణిదెల.పవన్ కళ్యాణ్ డుంబ్రిగుడ మండలంలో విస్తృతంగా పర్యటించి పలు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విషయం పాఠకులకు తెలిసిందే. మళ్లీ రెండోసారి గిరిజన ప్రాంతంలో డిప్యూటీ సీఎం పర్యటించనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో ఎ.లవరాజు, పంచాయితీ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, మండల విద్యాశాఖ అధికారి వంతల.త్రినాధరావు, డిప్యూటీ తహసిల్దార్ మత్స్యరాజు,స్థానిక రెవిన్యూ ఇన్స్పెక్టర్ శంకరరావు,వైసిపి నాయకుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి

**చింతపల్లి, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** కూలి పని నిమిత్తము వెళ్లిన తన కుమార్తె తిరిగి గ్రామానికి చేరుకోలేదని, ఎక్కడ ఉందో ఆచూకీ తెలియరాలేదని పెండ్లి మామిడి గ్రామానికి చెందిన వంతల లలిత తల్లిదండ్రులు వంతల కృష్ణ, వంతల లింగమ్మ అన్నారు. లలిత భర్త కొర్ర అప్పారావు,అత్తమామలు కొర్ర గుండన్న, కొర్ర సీతమ్మ లతో కలిసి లలిత తల్లి దండ్రులు వంతల కృష్ణ లింగమ్మ లు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ అల్లూరి జిల్లా చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ పరిధిలోని పెండ్లి మామిడి గ్రామంలో నివాసం ఉంటున్నామన్నారు. అదే గ్రామానికి చెందిన కొర్ర గుండన్న ,కొర్ర సీతమ్మ దంపతుల కుమారుడైన కొర్ర అప్పారావు కు తమ కుమార్తె లలితను ఇచ్చి 8 ఏళ్ల కిందట వివాహం జరిపించామన్నారు. తమ కళ్ళముందే వీరిరువురు ఉంటారన్న ఉద్దేశంతో గ్రామం లో ఉన్న పెళ్లి సంబంధం అని అప్పారావుకు ఇచ్చి వివాహం జరిపించామన్నారు. అప్పటి నుండి ఇరువురు కూలి పనులు చేసుకుంటూ తమ కళ్ల ఎదుటే గ్రామంలో సంతో షంగా జీవనం సాగిస్తున్నా రన్నారు. కాగా కూలి పనులు నిమిత్తం తన కుమార్తె లలిత ప్రతిరోజు ఉదయం పనికి వెళ్లి, సాయం త్రానికి తిరిగి ఇంటికి చేరుకునేదని వారన్నారు. అయితే కూలి పనులు నిమిత్తము వెళ్ళిన తన కుమార్తె లలిత ఆగస్టు ఒకటవ తారీకు నుంచి కనబడుట లేదన్నా రు. ఈ విషయమై తన కుటుంబ సభ్యులు, బంధువులు గ్రామాలలో లలిత ఆచూకీ కోసం వెతికామని, ఎంత వెతికినా ఆచూకీ లభించ లేదన్నారు. ఈ విషయమై ఆందోళన చెందుతున్నామన్నారు.



ఇలా ఉండ గా తన కుమార్తె ఆచూకీ కోసం వెతుకుతున్న క్రమంలో కూలి పని (తాపీ పని)నిమిత్తము వెళ్ళిన తన కుమార్తె లలిత, తూర్పు గోదావరి జిల్లా ధర్మవరం సమీపం లోని వెల్దుర్తి గ్రామానికి చెందిన విజయ్ అనే తాపీమేస్త్రి చింతపల్లి మండలంలో తాపీ పని నిమిత్తము తన కుమార్తె లలిత తీసుకువెళ్లే క్రమంలో, మాయ మాటలు చెప్పి, లలితను తమ గ్రామం తీసుకువెళ్లినట్లు తెలిసిందని వారన్నారు.. ఈ మేరకు తమ కుమార్తె (లలిత) ఎక్కడున్నా, తిరిగి తమ గ్రామమైన పెండ్లి మామిడి గ్రామానికి తిరిగి చేరుకోవాలని తల్లి దండ్రులు గా తాము వేడుకుంటున్నా మన్నారు. ఈ నేపథ్యంలో తాము ఎదుర్కొంటున్న సమస్య పై ప్రభుత్వ ఉన్నతాధికారులు దృష్టి సారించి, ఆచూకీ లభించని తన కుమార్తె లలిత ను తమకు తిరిగి అప్పగించి, తమకు న్యాయం చేయాలని లలిత తల్లిదండ్రులు, భర్త, అత్త మామలు కోరుతున్నారు. ఈ క్రమంలో గడచిన నెల రోజులుగా తమ బిడ్డ ఆచూకీ లభించక తల్లిదండ్రులు గా పడుతున్న బాధ వర్ణనా తీతంగా ఉందని, పొట్టకూటి కోసం కూలి పనికి వెళ్లిన బిడ్డ గడచిన నెల రోజులుగా ఎక్కడ ఉందో, ఎలా ఉందో, ఏమైందో నన్న ఆందోళనతో, తిండి తిప్పలు లేకుండా ఎదురు చూస్తున్నామని లలిత తల్లిదండ్రులు, అత్తమామలు సహా కుటుంబ సభ్యులు అన్నారు.

## ఆశా వర్కర్ల నియామకానికి నోటిఫికేషన్

### అర్హులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించిన డిఎం అండ్ హెచ్ ఓ హైమావతి

**అనకాపల్లి ప్రతినిధి ,సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఆశా కార్యకర్తల నియామకానికి ప్రత్యేక నోటిఫికేషన్ ను బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హైమావతి విడుదల చేశారు .జిల్లా మొత్తం 61 ఖాళీలు ఉన్నాయని వీటిలో అర్బన్ లో 12 రూరల్ లో 490 ఉన్నాయని వీటిని ఆయా పీహెచ్సీ, యూపీహెచ్సీ ద్వారా నియామకాలు జరపనున్నామని తెలిపారు. అర్హులైన మహిళ అభ్యర్థులు వయసు 25 నుండి 45 సంవత్సరాల మధ్య ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. విద్యార్హత కనీసం 10వ తరగతి లేదా 12వ తరగతి చదివి ఉండాలని అన్నారు. ఆశా కార్యకర్త నియామకానికి సెప్టెంబరు 13వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. వీటిని గ్రామస్థాయి హెల్త్ శానిటేషన్ కమిటీ, అర్బన్ హెల్త్ శానిటేషన్ కమిటీ సభ్యులు పరిశీలించి వాటిలో మూడు అప్లికేషన్లను జిల్లా స్థాయికి పంపిస్తారని అన్ని అర్హతలను బట్టి నియామకం ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆయా పీహెచ్సీ యూపీహెచ్సీలలో లేదా అనకాపల్లి డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్లో వివరాల చూసుకుని దరఖాస్తుల సమర్పించాలని సూచించారు.

## ముగ్గురు ఉపాధ్యాయులకు రాష్ట్ర అవార్డులు



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** జిల్లాలో ముగ్గురు ఉపాధ్యాయులకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు లభించాయి .ఈ మేరకు బుధవారం ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు ఎంపికైన వారి వివరాలను విద్యాశాఖ ప్రకటించింది. వీటిలో జిల్లాకు సంబంధించి కే కోటపాడు మండలం గొండుపాలెం ఉన్నత పాఠశాల బయాలజీ ఉపాధ్యాయులు నారాయణరావు, నర్సీపట్నం మండలం శివపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు డి జి నాథ్ ,రోలుగుంట ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయిని నాగజ్యోతి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు స్వీకరించనన్నారు .జిల్లాకు మూడు అవార్డు రావడంతో ఉపాధ్యాయ వర్గాలు వారిని అభినందిస్తున్నాయి.

## రెడ్డి రామునాయుడుని ఘనంగా సత్కరించిన సబ్బవరం దుర్గానగర్ వినాయక యూత్



**సబ్బవరం, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** పెందుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెడ్డి రామునాయుడుని ఘనంగా సత్కరించిన సబ్బవరం దుర్గానగర్ వినాయక యూత్‌లి పెందుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఇటీవల ఎన్నికైన సబ్బవరం మండలం దుర్గా నగర్ కి చెందిన రెడ్డి రామునాయుడుని సబ్బవరం దుర్గానగర్ వినాయక యూత్ వారు ఘనంగా సత్కరించారు. ఈ రోజు వినాయక నవరాత్రి మహోత్సవాలు లో భాగంగా భారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.తదనంతరం స్థానిక యువత ఆహ్వానం మేరకు సబ్బవరం మండలం కి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు రెడ్డి రామునాయుడు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు పలువురు మాట్లాడుతూ పెందుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీలో డైరెక్టర్ గా ఆ పదవికి వన్నె తేవాలన్నారు.ఈ సందర్భంగా రామునాయుడు మాట్లాడుతూ దుర్గానగర్ గ్రామ యువకులు అందరికీ పేరు పేరునా ధన్యవాదములు తెలియజేసుకొని గ్రామస్తులుకి అన్ని విషయాలులో అండగా నిలబడతానని తెలిపారు.ఈ కార్యక్రమం లో రాజకీయాలుకి అతీతంగా స్థానిక నాయకులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

# విశాఖ కెజీహెచ్ ట్రైబల్ సెల్‌లో లైజనింగ్ అధికారి నియామకం

### అనకాపల్లి డీ ఎం అండ్ హెచ్‌ఓ హైమవతి



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం కింగ్ జార్జి హాస్పటల్ లో "ట్రైబల్ సెల్ ఎస్టాబ్లిష్ లో అనకాపల్లి జిల్లా ప్రత్యేకించి ట్రైబర్ ఏరియా నుండి వచ్చిన రోగులకు మందులు, లాబ్ టెస్టులు, రక్తము మొదలగు సేవలను వారికి ఉచితముగా ఇస్తారని అన్నారు.అల్లూరి సీతారామరాఖు జిల్లా, పార్వతీపురం జిల్లాలకు సంబంధించినటువంటి గిరిజన ప్రాంత ప్రజలకు ట్రైబల్ సెల్ ద్వారా కెజీహెచ్ ఆసుపత్రిలో సేవలు పొందుతున్నారని అన్నారు.అనకాపల్లి జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ చొరవతో అనకాపల్లి జిల్లా నుండి కెజీహెచ్ నకు వైద్యం కొరకు వెళ్ళే గిరిజన ప్రాంత ప్రజలకు సేవలు అందించడం కొరకు అనకాపల్లి జిల్లా నుండి ఒక లైజనింగ్ అధికారిని కెజీహెచ్‌లో ఉన్న ట్రైబల్ సెల్ లో నియమించామని తెలిపారు. అతని పేరు బి బెన్ని బాబు ఎంపిహెచ్ఈఓ, ఫోన్ నెంబర్ 9912415706 అతని ద్వారా కెజీహెచ్ ఆసుపత్రి సేవలను పొందుగోరు వారం అతనిని సంప్రదించినట్లైతే అతను వారికి తగు సలహాలు, సూచనలు ఇస్తూ అవసరమైన సేవలను ఇప్పించే ఏర్పాటు చేస్తారు. అలాగే ఆరోగ్యశ్రీ వర్తించని గిరిజన ప్రాంత రోగులకు మందుల నిమిత్తము, టెస్టుల నిమిత్తమా రక్తము కొరకు 1500/- రూ?ల నుండి 2000/- రూ వరకు ఉచితముగా మందులు, సేవలు అందిస్తారని ఒక ప్రకటనలో తెలిపారు.

## సింహాద్రి ఎన్టీపీసీ సమీప గ్రామాల యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ



**పరవాడ, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** సింహాద్రి ఎన్టీపీసీ సమీప గ్రామాలలో ఉంటున్న యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందించేందుకు ఎన్టిపిసి సి ఎస్ ఆర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన సిఐపిఈటి సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఎన్టిపిసి పి ఆర్ ఓ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టిపిసి సమీప గ్రామాల్లో ఉంటున్న నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ద్వారా వారికి ఉపాధి ఆదాయ మార్గాలను మెరుగుపరిచేందుకు సింహాద్రి ఎన్టీపీసీ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకుగాను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు .నైపుణ్య అభివృద్ధి శిక్షణలో యువతకు మిషన్ ఆపరేటర్ ,ఇంజన్ మౌల్డింగ్, ప్లాస్టిక్ ప్రాసెసింగ్ వంటి వాటిపై శిక్షణ అందించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టేందుకు సిఏపిఈటి సంస్థ పనిచేస్తుందని అన్నారు.

## గంజాయి రవాణా నిర్మూలనపై చింతపల్లిలో అవగాహన కార్యక్రమం




**చింతపల్లి, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** గంజాయి అక్రమ రవాణా నిర్మూలనపై బుధవారం చింతపల్లి గ్రామంలో ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఐజీపీ ఆకే రవి కృష్ణ,జిల్లా ఎస్పీ కే. నగేష్ బాబు ఆదేశాల మేరకు ఆదివాసి గిరిజన డ్రైవర్స్ అసోసియేషన్ ఈ కార్య క్రమాన్ని చేపట్టింది.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ డి. నాగార్జున, అసోసియేషన్ అధ్యక్షుడు సంపరి రమణ లు మాట్లాడుతూ డ్రైవర్స్ తమ వాహనాల్లో రవాణా అయ్యే లగేజీని తప్పనిసరిగా తనిఖీ చేయాలని సూచించారు. అపరిచితులకు వాహనాలు అద్దెకు ఇస్తే గంజాయి రవాణా కు ఉప యోగించే ప్రమాదం ఉందని, అలా జరిగితే వాహ నాలు సీజ్ అవడంతో పాటు డ్రైవర్స్ కుటుంబ జీవితం దెబ్బ తింటుందని హెచ్చరిం చారు.విద్యార్థులు గంజాయి మత్తులో పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని గుర్తుచేసి, గంజాయి పండిం చడం, రవాణా చేయడం, కలిగి ఉండడం,సహకరించడం చట్టం ప్రకారం తీవ్రమైన నేరమని వివరించారు. ఎవరైనా గంజాయి సంబంధిత కదలి కలను గమనిస్తే వెంటనే 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచార మివ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.అవగాహన కార్యక్రమంలో సైబర్ క్రైమ్ అంశంపై కూడా డ్రైవర్స్‌కి సూచనలు అందించారు. చివరగా డ్రైవర్స్ ప్రతిజ్ఞ చేసి "డ్రగ్స్ వద్దు బ్రో" నినాదం చేశారు.

## ఉపాధి హామీ కార్మికులకి 12 వారాలు బకాయి

### వేతనాల బడ్జెట్ వెంటనేవిడుదల చేయాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి డిమాండ్




**పరవాడ, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:** మండలంలో ఉపాధి హామీ కార్మికులకు 12వారాలు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో బొద్దపువానిపాలెం గ్రామంలో పని ప్రదేశంలో ఉపాధి హామీ కార్మికులతో ఆందోళన జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి. సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులకు 12వారాల నుండి వేతనాలు చెల్లించకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వేతనాలు వెంటనేచెల్లించాలని డిమాండ్ చేశారు. బకాయి పడ్డ 12 వారాల వేతనాలు వెంటనే చెల్లించాలని గని శెట్టి డిమాండ్ చేశారు.ఉపాధి హామీ కార్మికులు అర్ధాకులతో జీవిస్తున్నారని 12వారాల నుండి వేతనాలు బకాయి పెట్టడం అన్యాయం అన్నారు. ఉపాధి హామీ పని చేస్తున్న కార్మికులకు మంచినీరు మజ్జిగ వంటివి సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. పారకి తట్టకి గుంపాంకి డబ్బులు చెల్లించాలని, వేసవి వేతనం కూడా కలిపి 40% అదనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను ఉపసంహరించుకోవాలని అన్నారు. ఉపాధి హామీ కార్మికులకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని, రోజుకి 600 రూపాయలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కొలతలతో సంబంధం లేకుండా ప్రభుత్వం ప్రకటించిన జీవో ప్రకారంగా 309 రూపాయలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికులందరికీ మండలంలో అన్ని గ్రామాల్లోనూ పని కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం లైవ్ ఆడిట్ పేరుతో ఉపాధి హామీ కార్మికులను వేధింపులకు గురి చేసే విధానం మానుకోవాలని కార్మికుల రక్షణకు సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రతి వారం వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని గని శెట్టి ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.